Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్




సంపుటి : 01 సంచిక : 160 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 19-06-2025 పేజీలు :12 వెల :2/-

# డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు

## ఆరోగ్య వ్యవస్థకు ముప్పు

- డాక్టర్ల వ్యక్తిగత జీవిత సమస్యలు రోగులపై ప్రభావం డాక్టర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు
- వికారాబాద్ జిల్లా కేంద్రంలో గంజాయి కలకలం
- వికారాబాద్ పోలీసుల పట్టణంలో సోదాలు నిర్వహించగా గంజాయి తో పట్టుబడ్డ ఓ డాక్టర్.
- పోలీసుల అదుపులో డాక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్...





సీఐ భీమ్





**సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా..** వికారాబాద్ పట్టణంలో అతిర అనే ఓ ప్రైవేట్ హాస్పిటల్ నడుపుతున్న డాక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్ నుంచి సుమారు 65 గ్రాముల గంజాయి స్వాదీనం కేసునమోదు చేసిన దర్యాప్తు చేశారు...డాక్టర్ కారులో గంజాయి స్వాధీనం చేసుకున్నది నిజమే. మీడియాతో వికారాబాద్ సిఐ భీమ్ కుమార్,వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ఫార్చ్యూన్ వాహనంలో గంజాయి దొరికింది పోలీసులకు. పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో గంజాయి తో పట్టుబడ్డాడు ఓ ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్.వికారాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నడుపుతున్న డాక్టర్ వాహనంలో నుంచి సుమారు 65 గ్రాముల గంజాయి స్వాదీనం చేసుకున్నారు. వికారాబాద్ లో డాక్టర్ల మధ్య విభేదాలు రావడంతో ఇలా జరిగిందని పలువురు అనుకుంటున్నారు. పోలీసులు. గంజాయి తో పట్టుబడిన సంఘటనలో కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు వెళ్ళడించారు సీఐ భీం కుమార్.తెలిపారు..

జిల్లాలో వైద్యులు విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అని ఈనెల 8వ తేదీన మా సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక యందు వార్తా కథనం ప్రచురించడం జరిగింది. మేము అన్నది అనుకున్నట్టుగానే మా సత్యమేవ జయతే దినపత్రిక డాక్టర్లు గంజాయి డ్రగ్స్ వాడుతున్నారని అండర్ గ్రౌండ్ వర్క్ చేసి తెలుసుకొని పత్రికల్లో న్యూస్ ఇవ్వగానే జిల్లాలోని పోలీసు యంత్రాంగం అప్రమత్తమై బుధవారం తనిఖీలు నిర్వహించగా డాక్టర్ల అసలు నిజం స్వరూపాలు బయటపడుతున్నాయి అవేమిటో ఇప్పుడు చూద్దాం....



సత్యమేవ జయతే

08 Jun 2025 - Page 3

డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు

ఆరోగ్య వ్యవస్థకు ముప్పు

డాక్టర్ల వ్యక్తిగత జీవిత సమస్యలు

రోగులపై ప్రభావం

డాక్టర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు

జిల్లాలో వైద్యులు విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం ....

సత్యమేవ జయతే ఎఫెక్ట్

.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ జిల్లాలో వైద్యం అందించే డాక్టర్ విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల జీవితాన్ని కాపాడే దేవుళ్ళుగా కనిపించే వైద్యులు స్వయంగా జీవితాన్ని నాశనం చేసుకునే దారిలో నడుస్తున్నారంటే ఇది భయానకమైన సత్యం. జిల్లాలో ఆరోగ్యాన్ని బలోపేతం చేయాల్సిన వైద్యులు స్వయంగా మత్తులో మునిగిపోతున్నారని వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగులు వాపోతున్నారు. వైద్యులు డ్రగ్స్ వాడకం వల్ల రోగుల్లో కలవరం పెడుతున్నాయి. డ్రగ్స్ కు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ వైద్యం కోసం వచ్చిన రోగులకు ఇష్టాను సారంగ వైద్యం అందిస్తున్నారని రోగులు మండిపడుతున్నారు. వైద్యులు మనకు ఆరోగ్య కాపలదారులు, వారు బలహీనపడితే సమాజం బలహీనమవుతుంది, మత్తు పదార్థాల బానిసత్వం నుంచి వారిని బయటపడే వలసిన అవసరం ఉన్నతాధికారులపై ఉందని ఉన్నత అధికారులు వైద్యులపై పకడ్బందీ పర్యవేక్షణ నిర్వహించి డాక్టర్లు డ్రగ్స్ వాడకుండా చూడాలని జిల్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు.

# అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా



2

# బనకచర్లను ఆపేయాలి



2లో

- కేంద్రాన్ని కోరాలని అఖిలపక్షంలో తీర్మానం
- నేడు ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రిని కలవనున్న సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంట ఎంపిల బృందం అఖిలపక్షానికి హాజరైన బిజెపి, బిఆర్‌ఎస్,
- ఎంఐఎం పార్టీల ఎంపిలు రాజకీయ పోరాటంలో న్యాయంజరగకపోతే కోర్టుకు వెళ్దామన్న సిఎం
- సమావేశంలో రాజకీయాలు మాట్లాడారంటూ బిఆర్‌ఎస్ ఎంపి వద్దిరాజు వాకౌట్



గాజర్ల రవి అలియాస్ గణేశ్ | అరుణ

2లో

# మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్

# 190 మృతదేహాల గుర్తింపు



ఎయిరిండియా బోయింగ్ విమాన ప్రమాదంలో ఇప్పటివరకూ 190 మంది మృతదేహాలను గుర్తించారు. డిఎన్‌ఎ పరీక్షల ద్వారా వీరిని గుర్తించి వీటిలో 159 అవశేషాలను వారి వారి సమీప బంధువులకు అప్పగించారని అధికారులు బుధవారం తెలిపారు. మృతదేహాల అప్పగింత ప్రక్రియలో 32 మంది విదేశీయుల మృతదేహాల అవశేషాలు కూడా ఉన్నాయి. ఈ నెల 12వ తేదీన అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్లే ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురయింది. భారీ స్థాయి మంటల్లో పలువురి మృతదేహాలు గుర్తుపట్టేందుకు వీల్లేకుండా మారాయి. దీనితో విస్తృతస్థాయిలో డిఎన్‌ఎ పరీక్షల అవసరం ఏర్పడింది.సమీపంలోని మెడికల్ కాలేజీ

మిగితా 2లో



# అజెండా 5ను ఎందుకు దాచారు?

హైదరాబాద్ : బోడిగుండుకు మోకాలుకు లంకె పెట్టి మాట్లాడటంలో రేవంత్ రెడ్డి సిద్ధహస్తుడు అని మరోసారి రుజువైందని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీష్‌రావు పేర్కొన్నా రు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కెసిఆర్ చెప్పిన వాటిని దురుద్దేశపూర్వకంగా వక్రీకరించారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాజకీయ లబ్ది పొందాలనే వక్ర బుద్దే తప్ప,తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడాలనే తపన లేదని అన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లోని అజెండా 5లోని

మిగితా 2లో

# వాసాలమర్రిలో అర్హులందరికీ ఇండు

-కెసిఆర్ దత్తత గ్రామంలో నేడు మంజూరు పత్రాల పంపిణీ

-మంత్రి పొంగులేటి వెల్లడి

-ఎర్రవెల్లి ఫాంహౌస్ కోసంవాసాలమర్రిలో ఇండ్లు కూల్చేశారనివ్యాఖ్య

-ఇండ్లు కోల్పోయినవారందరికీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటన



2

# కెసిఆర్, జగన్ కలిసి బనకచర్లకు బీజం

వచ్చిన పేపర్ క్లిప్పింగ్స్‌ను మీడియాకు చూపించారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని ఆనాడు కెసిఆర్ మాట్లాడారని, గోదావరి- బనకచర్ల విషయంలో 2016 లో కెసిఆర్, చంద్రబాబు మాట్లాడుకున్న అంశాల సాకుతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముందుకువెళుతోందన్నారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవు అని కెసిఆర్ ఆనాడు మాట్లాడారని తెలిపారు. ఎపి ప్రభుత్వం చేపట్టేది 200 టిఎంసి ప్రాజెక్టు కాదు 300 టిఎంసిల కోసమని, ఆనాడు కెసిఆర్ 400 టిఎంసిలు తీసుకోవచ్చని అంగీకరించారని తెలిపారు.తమ ప్రభుత్వం వాదనలకు వెల్లడలచుకోలేదని, బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణకు నష్టం జరగొద్దని జలశక్తి మంత్రిత్వశాఖకు పిర్యాదు చేశామని, తమ ప్రభుత్వం ఎక్కడా నిర్లక్ష్యం వహించలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేవారు. వారి హయాంలో జరిగిన వాటిని కప్పిపుచ్చేందుకు ఉన్నఫలంగా హరీష్‌రావు బకెట్లో బురద తీసుకుని మాపై చల్లాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఈ పాపానికి కారకుడు మీ మామ కెసిఆరే అని హరీష్‌రావుకు సూచించారు. మీరు పాపాల భైరవులు, కాంట్రాక్టర్ పెట్టిన సమావేశంలో కమీషన్లకు కక్కుర్తి పడి కుట్రలు చేశారని, ఇప్పుడు బిఆర్ఎస్ అధికారంలో లేదని ఆ బురద మాపై చల్లాలని చూస్తున్నారని ఆరోపించారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ఏనాడు తెలంగాణ ప్రయోజనాల కోసం పాటుపడలేదని, పాలమూరు జిల్లాల్లో మొదలైన ఏ ప్రాజెక్టును వారి హయాంలో పూర్తిచేయలేదని విమర్శించారు. పదేళ్లలో పెండింగ్ లోనున్న ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టుతో గ్రావిటీతో సాగునీరు అందేదన్నారు. కమిషన్ల కక్కుర్తితో లక్షకోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టుతో లక్ష ఎకరాలకు కూడా సాగు నీరు అందివ్వలేదని, పదేళ్లు రెండు లక్షల కోట్లు ఖర్చు చేస్తే తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులను గాలికి వదిలేశారని విమర్శించారు. పదేండ్లు అధికారంలో ఉండి వాళ్ల ఇండ్లు నింపుకునేందుకు రాష్ట్రాన్ని దోచుకున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు. కానీ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, తాము కష్టపడి ఎస్ఎల్బీసీ పనులు ప్రారంభిస్తే మనుషులు చనిపోతే వాళ్ళు పైశాచిక ఆనందం పొందుతున్నారని, ఎక్కడ ఎవరు చనిపోయినా వాళ్ళ ముఖాల్లో పైశాచిక ఆనందం కనిపిస్తోందన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు హుందాగా వ్యవహరించాలని, అబద్ధాలతో కాలం వెళ్లదీయొద్దని ముఖ్యమంత్రి హితవు పలికారు. ఇవాళ మేం నిజాలు బయటపెట్టాం.. తలకాయ ఎక్కడ పెట్టుకుంటారు ? అని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టులు, మెట్రో విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, మూసీ ప్రక్షాళన అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుసుకోవొద్దా ?మీరు నిధులు ఇస్తామంటే చెప్పండి మేము మీ ఫామ్ హౌస్ కే వస్తాం.. రూ.50 వేల కోట్లు ఇవ్వండి.. ప్రభుత్వం తరపున బాండ్లు సమర్పిస్తామని సిఎం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యమని సిఎం అన్నారు. ఈ విషయంలో మాకు ఎలాంటి శష-భిషలు లేవు.. సామ, దాన, దండోపాయాల్లో మొదటి దశలో ఉన్నామని స్పష్టం చేశారు. అందరినీ కలిసి సమస్యలను వివరిస్తామని, అయినా న్యాయం జరగకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రక్రియలను అనుసరిస్తూ కేంద్రానికి సమస్యలను వివరిస్తోందన్నారు.కేంద్రంలో పలుకుబడి ఉందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అనుకుంటే అది మీ భ్రమ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందుకు తమకు ప్రణాళిక ఉందని, చంద్రబాబునాయుడు, కెసిఆర్ చెప్పారని కాదు.. గోదావరి బేసిన్ లో మూడువేల టిఎంసిలు మిగులు జలాలు ఉన్నాయని మీరు నమ్మితే 968 టిఎంసిలు వాడుకునేందుకు తెలంగాణకు సంపూర్ణ అనుమతులు ఇచ్చాక మీరు మిగులు జలాలు తీసుకోండని ఎపి సిఎంకు సూచించారు.మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణకు చేసిన తీరని ద్రోహం వల్లే ఎపికి నీళ్లు వెళుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. మేడిగడ్డ గుండెకాయ లాంటిదని, అది లేకపోతే ఆ ప్రాజెక్టు ఉన్నా ప్రయోజనం లేదన్నారు. పదేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే తెలంగాణకు ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కృష్ణానది జలాలు జూరాలలో తెలంగాణకు వస్తాయి, ఆ నీటిని వాడుకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు. దీనికి కారణం కెసిఆర్ కాదా ? రాయలసీమ ప్రాజెక్టులకు ఒప్పుకున్నది మీరే కదా ? అని నిలదీశారు. భగవంతుడికి భక్తుడికి అనుసంధానం అన్నట్టు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఎపి సిఎం చంద్రబాబునాయుడు అవసరం ఉంది, చంద్రబాబుకి గోదావరి జలాల అవసరం ఉందన్నారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు దూరం పెంచుకుంటే సమస్య పరిష్కారం కాదు, మోదీ దగ్గర అనుమతులు తెచ్చుకున్నంత మాత్రాన మీ ప్రాజెక్టులు పూర్తికావు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎపి సిఎంను హెచ్చరించారు.

# అందరితో చర్చించాకే నిర్ణయం

పెండింగ్‌లో ఉన్న అంశాలను ఖట్టర్‌కు వివరించారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు.ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగిందని కిషన్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.మెట్రో రెండో దశ కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డిపిఆర్‌లో కేంద్ర ప్రభుత్వం కొన్ని సూచనలను చేసిందని తెలిపారు. ఆ సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

# అజెండా 5ను ఎందుకు దాచారు?

అంశాలు దాచిపెట్టి, అజెండా నెం.1 అంశాలను మాత్రమే ప్రస్తావించారని విమర్శించారు. గోదావరి -కృష్ణా నదుల అనుసంధానం ప్రాజెక్టుల విషయంలో తెలంగాణను సంప్రదించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకు పోకూడదని, ఒకవేళ వెళ్తే అందుకు తెలంగాణ అంగీకరించదు అని కెసిఆర్ అజెండా 5లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఈ విషయాన్ని కావాలని దాచిపెట్టి, స్వార్థపూరిత రాజకీయ లక్ష్యాల కోసం అసత్యాలను సిఎం రేవంత్‌రెడ్డి ప్రజల ముందు ఉంచారని, ఈ విషయంలో సిఎం మీడియాను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. అబద్ధాల పునాదుల మీద జరిగిన ఈనాటి రేవంత్ తతంగాన్ని ప్రజలు విశ్వసించరు అని హరీష్‌రావు పేర్కొన్నారు.గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాడిన రైతులను అరెస్టు చేయడమే కాకుండా నేరస్తుల లాగ రైతులకు చేతులకు సంకెళ్ళు వేయడం పట్ల మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. లగచర్ల నుంచి రాజోలి దాకా ఇలాంటి ఘటనలే పునరావృత్తం అవుతున్నాయని పేర్కొన్నారు. రైతు చేతులకు సంకెళ్లు వేయడం, పౌర హక్కుల నేతలపై నిర్బంధాలు విధించడం.. ఇవేనా సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఇందిరమ్మ రాజ్యం ఆనవాళ్ళు అంటూ ప్రశ్నించారు.

# వాసాలమర్రిలో అర్హులందరికీ ఇండ్లు

హైదరాబాద్:భువనగిరిజిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇళ్ల నిర్మాణం పేరుతో మాజీ సిఎం కెసిఆర్ చేతిలో మోస పోయిన ప్ర జలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుం దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మంత్రి ఓ ప్రకటనను విడుదల చేశారు. వాసా లమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 20 20 నవంబర్ 1వ తేదీన ముఖ్యమంత్రి హోదా లో కెసిఆర్ ప్రకటించినట్లు మంత్రి గుర్తు చేశా రు. 2021 జూన్ 22వ తేదీన గ్రామసభ నిర్వ హించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశా రని, బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారన్నారు. కానీ, వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి దిగిపోయే వరకు కెసిఆర్ వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారని పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇళ్లు కోల్పోయిన బాధితులు తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు ఉన్న ఇళ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. వాసాల మర్రిలో అర్హులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు ఇవ్వబోతుందని, ఇప్పటికే అర్హులను గుర్తించామని ఆయన తెలిపారు. అర్హులైన 205 మందికి ఈ ఇళ్లను మంజూరు చేశామని, దీనికి సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం స్వయంగా తాను అందచేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశానికి దశ దిశ చూపిస్తానని ప్రగల్భాలు పలికిన కెసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. కొత్త ఇల్లు రాలేదు, ఉన్న ఇల్లు పోయిందని, ప్రజల అవసరాలను, ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనమని మంత్రి పునరుద్ఘాటించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం రెండు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం, సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని విభలాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించనున్నారు.

# 6వ రోజు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు.. 609 మంది మృతి

ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సైనిక వివాదం బుధవారం మరింత తీవ్రమైంది. వరుసగా ఆరో రోజు ఇరుపక్షాలు ఒకదానిపై ఒకటి భీకర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. ఇరుదేశాల వైమానిక దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 609 మంది ప్రాణాలు కోల్పోగా వందల మంది పౌరులు గాయపడ్డారు. ఇరాన్‌లో 585 మంది మరణించగా.. ఇజ్రాయెల్‌లో 24 మంది వైమానిక దాడుల కారణంగా చనిపోయినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (%×=+జ%) ఇజ్రాయెల్‌పై ఫట్టా-1 హైపర్‌సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తో దాడుల్లో ఈ క్షిపణిని ఇరాన్ మొదటిసారి ఉపయోగించినట్లు అంతర్జాతీయ నివేదికలు తెలిపాయి. ఈరోజు తెల్లవారుజాము నుండి.. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై క్షిపణులతో ఇరాన్ విరచుకుపడింది. దాదాపు 400 క్షిపణులను ప్రయోగించిందని.. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకున్నట్లు తెలుస్తోంది.



మరోవైపు, అనుమానిత సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది.కాగా, ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో చేరాలని డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారని అమెరికా మీడియా నివేదించింది. దాంతోపాటు %+%7 శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ ఆకస్మికత్తుగా తిరిగి అమెరికా రావడంతో అమెరికా ఇజ్రాయెల్‌తో చేతులు కలుపుతుందనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారని.. అమెరికన్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపనున్నట్లు అమెరికా అధికారులు ధృవీకరించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాకున్నాడో తమకు తెలుసని.. మర్యాదగా బయటకు వచ్చి లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో ఖమేనీ.. యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఇరాన్, ఇజ్రాయోల్ పై దాడులకు దిగింది.

# పాక్‌తో కాల్పుల విరమణలో మీ ప్రమేయం లేదు

న్యూఢిల్లీ : గతనెల భారత్ %-% పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ విషయంలో అమెరికా మధ్యవర్తిత్వం కానీ ఆదేశం పాత్ర కానీ లేదని,అలాగే ఆ ఘర్షణ సమమయంలో అమెరికా -భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం పై ఎలాంటి చర్చ జరగలేదని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ తో ఫోన్ లో మాట్లాడుతూ మోడీ రికార్డును సరిదిద్దా రు. కెనడాలో జి-7 శిఖరాగ్ర సమావేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా వైట్ హౌస్‌కు రావాలన్న ట్రంప్ ఆహ్వానా న్ని కూడా మోడీ తిరస్కరించారు. జూన్ 18న తాను క్రొయేషియాకు వెళ్లాల్సిఉందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ అభ్యర్థన మేరకు ఆయనతో ప్రధాని జరిపిన 35 నిముషాల సంభాషణపై విదేశాంగ కార్యదర్శి వి క్రమ్ మిస్రీ మాట్లాడారు. పాక్ %-% భారత సాయుధ ఘ ర్షణ సమయంలో ఏ సమయంలోనూ, ఏ స్థాయిలోనూ కూడా అమెరికా- భారత్ మధ్య వాణిజ్యం గురించి కానీ, ఇరుదేశాల మధ్య అమెరికా మధ్యవర్తిత్వం గురించి కానీ ఎటువంటి చర్చ జరగలేదని ప్రధాని మోడీ ప్రెసిడెంట్ ట్రంప్ కు స్పష్టం చేశారని మిస్రీ వివరించారు. ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో దాదాపు 35 నుషాలపాటు ఫోన్ లో మాట్లాడారని విక్రమ్ మిస్రీ ప్రకటించారు. చర్చ సందర్భంగా ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ కు వివరించారని పేర్కొన్నారు. మే 7న భారతదేశం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినతర్వాత ఉభయనాయకుల మధ్య నేరుగా జరిగిన తొలి సంభాషణ ఇది.అనంతరం కొద్ది గంటల తర్వాత పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్, ట్రంప్ మధ్య సమావేశం జరిగినట్లు తెలిసింది. సైనిక చర్యను నిలిపి వేయాలన్న పాకిస్తాన్ అభ్యర్థన మేరకు రెండుదేశాల సైనిక అధికారుల మధ్య నేరుగా సంభాషణలు జరిగాయని ప్రధాని చెప్పినట్లు విక్రమ్ మిస్రీ వివరించారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం తాను కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానని, వాణిజ్యాన్ని నిలిపి వేస్తానని బెదిరించడం ద్వారా రెండు దేశాలను బలవంతంగా యుద్ధం విరమణకు ఒప్పించానని పదే పదే పేర్కొన్నారు. కాగా పాకిస్తాన్ పట్టుబట్టడం వల్లే కాల్పుల విరమణకు నేరుగా ఆదేశం సైనిక నాయకులతో చర్చలు జరిగాయని భారతదేశం చెబుతూ వచ్చింది. ట్రంప్ వాదనలను తోసిపుచ్చింది. జీ -7 శిఖరాగ్ర సభ నేపథ్యంలో ఉభయనాయకుల మధ్య సంభాషణ జరగవలసిఉంది. కానీ, ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం ముదిరిపోవడంతో ట్రంప్ హఠాత్ గా బయలుదేరి అమెరికా వెళ్లి పోవడంతో ఆ సమావేశం జరగలేదు. ఫోన్ లో ట్రంప్ తో మోడీ సంభాషణలో ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు.భారతదేశం చర్య ఖచ్చితంగా, సుస్పష్టంగా, నిర్దేశించిన లక్ష్యాల మేరకే జరిగిందని ప్రధాని నొక్కి చెప్పారు. మే 9న రాత్రి అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడి వాన్స్ భారతదేశంపై పాక్ దాడిచేసే అవకాశం ఉందని హెచ్చరించారని మోడీ వెల్లడించారు. తమను రెచ్చగొడితే భారతదేశం మరింత తీవ్రంగా ప్రతిస్పందిస్తుందని స్పష్టం చేసినట్లు ట్రంప్ లో మోడీ అన్నారు. పాకిస్తాన్ భవిష్యత్ లో ఇలాంటి దురాక్రమణ చర్యలకు దిగితే, తీవ్రమైన ప్రతీకార చర్య తప్పదని మోడీ అమెరికా ప్రెసిడెంట్ కు స్పష్టం చేశారు. త్వరలో జరిగే క్వాడ్ సమావేశం సందర్భంగా భారతదేశాన్ని సందర్శించాలని ప్రధాని మోడీ ట్రంప్‌ను ఆహ్వానించారు.

## మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్

హైదరాబాద్ : మా వోయిస్టులకు మరో ఎదురు దెబ్బ త గిలింది.ఎపిలోని అల్లూరి సీతారామ రాజు జిల్లా, రంపచోడవరం, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవా రం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అ లియాస్ ఉదయ్, ఏవోబి స్పెషల్ జో న్ కమిటీ సభ్యుడు చలపతి భార్య అ రుణ మృతి చెందారు. వీరితో పాటు దళ సభ్యుడు అంజు మృతి చెందా రు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల అజెండా తయా రు చేయడంలో గణేశ్ కీలక పాత్ర పోషించారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన గణేశ్, అరుణ పై 20 లక్షల రివార్డు ఉంది. చింతకూరు, కొయ్యల గూడెం, కొండ తదితర అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు కీలక నేతలు సంచరిస్తున్నారన్నసమాచారం తో జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ బలగాలు మంగళవారం రాత్రి నుంచే కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున మావోయిస్టుల కదలికలను పోలీసులు పసిగట్టారు. ఈ క్రమంలోనే పోలీసులకు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోలు మృతి చెందినట్టు పోలీసులు ప్రకటించారు. ఈ కాల్పుల్లో పోలీసులు కూడా గాయపడినట్టు వారు తెలిపారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో మూడు ఏకే-47తుపాకులు, మందు గుండు సామాగ్రి లభ్యమైనట్లు తెలిపారు. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఒకవైపు ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలంటూ పౌర సమాజం కోరుతున్న సమయంలో వరుస ఎన్‌కౌంటర్లు జరగడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

## 190 మృతదేహాల గుర్తింపు

క్యాంటిన్ భవనాలపై విమానం కుప్పకూలింది. అందులోని దాదాపు 29 మంది కూడా దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఒక్క ఒక్కడు ప్రాణాలతో బయటపడ్డాడు. కొందరి భౌతిక కాయాలను సాధారణ ప్రక్రియలోనే గుర్తించి వారి సమీపబంధువులకు అప్పగించారు. చాలా విస్తృత స్థాయి డిఎన్ఎ ప్రక్రియ కావడంతో మృతదేహాల అవశేషాల గుర్తింపు లో జాప్యం ఏర్పడింది. మృతులలో మరికొందరి అవశేషాల గుర్తింపు ప్రక్రియ మిగిలి ఉంది. ఇది కూడా పూర్తి చేసి బంధువులకు అప్పగించడం పూర్తి చేస్తామని అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి విలేకరులకు తెలిపారు. మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా

%భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. జూన్ 19న రోదసి యాత్ర ఉంటుందని తొలుత ఇస్రో తెలిపినప్పటికీ, అది 22 కు వాయిదా పడింది. ఇప్పటికే సాంకేతిక కారణాలతో యాక్సియం 4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కోసం ఉపయోగిస్తున్న ఫాల్కన్ 9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్టు అధికారులు గుర్తించడంతో ఈనెల 11న జరగాల్సిన ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ సమస్య పరిష్కారమైనట్టు తెలిపిన ఇస్రో ,19 వ తేదీన రోదసీ యాత్ర ఉంటుందని వెల్లడించింది. అయితే తాజాగా ఇది మళ్లీ వాయిదా పడినట్టు ఇస్రో తెలిపింది. " ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం స్పేస్‌తో సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్‌ఎక్స్‌తో యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది. ఇటీవల చేపట్టిన మరమ్మతులు, వాతావరణ పరిస్థితులు, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరిగణన లోకి తీసుకుని జూన్ 22ను తదుపరి ప్రయోగ తేదీగా యాక్సియం స్పేస్ వెల్లడించింది" అని ఇస్రో తెలిపింది.

## 11 ఏళ్లనాటి కేసులో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్ఎల్ఎలకు జైలు శిక్ష



దాదాపు 11 ఏళ్ల నాటి కేసులో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్ఎల్ఎలతో సహా 9 మంది దోషులకు ఏడాది జైలు శిక్ష పడింది. అయితే వారందరికీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేసుకునేందుకు నెల గడువు ఇచ్చింది. 2014 ఆగస్టు 13న జైపూర్ లోని రాజస్థాన్ యూనివర్శిటీ ప్రధాన ద్వారం బయట జేఎల్ఎస్ మార్గాన్ని సుమారు 20 నిమిషాల పాటు నిరసనకారులు దిగ్బంధించారు. ఈ నిరసన సందర్భంగా చట్టవిరుద్ధంగా సమావేశమై ప్రజా రహదారిని అడ్డుకున్నందుకు పోలీసులు కేసు నమోదు చేశారు.2016ఆగస్టు 11న ఛార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు. దీనిపై 11 ఏళు గా కోర్టులో విచారణ సాగింది. జైపూర్ జిల్లా కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. జైలు శిక్ష పడిన 9 మందిలో లడ్నున్ కాంగ్రెస్ ఎమ్ఎల్ఎ ముఖేశ్ భాకర్, షాపురాకు కాంగ్రెస్ ఎమ్ఎల్ఎ మనీష్ యాదవ్, జోత్వారా అసెంబ్లీ స్థానానికి చెందిన మాజీ కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ చౌదరి ఉన్నారు. అయితే దోషిగా నిర్ధారించిన ఇద్దరు కాంగ్రెస్ నేతల అసెంబ్లీ సభ్యత్వంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ప్రస్తుత చట్టప్రకారం జైలుశిక్ష రెండేళ్లకు మించితేనే ఎంపీ, ఎమ్ఎల్ఎల సభ్యత్వం రద్దవుతుంది.

## గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం



గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. 2027 జూలై 23వ తేదీ నుంచి 12 రోజుల పాటు భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాకు వెళ్లి అక్కడి ఏర్పాట్లను తెలంగాణ దేవాదాయశాఖ అధికారులు పరిశీలించి వచ్చారు. ఈ నేపథ్యంలోనే గోదావరి పుష్కర ఏర్పాట్లకు సంబంధించి రూ.50 కోట్లను వెచ్చించాలని అధికారులు ప్రాథమికంగా అంచనా వేసినట్టుగా తెలిసింది. త్వరలోనే పుష్కరాలకు సంబంధించి దేవాదాయ, మిగతా శాఖల అధికారులతో కలిసి ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేయనుంది. త్వరలోనే భద్రాచలంలో పుష్కరాల సమావేశం నిర్వహించి భక్తులకు కల్పించే ఏర్పాట్లపై ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.ఈ నిధులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందే తాత్కాలిక ఏర్పాట్లతో పాటు శాశ్వత నిర్మాణాలు అక్కడ ఏర్పాటు చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గోదానదీ తీరంలో 106 ప్రధాన ఘాట్లు ఉండగా వీటిని ఆధునికీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భద్రాచలం గోదావరి వద్ద 2003లో ప్రధాన స్నానఘాట్‌లను నిర్మించారు. ఇవి గతంలో చాలకపోవటంతో 2015లో మరో 2 ఘాట్లను ఏర్పాటుచేశారు. 2015లో జరిగిన పుష్కరాలకు జిల్లాలోని ఘాట్లలో 50 లక్షల మంది భక్తులు నదీస్నానాలు ఆచరించారు. ఈసారి మణుగూరు, దుమ్ముగూడెం, బూర్గంపాడు, భద్రాచలం లాంటి చోట్ల భక్తుల సంఖ్య రెట్టింపవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.మహారాష్ట్రలోని త్రయంబకేశ్వరం వద్ద పుట్టిన గోదావరి తెలంగాణలోని బాసర నుంచి ధర్మపురి, మంథని, కాళేశ్వరం, పర్ణశాల, భద్రాచలం పుణ్యక్షేత్రాల మీదుగా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. ఇందులో దక్షిణ అయోధ్యగా పిలిచే భద్రాచలానికి ప్రాధాన్యమిచ్చేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

## అక్రమంగా మట్టి తరలింపును అడ్డుకున్న ఇరిగేషన్ ఏ ఈ శ్రీనివాస్... రెండు టిప్పర్లు సీజ్.. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.




సత్యమేవ జయతే హత్నూర : ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో హత్నూర గ్రామ పరిధిలోని కుమ్మరి కుంట నుండి మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఇరిగేషన్ ఏ ఈ శ్రీనివాస్ అప్ప చెప్పినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,

హత్నూర మండల కేంద్రంలోని కుమ్మరి చెరువులో నుండి బుధవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చెరువులో నుండి నల్ల మట్టిని టిప్పర్ల వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారంతో ఇరిగేషన్ అధికారులు లు వాటిని అదుపులో తీసుకొని విచారించగా ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేవని తెలియడంతో రెండు నల్ల మట్టి ఉన్న టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి వాటిపై ఇరిగేషన్ అధికారి ఎ ఈ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని వ్యక్తి మృతి

సత్యమేవ జయతే/హత్నూర: కడుపునొప్పి బాధ భరించలేక వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది .ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

హత్నూర మండలం గుండ్లమాచూనూర్ గ్రామానికి చెందిన సత్యనారాయణ 42 ఒక ప్రైవేట్ పరిశ్రమలో లేబర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు, అతనికి భార్య సుజాత ఉన్నారు, గత కొంతకాలంగా సత్యనారాయణకు కడుపునొప్పితో బాధపడుతూ పలు హాస్పటల్లో చికిత్స పొందిన తగ్గకపోవడంతో కడుపునొప్పి బాధను భరించలేక ఉదయం అందాజ 9:30 గంటల సమయంలో వ్యవసాయ పొలం వద్ద వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన వెండికోలు ముత్యాలు అనే గొర్ర కాపరి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. దీంతో అతని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్1. నేడు నర్సాపూర్ పట్టణంలో శ్రీ వత్సల్ గురుకుల్ విద్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు.

2. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును సందర్శించినారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం తీసుకొచ్చిన భూభారతి సదస్సును రైతులు, రైతు కూలీలు, ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

3. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణానలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన, పక్కా ఇళ్లు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం రుస్తుంపేట్ మాజీ ఎంపిటిసి అశోక్, రెడ్డిపల్లి ఉప్ప సర్పంచ్ అశోక్ గౌడ్, దాడిగా నరేష్, శివ ప్రసాద్ గౌడ్, మన్నే శ్రీనివాస్, మహేష్, ఆంజనేయులు, అంజి ముదిరాజ్,నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొనారు.

# అనంతరం పాఠశాల అభివృద్ధికి గోవర్ధన్ రెడ్డి ముందడుగు





సత్యమేవ జయతే – గుమ్మడిదలగుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ కుమార్, సుజాత, విద్యా కమిటీ చైర్మన్ స్వప్న మహేష్ యాదవ్ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై, విద్యార్థులకు ప్రోత్సాహకరంగా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆధునిక విద్యలో నైపుణ్యం సాధించాలన్నదే లక్ష్యంగా ఆయన మాట్లాడుతూ, వారికి అవసరమైన కంప్యూటర్లు, షూస్, టైలు, బెల్ట్లు మరియు ఐడి కార్డులు సమకూర్చేందుకు తాను ముందుండి సహాయపడతానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కూడా క్రమశిక్షణతో విద్యలో ముందుకు సాగాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి నాణ్యత ఉన్న విద్యను అందించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. గ్రామ పెద్దలు యాదిరెడ్డి, దయాకర్ రెడ్డి, లక్ష్మణ్, రమణ, వీరారెడ్డి,ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, నర్సింలు, సాయి గౌడ్, బాల్రెడ్డి, పాల్గొన్నారు.

# వావిలాలలో రూ.40 లక్షలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి ప్రారంభించారు...





**- గ్రామీణ విద్యాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం %-% ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..**

సత్యమేవ జయతే – జిన్నారంజిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ వావిలాల గ్రామంలో రూ. 40 లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని గౌరవ శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం నాడు శు భారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో విద్యా వసతులను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని వావిలాల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ పాఠశాల భవనం గ్రామ విద్యార్థులకు సరికొత్త అవకాశాలు కల్పించనుందన్నారు. ఆధునిక మౌలిక వసతులతో విద్యకు అనువైన వాతావరణం సిద్ధం చేయడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. పాఠశాల భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందని,పిల్లలు చదువులో రాణించి మంచి భవిష్యత్తు ఏర్పరచుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధిపై పూర్తి స్థాయిలో కృషి చేస్తోంది. మరింత అభివృద్ధి కోసం సమష్టిగా ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలు నాయకుల సేవలను ప్రశంసిస్తూ, వావిలాల గ్రామ విద్యా రంగ అభివృద్ధికి ఈ శుభారంభం తో కొత్త శకం మొదలవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లోజిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,మాజీ సర్పంచ్ సుశాంతి నవనీత్ రెడ్డి,పెద్దఎత్తున గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతిలో భూ సమస్యలు పరిష్కరించుకోండి.





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... భూభారతిలోని భూ సమస్యలు అవకతవకలూ గాని మార్పులు, చేర్పులు, గాని ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని వికారాబాద్ తహసీల్దార్ లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారంవికారాబాద్ మండల కేంద్రంలో భూభారతి కార్యక్రమం జరిగింది చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల యొక్క భూ సమస్యలతో సంవత్సరాల తరబడి సతమతమవుతున్న రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. బుధవారం వికారాబాద్ మండల మైలార్ దేవరం పల్లిలో 91 కామారెడ్డి గూడలో 17 దరఖాస్తులు వచ్చాయి మొత్తం 108 వచ్చినట్లు తెలిపారు. భారతి రెవెన్యూ సదస్సులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ధరణి చట్టం ద్వారా అసలైన పేద రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులలో రైతుల సమస్యలకు సంబంధించిన ఆర్జీలను సమర్పించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ ఇన్స్పెక్టర్ నరేష్ సంజయ్ సిబ్బంది కృష్ణ ప్రవీణ్ సుదర్శన్ సరోజ హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల నాయకులు



రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలలో విద్యార్థులకు సొంత జిల్లాలోనే సీట్లు కేటాయించాలి రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీల పైన జరుగుతున్న అఘాయిత్యాలను నియంత్రించుటకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరిన దళితరత్న డా.ఏర్పుల శ్రీనివాస్

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బొమ్మల మైసయ్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు

**డా. పిల్లుట్ల స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర నాయకులు**

హైదరాబాద్ సత్యమే జయతి న్యూస్ జూన్ 18 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, తెలంగాణ రాష్ట్ర వజ్రభారతి దినపత్రిక రాష్ట్ర బ్యూరో డా.పిల్లుట్ల స్వామి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించడం జరిగింది, అనంతరం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తరచు ఎస్సీ ఎస్టీ కులాల పైన అగ్రైత్యాలు జరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీలకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేస్తున్నప్పటికీ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయకుండా కాల వ్యాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు గత ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను పలుచోట్ల పెత్తందారులు, రాజకీయ నాయకులు బెదిరింపులకు పాల్పడి పేద దళిత రైతుల నుండి అక్రమంగా భూములు లాక్కుంటున్నారని, చాలా సంవత్సరాలుగా దళితులు గుట్టలను చదును చేసుకొని వారి జీవనాధారంగా భూములను సాగు చేసుకుని జీవిస్తున్న రైతులకు ప్రభుత్వం ద్వారా పట్టాలిపించాలని, సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం ద్వారా ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువుకోవడానికి కనీస మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మెంటు చేయుటకు ప్రతిపాదన పంపాలని, రాష్ట్రవ్యాప్తంగా మహనీయుల విగ్రహాలను పరిరక్షించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పాఠ్యాంశాలలో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత ప్రజాస్వామ్య వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, రాష్ట్రంలో మండలాల వారీగా మండల స్థాయి అధికారుల చేత పౌర హక్కుల దినాన్ని నిర్వహించి దళితుల సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ కోరడం జరిగింది.

# గుజరాత్‌లో వరద బీభత్సం.. 22 మంది మృతి



గాంధీనగర్: గుజరాత్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా కాలువలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కుండపోత వర్షాలు, వరదలతో రాష్ట్రవ్యాప్తంగా గత 48 గంటల్లోనే 22 మంది ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలకు సంబంధించిన వివిధ సంఘటనలలో 18 మంది చనిపోయారు. బుధవారం బోటాడ్ జిల్లాలో తొమ్మిది మంది ప్రయాణికులతో వెళు _న్న ఎకో కారు నదిలో కొట్టుకుపోవడంతో నలుగురు మరణించగా.. ముగ్గురు గల్లంతయ్యారని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(%చీణ=ఖీ%) అధికారి తెలిపారు. ఇద్దరు ప్రయాణికులను రక్షించామని.. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఆయన చెప్పారు.

సౌరాష్ట్ర, సమీప ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా భారీగా వరదలు సంభవించాయి. వరదల్లో పలువురు నివాసితులు కొట్టుకుపోతున్నట్లు దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈక్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్తగా గుజరాత్‌లోని భావ్‌నగర్ జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

## ఇంట్లోనే మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది - తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి...

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో యాలాల్, పెద్దేముల్, తాండూరు మండలాల లబ్ధిదారులకు మరియు మున్సిపల్ కార్యాలయంలో తాండూరు పట్టణ లబ్ధిదారులకు అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఇందిరమ్మ అల్పసంఖ్యాక మహిళ శక్తి - రేవంత్ అన్నాకా భరోసా పథకం ద్వారా 150 మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్ లను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం.

ఇంట్లోనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆదాయం ఆర్జించే విధంగా పని చేయాలి.దీంతో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది.

ఫ్రీ బస్సు ఇచ్చిన, సిలిండల్ సబ్సిడీ ఇచ్చిన, ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చిన, వడ్డి లేని రుణాలిచ్చిన మహిళలకే ఇస్తున్నాం.

150 మంది మహిళలు ఆర్థికంగా ఎదగాలి.

తాండూరు లో నిరుపేదలు ఎక్కువగా ఉన్నారు. 150 కుట్టు మిషన్ లతో పాటు, ఇంకా 200 కుట్టు మిషన్లు మంజూరు చేయాలని



అడిగిన వెంబడే మంజూరు చేసిన జిల్లా పీడీ రాజేశ్వరి గారికి తాండూరు మహిళ సోదరీమణుల తరుపున ప్రత్యేక్య ధన్యవాదాలు.

రోజురోజుకి డిజైన్ లు మారుతున్నాయి.

కొత్వాల్ గారికి కోరేదేమంటే నైపుణ్యం కోసం మహిళలకు ట్రైనింగ్ ఇవ్వాలి.తాండూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని



చెప్పారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ గారు, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ గారు, జిల్లా మైనారిటీ కార్పొరేషన్ రాజేశ్వరి గారు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## రూ.22 లక్షల గోల్డ్ లోన్ సంస్థ డబ్బుతో జంప్ జిలానీ - మూత్రానికి వెళ్లొస్తానని చెప్పి..

సత్యమేవ జయతే - హుజూరాబాద్హుజూరాబాద్ : ఓ ప్రబుద్ధుడు ఏకంగా గోల్డ్ లోన్ సంస్థకే టోకరా పెట్టి సినీ ఫక్కీలో రూ.22 లక్షల 50 వేలతో ఉడాయించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. సైదాపూర్ మండలానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల గోల్డ్‌లోన్ సంస్థ కార్యాలయానికి వెళ్లాడు. అక్కడ ఉన్న సిబ్బందితో తాను పట్టణంలోని ఓ ప్రైవేట్ బ్యాంకులో 32 తులాల బంగారం తాకట్టు పెట్టానని.. వాటిని విడిపించడానికి రూ.22 లక్షల 50వేలు అవుతాయని చెప్పాడు. దీని కోసం మీ ఫైనాన్స్ డబ్బులు సర్దితే తాకట్టుపెట్టిన బంగారాన్ని విడిపించి దానిని ఇక్కడ కుదువపెడుతానని నమ్మబలికాడు. కృష్ణ చెప్పిన మాటలు నమ్మిన సదరు గోల్డ్ లోన్ సంస్థ సిబ్బంది సరేనని ఒప్పుకున్నారు.

సంస్థ ఉద్యోగులు కృష్ణతో కలిసి డబ్బులు పట్టుకొని బంగారాన్ని విడిపించేందుకు అతడు చెప్పిన బ్యాంకుకు వెళ్లారు. అయితే గోల్డ్



లోన్ సంస్థ ఇచ్చిన డబ్బులపై కన్నేసిన కృష్ణ మార్గమధ్యలో తనకు మూత్రం వస్తుందని చెప్పి వారిని నమ్మించాడు. కృష్ణ మూత్రశాలవైపు వెళ్లినట్లుగా నటించి ఉద్యోగుల కళ్లుకప్పి మొత్తం డబ్బులతో ఉడాయించాడు.

మూత్రశాలవైపు నుంచి కృష్ణ ఇంకా తిరిగిరావడం లేదని గమనించిన సిబ్బంది ఎంతకు రాకపోయేసరికి కృష్ణకు ఫోను చేశారు. ఇంకేముంది అతడి ఫోన్ స్విచ్చాఫ్ వచ్చింది. దీంతో మోసపోయామని గ్రహించిన సదరు గోల్డ్ లోన్ సంస్థ ఉద్యోగులు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎస్ఐ ప్రవీణ్ కుమార్ : ఎలాంటి క్షుద్ర పూజలు జరగడం లేదు




సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగ లేదని, క్షుద్రపూజలపై వస్తున్న పుకార్లు నమ్మవద్దని కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇటీవల కాలంలో కాసిపేట మండల కేంద్రంలో ఇళ్ల ముందు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, ముగ్గులు వేసి మంత్రాలు చేసినట్లు పెట్టడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ మేరకు ప్రజలు ఎవరు కూడా ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దన్నారు.

ఎవరైనా రాత్రి పూట మీ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లయితే ఇలాంటివి చేస్తున్న వారు మీకు ఎవరైనా తెలిసినట్లయితే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని లేదా 100 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామల్లో పోలీస్ కళా బృందంతో అవగాహనా కల్పిస్తామన్నారు. మూఢ నమ్మకాలతో మానసిక, శారీరక, రుగ్మతలకు గురి కాకుండా ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నామని చెప్పారు.

## బకాయిలు చెల్లించాలని బడికి తాళం వేసి నిరసన




సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ :తాను పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ పాఠశాల మాజీ ఎస్ఎంసీ చైర్మన్ గడికొప్పుల విజయ భర్త తిరుపతి పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుత్తేదారు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ గడికొప్పుల విజయ వెల్గనూరు ఉన్నత పాఠశాల మన ఊరు- మన బడి పథకంలో పాటు ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా నూతన డైనింగ్ హాల్, టాయిలెట్స్, వాటర్ సంపు, విద్యుత్ మరమ్మతు, ప్రహరీ పనులు చేపట్టారు.దీనికోసం సుమారు రూ. 28 లక్షల ఖర్చు చేశానని కేవలం రూ.5 లక్షల బిల్లు మాత్రమే వచ్చిందని, ఇంకా 23 లక్షల బిల్లులు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని, చేసేదేమీ లేక పాఠశాల గేటుకు తాళం వేసి ఆందోళన చేపట్టినట్టు తెలిపారు. ఈ సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గేటు బయట నిరీక్షించాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ తహసీనుద్దీన్ అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు.

అనంతరం పాఠశాల యధావిధిగా కొనసాగింది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్- కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట నెలకొంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు బిల్లులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తుందని, బిల్లులు పెండింగ్‌లో ఉంచుతుందని మండిపడ్డారు. అనంతరం ఎస్ఎంసీ చైర్మన్ విజయ మాట్లాడుతూ రూ.28 లక్షల పనులు అప్పులు తీసుకొచ్చి చేశానని, వడ్డీలు కట్టలేక పోతున్నానని వాపోయింది. అప్పు పత్రాలు చూయిస్తూ కన్నీటి పర్యంతమైంది. జిల్లా కలెక్టర్ తో సహా సంబంధిత అధికారులకు కలిసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయింది. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే చావే శరణ్యమని వాపోయింది.

## నాణ్యమైన ఎరువులు, విత్తనాలనే రైతులకు విక్రయించాలి



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను విక్రయించాలి. లేదంటే దుకాణ దారులు, డీలర్ ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయశాఖ అధికారి దోమ ఆది రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రమైన పెద్దపల్లి పట్టణంలోని ఎరువులు పురుగుమందులు విత్తనాల దుకాణాలను సంబధిత వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయశాఖ అధికారితో కలిసి అకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ..డీలర్లు నకిలీ పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు అమ్మకూడదన్నారు.

స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు అన్ని సవ్యంగా కంట్రోల్ ఆర్డర్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. రైతులు కోరుకున్న విత్తనరకాలను, ఎరువులు, పురుగు మందులను ఇవ్వాలన్నారు. గడువు ముగిసిన, పురుగు మందులు, విత్తనాలు, ఎరువులను ఎప్పటికప్పుడు వెనక్కి తిరిగి పంపించాలన్నారు. వాటిని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అమ్మకూడదన్నారు. రైతులు కూడా ఆర్థిక పరిస్థితులను అధిగమించడానికి వరి పంటలో మధ్య కాలిక రకాలను వేసుకోవాలని సూచించారు.

పంటల సాగు విషయంలో వ్యవసాయశాఖ అధికారుల సూచనలను రైతులు పాటిస్తూ ముందుకు సాగాలని, పంటలకు మోతాదుకు మించి పురుగుమందులు వాడరాదని, అలా చేయడం వల్ల కూడా పంటల దిగుబడిపై ప్రభావం పడి రైతులు నష్టపోయే అవకాశాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీనాథ్ , పెద్దపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిణి కాంతాల అలివేణి తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



### హానర్ లాబ్స్, మోల్డ్ టెక్, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో యూజీడి, సీసీ రోడ్ల, జడ్పిహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల నూతన భవనా నిర్మాణం పనుల అభివృద్ధి...

ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభోత్సవలు...

సత్యమేవ జయతే-గుమ్మడిదలగుమ్మడిదల మున్సిపాల్ కేంద్రంలో హానర్ లాబ్స్ పరిశ్రమ సౌజన్యంతో 15.50 లక్షలతో యుజిడి, సీసీ రోడ్ల నిర్మాణలతో పాటు





అన్నారం గ్రామంలో మోల్డ్ టెక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి 25 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని బుధవారం ఆయా సిఎస్ఆర్ ఇచ్చిన పరిశ్రమ యాజమాన్యాలతో మండల మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కొత్త మండలాలలో నూతన మండల అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలు చేపట్టడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు త్వరలో తహసిల్దార్ నూతన భవనానికి శంకుస్థాపన తో పాటు మండలంలో అక్కడక్కడ చిన్న చిత్తుకు మిగిలిపోయినటువంటి అభివృద్ధి పనులను కూడా త్వరలో ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులతో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పటాన్చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, ఎంఈఓ రాంబాబు, తుపాకుల రాజు షేక్ హుస్సేన్, దర్గా బిక్షపతి, సంఘం శేఖర్ గౌడ్, తుడుము శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు కావలి ఐలేష్, మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, గోకర్ జయశంకర్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతిలో భూ సమస్యలు పరిష్కరించుకోండి.

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్.





సత్యమేవ జయతే- మోమిన్ పెట్: భూభారతిలోని భూ సమస్యలు అవకతవకలూ గాని మార్పులు, చేర్పులు, గాని ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ అన్నారు. బుధవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భూభారతి కార్యక్రమం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల యొక్క భూ సమస్యలతో సంవత్సరాల తరబడి సతమతమవుతున్న రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించబడతాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో భారతి రెవెన్యూ సదస్సులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ధరణి చట్టం ద్వారా అసలైన పేద రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులలో రైతుల సమస్యలకు సంబంధించిన ఆర్జీలను సమర్పించి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్, సరిత, రెవెన్యూ సిబ్బంది మహేష్ గౌడ్, రాజు, రఘు, రాందాస్, అలవేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్, విజయా, హిజాస్ పటేల్ ,మహంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాగా పోలీసు స్టేషన్‌లు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్





సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా పోలీస్ స్టేషన్లు మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేశాడని ఫిర్యాదు చేస్తే ఉల్టా తమ పార్టీ నేత కర్కబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. సివిల్ మ్యాటర్‌లో పోలీసులు దూరి సెటిల్‌మెంట్లు, అరాచకాలు చేయడం సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య భౌతికకాయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు.

ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తే అది చేయడాన్నే డ్యూటీగా భావించి పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎవరిని వదిలిపెట్టమన్నారు. తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా ఇంత చిల్లర, లేకి పనులు చేయలేదన్నారు.

మొన్న ఏసీబీ విచారణ జరుగుతున్నప్పుడు తన కోసం హైదరాబాద్ దాకా వచ్చి ధైర్యం చెప్పిన కుంటయ్య అదే రోజు రాత్రి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి మనసు కకావికలమైందన్నారు కేటీఆర్. రాజకీయ నాయకులు అంటే అందరూ ఏదేదో ఊహించుకుంటారన్న కేటీఆర్, బయటికి గంభీరంగా కనపడ్డా లోపల దుఃఖాన్ని దాచుకొని ఓ వైపు ప్రజల కోసం పనిచేస్తూ మరోవైపు కుటుంబాన్ని కాపాడుకునే క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురవుతారన్నారు. తన భూమిని కాంగ్రెస్ నేత కబ్జా చేయడం, పోలీసులు కూడా ఆయనకే వత్తాసు పలకడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలిసిన వెంటనే పార్టీ నేతలను పంపి ఆయనను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించినా సాధ్యం కాలేదన్నారు. పార్టీలో నిబద్దత కల నాయకుడు, నిఖార్సైన గులాబీ సైనికుడు కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, వారి పెళ్లిళ్లు , ఇతర సమస్యలు అన్నింటికీ తనదే బాధ్యత అన్నారు కేటీఆర్. కుంటయ్య కుటుంబానికి పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామి ఇచ్చారు.

ఈరోజు కుంటయ్యకి జరిగింది రేపు మరొకరికి జరగొచ్చన్న కేటీఆర్, ఈ అరాచకాలను ప్రభుత్వం అదుపు చేయాలన్నారు. ఈ ఆపద సమయంలో కుంటయ్య కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పెద్దకర్మ జరిగేదాకా పార్టీ జిల్లా నాయకత్వమే అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కేటీఆర్ ప్రార్థించారు.

- అసలేం జరిగిందంటే..?

'కాంగ్రెస్ నాయకుడు రూ.10 లక్షల విలువైన నా భూమి కబ్జా చేసిండు.. సీఐ, ఎస్సైకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఉల్టా నా మీద నే కేసు పెట్టిన్రు. ఇప్పుడు నాకు ప్లాటు లేదు.. నా బిడ్డ పెండ్లికి ఏమీ మిగల్లేదు. నా చావుకు కాంగ్రెస్ నాయకులే కారణం. నా కుటుంబాన్ని ఆదుకో కేటీఆర్ అన్నా' అంటూ లేఖ రాసి మాజీ ఎంపీటీసీ కర్కబోయిన కుంటయ్య సోమవారం గడ్డిమందు తాగగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుంటయ్యకు భార్య విజయ, కూతుళ్లు భార్గవి (22), దీక్షిత(11) ఉన్నారు. 2019లో ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సందర్భంగా మద్దతుగా స్థానిక నేతలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. సోమవారం రాత్రి వరకు కుంటయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కుంటయ్య సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా లోకేషన్ గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామశివారులోని పొలం వద్ద అపస్మారకస్థితిలో పడి ఉన్న కుంటయ్యను కుటుంబసభ్యులు సిరిసిల్లలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు గజభీంకార్ రాజన్న, అక్కరాజు శ్రీనివాస్, అడ్డగట్ల భాస్కర్ తదితరులు దవాఖానకు చేరుకుని కుంటయ్యను పరామర్శించారు. కేటీఆర్ సూచనతో మెరుగైన వైద్యం కోసం ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. తన కూతురు పెండ్లికోసం కొనుగోలు చేసిన భూమిని కబ్జాచేసి తంగళ్లపల్లికి చెందిన గంగ కృష్ణారెడ్డి, మల్యాల నాగరాజు అనే వ్యక్తులు తనను చాలా ఇబ్బందులకు గురి చేసినట్టు కుంటయ్య లేఖలో ప్రస్తావించారు.

# అంతులేని దోపిడీ.. ప్రైవేట్ బడి..

**- స్కూళ్లను వ్యాపార సంస్థలుగా మార్చిన వైనం**

**- పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్..**

**- అన్నీ అక్కడే విక్రయాలు తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి**

**- మార్కెట్ కంటే అధిక రేట్లతో అంటగడుతున్న యాజమాన్యాలు**

**- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ప్రైవేట్ స్కూళ్లు కొన్ని విచ్చలవిడి దోపిడీకి తెర లేపాయి. ఇష్టానుసారం ఫీజుల పెంపుతో పాటు బుక్స్, యూనిఫామ్స్, ఇతర సామగ్రి విక్రయిస్తూ తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫక్తు వ్యాపార సంస్థలుగా మారాయి. బుక్స్, యూనిఫామ్స్, షూస్ సహా అన్నీ అక్కడే విక్రయిస్తున్నాయి. విద్యాసంవత్సరం ప్రారంభం కావడమేమో కానీ ఆయా స్కూళ్ల బాదుడు భరించలేక విద్యార్థుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాల దోపిడీని నియంత్రించాల్సిన విద్యాశాఖ అటువైపు కన్నెత్తి చూడడం లేదు. బడుల్లోనే యథేచ్ఛగా బుక్స్, యూనిఫామ్స్, షూస్, ఇతరత్రా వస్తువులు విక్రయిస్తున్నా తనిఖీలు చేపట్టడం లేదు.

ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి. ధనార్జనే లక్ష్యంగా పని చేస్తున్న ఆయా స్కూళ్లు.. ఏ చిన్న అవకాశాన్ని వదిలి పెట్టడం లేదు. ఏటేటా ఇష్టానుసారం ఫీజులు పెంచేస్తూ తల్లిదండ్రులపై పెనుభారం మోపుతున్నాయి. ప్రవేశాల సమయంలో రకరకాల పేర్లతో పాటు అడ్మిషన్ ఫీజుల రూపంలోనూ దండుకుంటున్నాయి. ఒక్కో స్కూల్‌లో ఒక్కో రకమైన ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ స్థాయిలోనే రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు గుంజుతున్నాయి. హాస్టల్ వసతి ఉన్న పాఠశాలల్లో అయితే దోపిడీకి అంతే లేకుండా పోయింది.

- దుకాణాలను తలపిస్తున్న స్కూళ్లు

ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. అయితే సోమవారం నుంచే విద్యార్థులు స్కూళ్లకు రావడం మొదలైంది. ఇదే అదనుగా ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయి. గతేడాది కంటే ఈసారి రూ.20 వేలకు పైగానే ఫీజులు పెంచారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇక, విద్యాసంస్థలను వ్యాపార సంస్థలుగా మార్చి.. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని బడుల్లోనే విక్రయిస్తున్నారు. పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్, షూస్ స్కూళ్లలోనే అమ్ముతున్నారు. తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు.. బయటి మార్కెట్ కంటే అధిక ధరకు విక్రయిస్తూ దోచుకుంటున్నాయి.

ఒకటో తరగతి బుక్స్ ధర రూ.7 వేల నుంచి రూ.8 వేలకు అంటగడుతుండడం దోపిడీకి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇక, పాఠశాల బ్లేజర్ పేరిట ఐదారు వేల రూపాయలు దండుకుంటున్నారు. ఇక హాస్టల్ వసతి ఉన్న ప్రైవేట్ స్కూళ్లలో అయితే ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. స్కూల్ యూనిఫామ్స్‌తో పాటు సాయంత్రం వేసుకునే దుస్తులు కూడా తమ వద్దే కొనాలని ఒత్తిడి చేస్తున్నారు. నగర శివార్లలో ఉన్న కొన్ని స్కూళ్లలో నవ్యపథంలో దోపిడీకి తెర లేపారు. విద్యాబోధనపై కాకుండా అనవసరపు హంగుల పేరిట తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారు. బ్రాండెడ్ షూస్ మాత్రమే అనుమతిస్తామని, అవి కూడా తమ వద్దే కొనాలని ఒత్తిడి చేస్తుండడం దోపిడీకి పరాకాష్టగా మారింది. ఒకప్పుడు పాఠశాలలు ప్రారంభమవుతుంటే బుక్ స్టాల్స్ కళకళలాడేవి. స్కూళ్లలోనే అన్ని విక్రయిస్తుండడంతో ఇప్పుడవన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి.

- అనుమతి లేని స్కూళ్లపై చర్యలేవి?

ప్రైవేట్ స్కూళ్లలో విచ్చలవిడి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ స్పందించడం లేదు. ఆయా బడుల్లో తనిఖీలు చేయడం లేదు. మరోవైపు, అనుమతి లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ విఫలమవుతునందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతి లేని బడుల్లో చేరొద్దని ప్రకటన చేసి చేతులు దులుపుకుంటున్న విద్యాశాఖ అధికారులు.. అసలు జిల్లాలో ఎన్ని స్కూళ్లకు అనుమతి ఉంది, ఎన్నింటికి అనుమతి లేదనే వివరాలను మాత్రం బయటికి వెల్లడించడం లేదు. మరోవైపు, అనుమతి లేని పాఠశాలలను ఎందుకు సీజ్ చేయడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో జరుగుతున్న దోపిడీని ఎందుకు నియంత్రించడం లేదని నిలదీస్తున్నారు.

కనీసం ఒక్క స్కూల్‌లో అయినా ఎందుకు తనిఖీ చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. చాలా పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయి. కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇరుకు గదుల్లో పాఠాలు బోధిస్తున్నాయి. అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నా, స్కూళ్లలోనే విక్రయాలు జరుపుతున్నా, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూళ్లపై విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టక పోవడం విస్మయానికి గురి చేస్తున్నది. జిల్లాలో జరుగుతున్న ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై వివరణ కోరేందుకు ప్రయత్నించగా డీఈవో అందుబాటులోకి రాలేదు. అధిక ఫీజులు, పాఠ్యపుస్తకాలు అమ్మకాలపై వివరణ కోసం ఫోన్ చేయగా, లిఫ్ట్ చేయలేదు.

- యూనిఫామ్స్, పుస్తకాల విక్రయాలను అడ్డుకోవాలి

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, టై బెల్ట్ విక్రయిస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తల్లిదండ్రులపై అధికభారం మోపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలేదు. పాఠశాలల్లో నోటు పుస్తకాల విక్రయాలను అడ్డుకోవాలి.

– మల్లేష్ గౌడ్ సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు

సత్యమేవ జయతే



# విద్యార్థులపై ప్రైవేటు పాఠశాలల కమిషన్ దందా..

## చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : మండల పరిధిలోని కొన్ని ప్రయివేటు పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, యూనిఫామ్స్, ఇతర విద్యాసామాగ్రిని తమ వద్దే కొనాలంటూ.. వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ.. పిల్లల తల్లిదండ్రులకు భారం మోపుతున్నారు. ప్రయివేటు పాఠశాలల కమిషన్ దందా పట్ల విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

మరిపెడ మండలంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ విక్రయిస్తూ విద్యార్థుల నుండి వేల రూపాయలు దోచుకుంటున్నారు. కేవలం పాఠ్య పుస్తకాల కోసం 9వ తరగతి విద్యార్థుల వద్ద రూ. 6937 చొప్పున, ఆరో తరగతి విద్యార్థుల వద్ద రూ. 5164 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇవి బహిరంగ మార్కెట్లో అయితే కేవలం రూ. 2200 లోపే వస్తున్నాయి. స్కూల్ ఫీజులు కూడా యధేచ్ఛగా వసూలు చేస్తూ దందాలకు పాల్పడుతున్నారు.

– ప్రభుత్వ నిబంధనలకు తూట్లు..

రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం పాఠశాలలో స్టేషనరీ, నోట్ బుక్స్, యూనిఫామ్ లు వంటివి పాఠశాలలో విక్రయించరాదు. తల్లిదండ్రులకు దుకాణాలను మాత్రమే సిఫారసు చేయాలి, అప్పుడు తల్లిదండ్రులు వారికి ఇష్టం వచ్చిన దుకాణాలలో పాఠ్యపుస్తకాలను కొనుగోలు చేయొచ్చు. కానీ నేడు ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పుస్తకాలను విక్రయించే వారితో ఒప్పందం చేసుకొని వారి నుండి నేరుగా విద్యార్థులకు పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ కమిషన్లు తీసుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలలు తమ ఆవరణలో కాకుండా బయట ప్రదేశాలలో రూములు కిరాయి తీసుకుని విక్రయాలను కొనసాగిస్తున్నారు. దుకాణాల ద్వారా విక్రయించడం వలన భారీ మొత్తంలో పాఠశాలల యజమానులు లాభాలను పొందుతున్నారు. పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు యూనిఫాములు, స్టేషనరీ అమ్మకాలను నిలిపివేయాలని ఆదేశించింది. లేనిపక్షంలో పాఠశాలల గుర్తింపు రద్దు చేయబడుతుందని ప్రభుత్వం హెచ్చరించిన ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

– చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..

ప్రయివేటు పాఠశాలల కమిషన్ దందాల విషయంలో ప్రభుత్వ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.





## గద్వాలలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరెస్ట్



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : జోగులాంబ గద్వాల జ్లి రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామానికి వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండీ సుభాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య, వెంకటేశ్‌లను బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఎర్రవల్లి చౌరస్తాలో అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసిన పౌర హక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలని ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్ డిమాండ్ చేశారు.

పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీని వ్యతిరేకిస్తున్న రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం నేతలను అడ్డుకోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులను ప్రజా సంఘాలు, విద్యార్థి, కార్మిక కర్షక, మేధావులు ఖండించాలని ఆయన అన్నారు.

# సీఎం రేవంత్‌పై చిరుమర్తి లింగయ్య ఫైర్....

### సీఎం రేవంత్‌పై చిరుమర్తి లింగయ్య ఫైర్....

### ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు రూ. 800 కోట్లు బాకీ..



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిప్పులు చెరిగారు. ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకే యాసంగిలో రూ. 800 కోట్లు బాకీ పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వంపై లింగయ్య ధ్వజమెత్తారు. నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలతో పాలన సాగిస్తుంది. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ వస్తుంది. ఎన్నికల్లో రైతు భరోసా రూ. 15 వేలు ఇస్తా అని చెప్పి మోసం చేశారు. కానీ కేసీఆర్ ఏ హామీ లేకుండానే ఎకరానికి రూ. 12 వేల రైతుబంధు ఇచ్చారు.

కానీ రేవంత్ సర్కార్ రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తుంది. రైతుబంధు కోసం కేసీఆర్ జమ చేసిన డబ్బులను అధికారంలోకి రాగానే రైతులకు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు కమిషన్లు తీసుకుని బిల్లులు ఇచ్చారు అని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు.

ఇపుడు ఎన్నికలు వస్తున్నాయని రైతు భరోసా ఇస్తుండు అట. కుప్పలు కుప్పలుగా అప్పులు తెస్తూ కమిషన్ల కోసం బిల్లులు చెల్లిస్తున్నారు. జిల్లాకు చెందిన ఇద్దరు చేతగాని మంత్రులుగా మిగిలిపోయారు. జిల్లాకు ఏమి చేయలేకపోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో చేస్తున్న విచారణ అంతా బుటకం. దీనిపైన ఘోష్ కమిషన్ అడిగిన క్యాబినెట్ మినిట్స్‌ను కూడా సర్కార్ ఇవ్వలేక పోయింది. అంటే ఇందులో ఏమి లేదని స్పష్టం అవుతుంది. ఈ ఫార్ములా కేసులోనూ జరిగిన తప్పేమి లేదు. కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. కేటీఆర్‌కు పదే పదే విచారణ పేరుతో నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాను. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేసులు, నోటీసులు. కేటీఆర్ మీదనే 14 అక్రమ కేసులు పెట్టారని చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు.ఎన్ని కేసులు పెట్టినా.. బీఆర్ఎస్ భయపడబోదు. ప్రజల్లో ఉండి ప్రభుత్వంపై పోరాట చేస్తాం. స్థానిక ఎన్నికల కోసమే రైతు భరోసా. ఇన్నాళ్లు ఎన్నికలు పెట్టకుండా స్థానిక సంస్థలనూ నిర్వీర్యం చేశారు. బీసీ రిజర్వేషన్ లేకుండానే ఎన్నికలకు ఎలా వెళ్తారు. 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి. గత సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక కాంట్రాక్టర్లకు తక్షణమే బిల్లులు చెల్లించాలి. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న యాసంగి రైతు భరోసా ఇప్పించే బాధ్యత జిల్లా మంత్రులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ఎమ్మెల్యేలకు దొరికింది దోచుకోవడమే సరిపోతుంది.కబ్జాలు, ఆక్రమణలకే వీరు పెద్ద పీట వేస్తున్నారు. కమిషన్లు వచ్చే పనులనూ పట్టుకుని సీఎం చుట్టూ తిరిగేందుకు ఎమ్మెల్యేలకు సమయం సరిపోతలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ ఢంకా మోగించనుందని చిరుమర్తి లింగయ్య తెలిపారు.

## సిద్ధార్థ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి.



### ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ.....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.వికారాబాద్: వికారాబాద్ సెంటర్‌లోని సిద్ధార్థ్ హైస్కూల్‌లో చట్ట విరుద్ధంగా ఇష్టారాజ్యంగా విద్యార్థులకు స్కూల్ స్టేషనరీని అమ్ముతున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వికారాబాద్ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో స్కూల్ స్టేషనరీని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ, విద్యా చట్టాన్ని ఉల్లంఘించి, సొంత ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిద్ధార్థ్ స్కూల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే వికారాబాద్ సెంటర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కనీసం వికారాబాద్‌లోని వికారాబాద్ విద్యాశాఖాధికారి స్పందించి ప్రైవేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు, రవి, మున్నా, ఇస్మాల్, తదితరులు పాల్గొన్నారు...




### కలెక్టర్ కోయ శ్రీహర్ష : పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలి



సత్యమేవ జయతే – పెద్దపల్లి పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సంక్షేమ శాఖ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ బుధవారం కలెక్టరేట్‌లో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. టాయిలెట్ లేని అంగన్ వాడీ కేంద్రాల జాబితా సిద్ధం చేసి వెంటనే టాయిలెట్స్ నిర్మించాలన్నారు. అంగన్ వాడీ టీచర్లు, సహాయకులు సరిగ్గా పనిచేస్తే ఎక్కువమంది పిల్లలు వస్తారని, పిల్లల హాజరు వివరాలను సూపర్‌వైజర్లు మానిటరింగ్ చేయాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు అక్షరాలు, సంఖ్యల గుర్తింపు, రాయడం వంటి అంశాలలో పురోగతి సాధించాలని, పూర్వ ప్రాథమిక విద్య గురించి ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సంబంధిత పౌష్టికాహారం తప్పనిసరిగా అందేలా చూడాలన్నారు. సఖి సెంటర్ వద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఖమ్మం టూ బోనకల్లు వయా పొద్దుటూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ బత్తినేని రాములుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ.. బోనకల్లు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. ఈ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు గోవిందపురం(ఎల్ ), లక్ష్మీపురం, రావినూతల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మం నుంచి బోనకల్లు, రావినూతల, గోవిందాపురం(ఎల్), లక్ష్మీపురం, ప్రొద్దుటూరు వరకు బస్ సర్వీసులను నడిపించాలని కోరారు. అలాగే విజయవాడ వెళ్లే ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఖమ్మం టూ విజయవాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ముష్టికుంట్లలో స్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూగులోతు నరేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీశ్, ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల నాయకులు మర్రి సాయికుమార్, వల్లంకొండ సుశాంత్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు రాయపాటి నాగరాజు, కృష్ణ, గుగులోతు మల్లిక పాల్గొన్నారు.

## కొట్లాట కేసులో రౌడీ షీటర్ రిమాండ్



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : మహిళను కొట్టి గాయపరిచిన కేసులో రౌడీ షీటర్ మాలోత్ విజయ్ కుమార్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పోలీసులు మంగళవారం రాత్రి రిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..సుజాతనగర్ మండలం హరిలాల్ తండా గ్రామానికి చెందిన మాలోత్ అరుణ అనే మహిళను పాత కక్షలు మనసులో పెట్టుకొని అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ మాలోత్ విజయకుమార్, అతని తల్లి మాలోత్ గోపి, అదే గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ ఈనెల 3న బీరు సీసాతో దాడి చేసి కొట్టారని, గొడవను ఆపడానికి వచ్చిన మాలోత్ నారాయణ, బద్రి, సుశీల లను కూడా కొట్టి గాయపరిచినారని సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు.

ఈ కేసు విషయమై సుజాతనగర్ ఎస్ఐ ఎం. రమాదేవి కేసు దర్యాప్తు చేసి మాలోత్ విజయ్ కుమార్, మాలోత్ సంతోష్, మాలోతు గోపీలను మంగళవారం అరెస్టు చేసి కొత్తగూడెంలోని కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. ఎవరైనా గొడవలకు పాల్పడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## సీడీపీఓ ఆర్.రాధిక : అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సత్యమేవ జయతే – జయశంకర్ భుపాలపల్లి జయశంకర్ భుపాలపల్లి : జయశంకర్ భూపాపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సీడీపీఓ ఆర్.రాధిక ఆదేశాల మేరకు అమ్మ మాట.. అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్‌వైజర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్‌వాడీ బడిబాట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పిల్లలు అంగన్‌వాడీల్లో స్వేచ్ఛగా నేర్చుకునేందుకు రంగు రంగుల బొమ్మలు, పుస్తకాలు, ఆట వస్తువులు ఉంటాయని తెలిపారు.

పిల్లల అభివృద్ధికి దోహదపడేందుకు ప్రియదర్శిని సిలబస్ ద్వారా విద్యను అందించేందుకు టీచర్లు అందుబాటులో ఉంటారన్నారని పేర్కొన్నారు. తల్లులు, పిల్లలు, బాలింతల నుంచి అంగన్‌వాడీ ద్వారా అందించే సేవలను వినియోగించుకోవాలన్నారు. రెండేన్నరేళ్ల నుంచి మూడేళ్ల లోపు పిల్లలను అందుబాటులో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లలో చేర్పించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వర స్వతి, సుజాత, నాగలక్ష్మి ఆయాలు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఎస్ఈ నరేష్



సత్యమేవ జయతే – మహబూబాబాద్ మహబూబాబాద్ : లక్ష రూపాయలు తీసుకుంటూ విద్యుత్ అధికారి ఏసీబీ అధికారులుకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ నరేష్ ఓ పని నిమిత్తం కాంట్రాక్టర్ నుంచి లక్ష రూపాయల లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు మహబూబాబాద్‌లోని హస్తినాపురం కాలనీలో ఎస్ నరేష్ లక్ష రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాజోలి రైతులకు కూడా సంకెళ్లు.. బేడీలతో కోర్టుకు అన్నదాతలు



సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్ జోగులాంబ గద్వాల్ : అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంది. లగచర్ల రైతులకు బేడీలు వేసినట్టే.. రాజోలి రైతులకు కూడా సంకెళ్లు వేశారు. రైతన్నల పట్ల రేవంత్ సర్కార్ క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. మహబూబ్‌నగర్ జైలు నుంచి అలంపూర్ కోర్టుకు రైతులకు బేడీలు వేసి తరలించారు. ఈ దృశ్యాలు మీడియాకు చిక్కాయి. ప్రస్తుతం ఆ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పోలీసుల తీరును ఎండగడుతున్నారు ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు.

పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన 12 మంది అన్నదాతలపై పోలీసులు కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఇవాళ రిమాండ్ ముగియడంతో.. వారిని మహబూబ్‌నగర్ కోర్టు నుంచి అలంపూర్ కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు తీసుకెళ్లారు. అయితే రాజోలి రైతులకు సంకెళ్లు వేసి అలంపూర్ కోర్టులో హాజరు పరచడం.. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నేరస్తుల లాగా రైతులకు బేడీలు వేసి కోర్టులో హాజరుపరచడాన్ని అన్నదాతలు తప్పుబడుతున్నారు.

ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లిన 12మంది రైతులకు నిన్ననే బెయిల్ మంజూరైంది. జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయొద్దని పోరాటం చేసిన ఘటనలో 12 మంది రైతులను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 4న జైలుకెళ్లిన వీరికి 14 రోజుల తర్వాత కండీషన్ బెయిల్ మంజూరైంది. బెయిల్ వచ్చాక కూడా రైతులకు బేడీలు వేయడం ఎంతవరకు సమంజసం అని బీఆర్ఎస్ నేతలు మండి పడుతున్నారు.

## కందుకూరులో దారుణం.. ఆస్తి కోసం కన్న తండ్రిని చంపిన కొడుకు



సత్యమేవ జయతే – రంగారెడ్డి రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసం కన్న తండ్రిని కొడుకు హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులుమామిడి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జంగయ్యకు కొడుకు శేఖర్ ఉన్నాడు. కాగా, తనకు ఉన్న అర ఎకరం పొలాన్ని అమ్మేస్తామని కొంతకాలంగా తండ్రి జంగయ్యతో కొడుకు శేఖర్ అడిగేవాడు.

పొలాన్ని అమ్మేందుకు జగంయ్య అంగీకరించకపోవడంతో శేఖర్ తండ్రిపై కక్ష పెంచుకుని అర్ధరాత్రి తలపై రాయితో కొట్టి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కుషాయిగూడ సమగ్రాభివృద్ధికి సంక్షేమ సంఘం కృషి : సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

సత్యమేవ జయతే – కుషాయిగూడ కుషాయిగూడ : చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ సమగ్రాభివృద్ధికి కుషాయిగూడ సంక్షేమ సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చక్రపాణిగౌడ్, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుషాయిగూడను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసోసియెషన్ ప్రతినిధులు చల్లా వీరేశం, చిత్తుల కిషోర్‌గౌడ్, కొడకండ్ల యాదయ్య, వాసుదేవ్ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, చల్లా వెంకటేశ్, అనిల్‌బాబు, యవపురం రవి, లక్ష్మణ్‌గౌడ్, బాల్‌నర్సింహ్మా, బ్రహ్మాచారి, గోపాల్, చంద్రశేఖర్, శ్రీధర్, వెంకటేశ్‌గౌడ్, దినేష్, క్రాంతి, శంకర్‌గౌడ్, లావణం శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, సుదర్శన్, బాలకృష్ణ, సాకేత్‌గౌడ్, రమేశ్ చౌదరి, లక్ష్మణ్, రాజేశ్, బాలరాం చౌదరి, సోనుచౌదరి, రాజుశర్మ, నర్సింహ్మా, శ్రీను, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక బోధనలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి





సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : ఆధునిక బోధనా పద్ధతులపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. దామరచర్ల మండలంలోని దామరచర్ల, దిలావర్పూర్ పాఠశాలలు, ఇంద్రానగర్ భవిత కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీరియడ్ ప్రణాళిక బోధనోపకరణాలను ఉపయోగించే విధానాన్ని పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు నిరంతరం నిర్వహించాలన్నారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థులకు అభ్యసన వాతావరణం వైపు మళ్లించుటకు భాషా కృత్యాలు, గణిత కృత్యాలతో పాటు కథలు చెప్పించడం, డిజిటల్ తరగతులు నిర్వహించడం వంటి కృత్యాలు చేయించి పాఠశాల వైపు ఆకర్షితులను చేయాలన్నారు.

ఉపాధ్యాయ శిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలు ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అమలు పరచాలన్నారు. మధ్యాహ్న భోజన మెనూ విధిగా అమలు పరచాలని, వారానికి మూడుసార్లు గుడ్లు అందించాలని ఆదేశించారు. పలు పాఠశాలలకు యూనిఫామ్స్ అందనందున సంబంధిత అధికారులను మందలించారు. భవిత కేంద్రం ఆధునీకరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ భవితా కేంద్రంలో కృత్యాధార బోధన ద్వారా విలీన విద్య పొందాలని, ప్రతివారం ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించి తల్లిదండ్రులు ఇంటి వద్దే నిర్వహించే విధంగా తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు. డీఈఓ వెంట ఎంఈఓ ఎం.బాలాజీ నాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కేతావత్ సైదానాయక్, బండా వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, వీరయ్య, రవి, లక్ష్మమ్మ ఉన్నారు.

## కందుకూరులో దారుణం.. ఆస్తి కోసం కన్న తండ్రిని చంపిన కొడుకు

**- ప్రభుత్వ పాఠశాలల్లోసమస్యల తిష్ట**

**- గొప్పలు చెప్పి చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు**

**- పూర్తిగా పంపిణీ కాని పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్**

**- పాత యూనిఫామ్స్‌తోనే పాఠశాలలకు విద్యార్థులు**

**- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత**

**- పాఠశాలల అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం**

**- శిథిల బడుల్లో పాఠాలు**



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 12న పునః ప్రారంభం కాగా, సమస్యలతో విద్యార్థులు చదువులు సాగించే పరిస్థితి నెలకొంది. ఏ పాఠశాల చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లు ప్రతి బడిలో ఏదో సమస్యతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు.

– పూర్తిస్థాయిలో అందని యూనిఫామ్స్%ౌ

%1నుంచి 3వ తరగతి బాలికలకు ఫ్రాక్, 4వ, 5వ తరగతి విద్యార్థినులకు స్కర్ట్ ప్రభుత్వం అందజేస్తున్నది. 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినులకు పంజాబీ డ్రెస్, బాలురకు నెక్కరు లేదా ప్యాంట్, షర్టుకు రెండు జేబులు, మధ్యలో క్లాత్‌తో పట్టి, భుజాలపై క్లాపులు, రెండు చేతులకు క్లిప్పులతో కూడిన డ్రెస్‌లు అందించాలి.

కానీ, ఉమ్మడి మెదక్ జిల్లా అవసరం మేరకు క్లాత్ రాకపోవడంతో యూనిఫామ్స్ కుట్టడం పూర్తి కాలేదు. దీంతో అరకొరగానే యూనిఫామ్స్ విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు ఇంకా 50 శాతంపైగా యూనిఫామ్స్ అందించాల్సి ఉంది. ప్రతి విద్యార్థికి రెండు జతలకు ప్రస్తుతం ఒక జత ప్రభుత్వం ఇచ్చింది. ఇంకో జత మరో 20 రోజులు పట్టే అవకాశం ఉంది. దీంతో పాఠశాలల ప్రారంభం రోజు పాత యూనిఫామ్స్‌తోనే విద్యార్థులు సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

– నోటుబుక్స్ అంతంతే%ౌ

%విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పుస్తకాలతో పాటు నోట్ బుక్కులు అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పుస్తకాలు, నోట్ బుక్కులు పాఠశాలల ప్రారంభం రోజు అందించాలని సంకల్పించినా, ఆచరణలో సాధ్యం కాలేదు. తొలిరోజు ఆయా క్లాస్‌కు సంబంధించి కొన్ని టెక్స్ బుక్‌లు అందించారు. నోట్‌బుక్కులు పూర్తిస్థాయిలో రాలేదు. ప్రభుత్వ బడుల్లో 6 నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు అందిస్తారు. 6, 7 తరగతి వాళ్లకు 6 చొప్పున, 8వ తరగతికి 7 నోట్ పుస్తకాలు, 9, 10 తరగతి విద్యార్థులకు 14, ఇంటర్ విద్యార్థులకు 12 నోట్ పుస్తకాలు ఇవ్వాల్సి ఉంది. కానీ, పూర్తిస్థాయిలో రాకపోవడంతో ఉన్నవాటిలో కొన్నింటిని మాత్రమే ఇచ్చారు. మిగతావి మరో పక్షం రోజుల్లో అందిస్తామని చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వ పాఠశాలల్లో కేసీఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అల్పాహారం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం



నిలిపివేసింది. దీంతో విద్యార్థులకుఅల్పాహారం లేక నీరసిస్తున్నారు.

– ఎక్కడి సమస్యలు అక్కడే%ౌ

%ప్రభుత్వ బడుల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. పాఠశాలలు తెరిచే నాటికి అన్ని సిద్ధం చేస్తామని ప్రభుత్వం గొప్పగా చెప్పింది. విద్యా సంవత్సరం ప్రారంభం రోజు ఒక పండుగ వాతావరణంలో జరిగేది. కానీ, కాంగ్రెస్ హయాంలో ఆ ఉత్సాహం ఎక్కడా కనిపించలేదు. చాలా పాఠశాలల్లో మరుగుదొడ్లు సరిగ్గా లేవు, తాగునీటి సమస్యలు వేధిస్తున్నాయి. భవనాలు అరకొరగానే ఉన్నాయి.

కొన్ని తరగతి గదులు శిథిలావస్థలో ఉండి వానలకు ఊరుస్తున్నాయి. పెచ్చులు ఊడిపోతున్నాయి. పలు పాఠశాలలకు ప్రహరీలు లేవు. మధ్యాహ్న భోజన శాలలు ఇంకా నిర్మించాల్సి ఉంది. ఇలా ఎన్నో సమస్యలు ప్రభుత్వ పాఠశాలలను పీడిస్తున్నాయి. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉంది. కొన్ని పాఠశాలలు పూర్తిగా మూత పడ్డాయి. ఇలా అనేక సమస్యలు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్నాయి. వాటి పరిష్కార మార్గం చూపడంలో ప్రభుత్వం విఫలమైంది.

– సిద్దిపేట జిల్లాలో%ౌ

%సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్, కేజీవీబీలు,రెసిడెన్షియల్ బడులు అన్ని కలిపి 1,053 ఉన్నాయి. వీటిలో 95,741 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.

– మెదక్ జిల్లాలో%ౌ

%మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 901, కేజీవీబీలు 19, గురుకులాలు 27, ఆదర్శ 07, ప్రభుత్వ ఉపాధ్యాయులు 3,391 మంది ఉన్నారు. 110 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి 1,20,357 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.

– సంగారెడ్డి జిల్లాలో%ౌ

%సంగారెడ్డి జిల్లాలో 1,248 ప్రభుత్వ పాఠశాలలో 1.09 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

– విక్రమ్ బత్తుల సత్యమేవ జయతే తెలంగాణ రాష్ట్ర నాయకులు..

## రహదారి పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

సత్యమేవ జయతే – మెదక్ మెదక్ :అది ప్రధాన రహదారి.. నిత్యం వాహనాలు, ప్రయాణికుల రద్దీ ఉంటుంది. ఆ రహదారి పక్కనే ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర పరిస్థితిలో ఉంది.

మెదక్ మండలంలోని మంభోజిపల్లి నుంచి నర్సాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది.

విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్‌ఫార్మర్ భూమి నుంచి తక్కువ ఎత్తులో ఉండడంతో జనావాసులకు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని మంభోజిపల్లి గ్రామస్తులు, ప్రయాణికులు పేర్కొన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఇక్కడినుంచి తొలగించి మరో చోటికి మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



# గాల్లో మెట్రో మేడలు....

**- కేంద్రం సమ్మతి లేకుండానే జాయింట్ వెంచర్‌గా జీవో**

**- బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యం**

**- నేటికీ కేంద్రం ఆమోదం పొందని డీపీఆర్**

**- కేంద్రం అనుమతిస్తేనే రుణాలకు మార్గం సుగమం**




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : "నగరంలో మెట్రో విస్తరణ పేరిట కాంగ్రెస్ సర్కారు గాల్లో మేడలు కడుతోంది. ఓవైపు జనసంచారమే లేని ఊహానగరిలో మెట్రోను పరుగులు పెట్టిస్తామంటూ ఉత్సాహం చూపుతుంటే.. మరోవైపు కేంద్రం అనుమతులు లేకుండానే జాయింట్ వెంచర్ అని చెప్పుకోవడంతోపాటు నేరుగా జీవోనే జారీ చేసింది. పోనీ అటు కేంద్రంలో గానీ, ఇటు రాష్ట్ర తాజా బడ్జెట్‌లోనైనా కేటాయింపులున్నాయంటే అదీ శూన్యమే. ఇలా కాగితాలపై మెట్రో ప్రతిపాదనలతో నగరవాసులను ఊరిస్తోంది. వేల కోట్ల ప్రాజెక్టులను నిర్మిస్తున్నామంటూ చెబుతున్నారే తప్పా..కనీసం ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ కూడా పూర్తి చేయలేకపోతున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది".

నగరంలో మెట్రో ఫేజ్–2 విస్తరిస్తున్నామని కాంగ్రెస్ చెప్పుకున్న మాటలు సత్యదూరంగానే ఉన్నాయి. ఆచరణకు సాధ్యం కానీ ఆశయాలతో హైదరాబాద్ కేంద్రంగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపడుతున్నామంటూ గొప్పలకు పోతున్నారని చెప్పడానికి ప్రభుత్వ విధానాలే నిదర్శనంలా నిలుస్తున్నాయి. మెట్రో విస్తరణకు ఏడాది కాలంగా ప్రకటనలతో నెట్టుకొస్తున్న రాష్ట్ర సర్కారు%ొ% కనీసం మెట్రో ఫేజ్–2 పార్ట్ ఏకు రూపొందించిన డీపీఆర్ ఆమోదానికి కేంద్రాన్ని ఒత్తిడి చేయలేకపోతుంది.

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లోని సంపన్నుల కోసమే మెట్రో అవసరం లేదని, ఓల్డ్ సిటీ వాసులు మెట్రో ప్రయాణించాలంటూ అట్టహాసంగా శంకుస్థాపన చేసిన ఓల్డ్ సిటీ మెట్రోకు ఇప్పటికీ భూసేకరణను పూర్తి చేయలేకపోయారు. ఇక నగరంలో రూ. 44వేల కోట్ల అంచనా వ్యయంతో 162.5 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరిస్తున్నామని చెప్పుకుంటున్న సర్కారుకు ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదించనే లేదు.

**– ఊహానగరికి మెట్రో..**

తొలి దశలో నిర్మించిన మెట్రో మార్గాల్లో నాగోల్–రాయదుర్గ్(29కి.మీ) లైన్ అత్యంత కీలకమైనది. ఈ మార్గంలో అత్యంత రద్దీ ఉంటుంది. ఈ మార్గాన్ని ఎయిర్‌పోర్టు వరకు విస్తరిస్తూ బీఆర్ఎస్ సర్కారు శంకుస్థాపన చేసి, భూసేకరణతోపాటు, టెండర్లు కూడా ఖరారు చేసింది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే ఈ ప్రాజెక్టును రద్దు చేసి జనసంచారమే లేని ఊహానగరి(ఫ్యూచర్ సిటీ)కి 40కిలోమీటర్ల పొడవైన మెట్రో మార్గాన్ని నిర్మించాలని భావిస్తోంది. ఓవైపు పీవీఆర్ ఎక్స్‌ప్రెస్ వే తామే నిర్మించామని చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు%ొ% పట్టాలెక్కిన ఎయిర్‌పోర్టును మెట్రోను కాలరాసింది. ఇలా జనాల అవసరాలను మరిచి%ొ% ఇప్పటికిప్పుడూ ఎలాంటి ప్రయోజనం లేని మెట్రో మార్గం వైపు అడుగులు వేస్తోంది.

**– నిధుల కేటాయింపులేవి%ొ?**

%దాదాపు రూ. 44వేల కోట్ల అంచనా వ్యయంతో నగరంలో 162.5 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరిస్తున్నట్లుగా చెబుతున్న కాంగ్రెస్ సర్కారు, హైదరాబాద్ మెట్రో సంస్థకు ఇప్పటికీ రెండో దశ విస్తరణ కోసం చిల్లిగవ్వ కేటాయించలేదు. ఇటీవల రూ. 2వేల కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న ఓల్డ్ సిటీ మెట్రో కోసం విడుదల చేసిన రూ. 125 కోట్లతో భూసేకరణ కూడా పూర్తి కాలేదు. ఇక రెండో దశలో రెండు భాగాలుగా విడదీసి రూపొందించిన ప్రణాళికలకు కనీసం బడ్జెట్‌లో నిధుల కేటాయింపులే జరగనేలేదు. కనీసం ఈ బడ్జెట్‌లో పురపాలక శాఖ చేపట్టిన మొత్తం ప్రాజెక్టులకు రూ. 18వేల కోట్లు ఉంటే%ొ% రూ. 44వేల కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న మెట్రోకు ఏ విధంగా సర్దుబాటు చేస్తారనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. కేంద్ర బడ్జెట్‌లోనైనా తెలంగాణ చేపట్టిన మెట్రో ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తుందంటే ఇప్పటికీ అతిగతి లేదు.

మెట్రో విస్తరణ కోసం రాష్ట్ర సర్కారు గతేడాది నవంబర్ మొదటి వారంలో, జూన్ 16న పార్ట్ బీకి పాలన పరమైన అనుమతులు మంజూరు చేసింది. రెండు భాగాలుగా నిర్మించే ఈ ప్రాజెక్టులకు కేంద్రం ఇప్పటి వరకు ఆమోదించలేదు. కానీ ఈ ప్రాజెక్టును 18శాతం కేంద్ర నిధులతో జాయింట్ వెంచర్‌గా డెవలప్ చేస్తున్నట్లుగా జీవో జారీ చేయడం ఇప్పుడు విడ్డూరంగా ఉంది. కేవలం మెట్రో సంస్థ రూపొందించిన ప్రతిపాదనలు మాత్రమే కేంద్రానికి చేరాయని, ఇప్పటికీ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మోదీ సర్కారు చెప్పుకోవడం ఇందులో కొసమెరుపు. ఇలా కేంద్రం సమ్మతి లేకుండానే జాయింట్ వెంచర్‌గా చెప్పుకుంటున్న సర్కారు కనీసం ఆరునెలలు గడిచిన రెండో దశలో పెట్టిన పార్ట్ ఏ భాగానికి అనుమతులు తీసుకురాలేకపోయింది. కేంద్రంతో కలిసి జాయింట్ వెంచర్‌గా చేస్తున్నామని చెబుతున్నారే తప్పా ఇప్పటికీ ఎలాంటి సమ్మతి లేదని స్పష్టం అవుతుంది.

**– స్పష్టత లేని నిధుల సర్దుబాటు%ొ**

%మొత్తం ప్రాజెక్టు కోసం రాష్ట్ర సర్కారు 30శాతం, కేంద్ర వాటాగా 18శాతం, లోన్ల రూపంలో 48శాతం, మిగిలిన 4శాతం నిధులను పీపీపీ విధానంలో సర్దుబాటు చేస్తామని డీపీఆర్‌లో పేర్కొన్న మెట్రో సంస్థకు ఇప్పటికీ కేంద్ర వాటాపై ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఇప్పటికీ డీపీఆర్‌పై టెక్నికల్ అంశాలు దాటి చర్చ కూడా జరగలేదని తెలుస్తోంది.

ఈ క్రమంలో నిధుల సర్దుబాటు ఎలా చేస్తారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఖర్చు చేయాల్సిన 30శాతం నిధులు అంటే రెండు భాగాలకు కలిపి రూ. 14వేల కోట్లకు ఇప్పటికీ వరకు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపుల్లేవు. రాష్ట్ర బడ్జెట్‌లో పురపాలక శాఖకు మొత్తం రూ. 18వేలు కేటాయించిన సర్కారు.. ఇందులో మెట్రో కోసం ఇప్పటివరకు నయా పైసా ఖర్చు చేసింది లేదు. 18శాతం నిధులపై కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదు.

ఇక మిగిలిన 48శాతం నిధులను కేంద్రం గ్యారెంటీగా ఉంటే తప్పా%ొ% అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు నిధులు మంజూరు చేయలేవు. ఇదంతా పూర్తి చేసి టెండర్లు ఆహ్వానిస్తే గానీ 4శాతం నిధులు పీపీపీ విధానంలో జమ కానీ పరిస్థితి. ఆసియాలోనే అతిపెద్ద పీపీపీ ప్రాజెక్టుగా చేపట్టిన మెట్రో తొలి దశ దెబ్బతో%ొ% ఇప్పటికిప్పుడు కనీసం రూ. 1700 కోట్లు పెట్టే కంపెనీలు కూడా ఆసక్తి చూపే అవకాశం లేదు. మొదటి దశ ప్రాజెక్టును నిర్మించిన ఎల్ అండ్ టీ సంస్థనే%ొ% పీపీపీ విధానంలో ఓల్డ్ సిటీ మెట్రోను నిర్మించేందుకు ముందుకు రాలేదంటే%ొ% కేంద్ర, రాష్ట్ర నిధులపై ఎలాంటి స్పష్టమైన హామీ లేకుండా ఏ నిర్మాణ సంస్థ ముందుకు వస్తుందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది.

**– కేంద్రానికి చేరని పార్ట్–బీ%ొ**

%ఇక సీఎం రేవంత్ రెడ్డి కలలు కంటున్న పార్ట్–బీలోని ఊహానగరి మెట్రో, నార్త్ సిటీ మెట్రో నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికీ కేంద్రానికి చేరనే లేదు. పాలనపరమైన అనుమతులు ఇచ్చామని హడావుడి చేస్తున్నా%ొ% మరో వారం తర్వాతే కేంద్రానికి పార్ట్ %–% బీ డీపీఆర్ చేరనుంది. ఈ విధంగా నగరంలో మెట్రో విస్తరణ పేరిట కాంగ్రెస్ సర్కారు మెట్రో సంస్థతో కలిసి గాలిలో మెట్రో మేడలు కడుతూ.. నగర వాసులను ఊహాల పల్లకిలో ఊరేగిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# సాగునీటి ప్రాజెక్టుల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యంపై పోరుకు రెడీ..



**రైతుల పక్షాన మరో పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం..**

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు.

రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు.

# ఢిల్లీకి వెళ్లే సీఎంలలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం

ఢిల్లీకి వెళ్లే సీఎంలలో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం

సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : ఢిల్లీకి వెళ్లే ముఖ్యమంత్రుల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయం అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. అనేక సార్లు ఢిల్లీకి వెళ్లినా ప్రధాని మోదీతో రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై చర్చించలేదు అని కవిత పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఇవాళ కవిత మీడియాతో మాట్లాడారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే గ్రామ గ్రామాన వందలాది నామినేషన్లు వేపిస్తాం. ప్రతీ వార్డులో, పంచాయతీల్లో వందలాది నామినేషన్లు దాఖలు చేయిస్తాం. మనస్ఫూర్తిగా బీసీ బిల్లు ఆమోదానికి రేవంత్ రెడ్డి కృషి చేయడం లేదు. బీసీ బిల్లు కోసం తెలంగాణ వికసిత్ యాత్ర పేరిట బీజేపీ యాత్ర చేస్తామనడం విడ్డూరంగా ఉంది. బీసీ బిల్లుకు మద్దతివ్వకుండా ఎన్ని యాత్రలు చేసినా బీజేపీని ప్రజలు నమ్మరు. బీసీ బిల్లు కోసం జూలై 17న పెద్ద ఎత్తున రైల్ రోకో కార్యక్రమానికి పిలుపునిచ్చాం. జూలై 16, 17, 18 తేదీల్లో ప్రయాణాలు పెట్టుకున్నవాళ్లు వాయిదా వేసుకోండి. రైల్ రోకో కార్యక్రమానికి ఆయా కుల సంఘాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఎస్సీ, ఎస్టీ సంఘాలు కూడా తెలంగాణ జాగృతి ఉద్యమానికి మద్ధతిస్తున్నాయని కవిత తెలిపారు.

గోదావరి జలాలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వృథా అవుతున్న గోదావరి నీటిని మన పొలాలకు మళ్లించుకోవాలన్నది కేసీఆర్ ఆలోచన. తుపాకులగూడెం వద్ద నుంచే నదుల అనుసంధాన లింకేజ్




పాయింట్ ఉండాలని కేసీఆర్ వాదించారు. దీని వల్ల తెలంగాణలోని 6 జిల్లాలకు గోదావరి నీరు పుష్కలంగా లభించే అవకాశం ఉంటుంది. పోలవరం నుంచి లింకేజీ ప్రతిపాదనను గతంలోనే జగన్ ప్రతిపాదిస్తే కేసీఆర్ వ్యతిరేకించారు. చంద్రబాబు ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి తెలివిగా గోదావరి – పెన్నా అనుసంధానమని చెప్పి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుంటున్నారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎంగా ఢిల్లీకి పోవడం రావడం తప్పా కనీసం కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోవడం లేదు. బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదు..? చంద్రబాబుతో రేవంత్ రెడ్డి లాలూచి ఏమిటో చెప్పాలి.? బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం పీఎఫ్ఆర్ సమర్పించినా సీఎం స్పందించకపోవడం దుర్మార్గం అని కవిత మండిపడ్డారు.

తెలంగాణకు రేవంత్ రెడ్డి తీరని ద్రోహం చేస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు చంద్రబాబు వ్యతిరేకం కాదని నిమ్మల రామానాయుడు చెప్పడం సరికాదు. గతంలో చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా లేఖలు రాశారు. తెలంగాణ ప్రాజెక్టులపై చంద్రబాబు సుప్రీం కోర్టులో కూడా పిటిషన్లు దాఖలు చేశారు. సుంకేసుల సామర్థ్యాన్ని పెంచుకున్న చంద్రబాబు తుమ్మిళ్ల సామర్థ్యాన్ని పెంచుకొనివ్వలేదు. నల్లమల పులినని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలదోపిడిని నివారించే విషయంలో పేపర్ టైగర్‌గా మిగిలిపోయారు. బొల్లపల్లిలో 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే రిజర్వాయర్ వల్ల నల్లమల అడవి మునిగిపోయే ప్రమాదం ఉంది. దీనిపై తెలంగాణ జాగృతి తరఫున కోర్టులను ఆశ్రయిస్తా. ముఖ్యమంత్రికి సవాలు చేస్తున్నా%ొ% మీరు నిజంగా నల్లమల పులి బిడ్డ అయితే బొల్లపల్లి రిజర్వాయర్ కట్టకుండా అడ్డుకోండి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రాన్ని అడగడం లేదు. తక్షణమే అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని సీఎం డిమాండ్ చేయాలి. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్ని లేఖలు రాసినా ప్రాజెక్టు ఆగదు. ప్రాజెక్టు ఆగాలంటే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం లొల్లి పెట్టాలి అని కవిత సూచించారు.

ఆపరేషన్ కగార్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలి. ప్రభుత్వాలు ఈ మారణకాండను ఆపాలి.. మావోయిస్టులతో చర్చలు జరపాలి. ఎన్‌కౌంటర్‌లో చెందిన గాజర్ల రవి మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం తెలిపారు.

## థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా రేవంత్ రెడ్డికి లేకపాయె : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసుపై ఆర్ఎస్పీ మరోసారి స్పందించారు. ఈ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడాన్ని మరోసారి తప్పుబట్టారు.పక్కన ఉన్న థాయిలాండ్‌కు ఉన్న కనీస జ్ఞానం కూడా తెలంగాణ కాంగ్రెస్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి లేకపాయె అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. థాయిలాండ్ దేశం 1.2 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టి ఫార్ములా–1 రేసు తమ దేశానికి తెచ్చుకుంటున్నారు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మీకన్నా 50 సంవత్సరాలు ముందర ఆలోచించారు అని ఇప్పుడైనా మీ చిన్న బుర్రలకు అర్థం ఐతదనుకుంటా. మీ దుష్ట పాలన ఎప్పుడు అంతమైతదా అని తెలంగాణ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## మీ ప్రజాపాలన కేవలం భూమాఫియా కోసమేనా..? రేవంత్‌ను నిలదీసిన ఆర్ఎస్పీ






సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. పేదల ఇండ్లను కూలగొడుతూ.. పెద్దోళ్ల భవనాలను వదిలేస్తుందంటూ ఆయన మండిపడ్డారు.

హైడ్రాతో చెరువులను కాపాడతానని హైడ్రామా చేసి పేదోళ్ల గూడును కూల్చివేసి, ధనవంతులను(తిరుపతిరెడ్డితో సహా) కాపాడుతున్న రేవంత్ రెడ్డి గారు.. బండ్లగూడ జాగీరు మున్సిపాలిటీలో ఎంతో చరిత్ర ఉన్న పీరం చెరువు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నది. నేను గతంలో కూడా అధికారులకు ఫిర్యాదు చేశాను. అయినా చెరువులో నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

వీళ్లు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టింర్రనేనా మీరు మీ హైడ్రా అధికారులు చూసిచూడనట్టున్నారు! మీ ప్రజా పాలన కేవలం భూమాఫియా కోసమేనా? అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

## నారింజ పండ్లను తిన్న తరువాత వాటి తొక్కలను పడేయకండి..

అనేక లాభాలను పొందవచ్చు.. నారింజ పండ్లను తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. నారింజ పండ్లను కొందరు నేరుగా తింటే, కొందరు జ్యూస్‌లా తయారు చేసి తీసుకుంటారు.

నారింజ పండ్లను తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. నారింజ పండ్లను కొందరు నేరుగా తింటే, కొందరు జ్యూస్‌లా తయారు చేసి తీసుకుంటారు. అయితే నారింజ పండ్లు మాత్రమే కాదు వాటి తొక్కలు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. నారింజ పండు తొక్కలతో టీ తయారు చేసి తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నారింజ పండ్లను తిన్న వెంటనే తొక్కను పడేస్తారు. కానీ ఆ తొక్కలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుక ఇకపై నారింజ పండ్లను తింటే తొక్కను మాత్రం పడేయకండి.నారింజ పండు తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, లైమోనీన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ సంబంధ వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండు తొక్కలతో తయారు చేసిన టీని తాగితే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గి కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో చర్మ కణాలు పునరుత్తేజం చెందుతాయి. ఫలితంగా యవ్వనంగా కనిపిస్తారు. కాంతివంతంగా చర్మం మారుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. నారింజ పండు తొక్కలను పేస్ట్‌లా చేసి పలు రకాల ఫేస్ ప్యాక్‌లలోనూ ఉపయోగించవచ్చు. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.నారింజ పండు తొక్కల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అజీర్తిని తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ తొక్కల్లో ఉండే విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం సీజనల్ వ్యాధులపై పోరాటం చేస్తుంది. దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి తగ్గిపోతాయి. ఇన్‌ఫెక్షన్లు, ఇతర రోగాల నుంచి బయట పడవచ్చు. నారింజ పండు తొక్కల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. దీంతో రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీని వల్ల హృదయ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు.నారింజ పండు తొక్కలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అలాగే బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. నారింజ పండు తొక్కలతో తయారు చేసే టీని సేవిస్తుంటే శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపులు సైతం తగ్గిపోతాయి. నారింజ పండు తొక్కల టీ తాగితే ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. శ్వాసమార్గాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా ఆడుతుంది. రాత్రి పూట ఈ టీని సేవిస్తుంటే గురక సమస్య నుంచి విముక్తి కలుగుతుంది. ఈ తొక్కలతో తయారు చేసిన టీని రోజూ తాగుతుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వు కరిగిపోతుంది. ఇలా ఈ తొక్కలతో మనం అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!





మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్‌ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్‌గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది.

దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు.మొదట్లో సంస్థ సేవలు ఆన్‌లైన్‌లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్‌ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే.

ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్‌లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.గురుగ్రామ్‌లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్‌ను ఫేస్‌బుక్‌లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది.దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్‌ప్రెస్, ఎంగేజ్, ఎక్స్‌ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్‌లు, ఫిట్‌నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్‌కు చెందిన 70 ఏండ్ల పరమ్‌జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.

# ఈ రహదారి ప్రపంచపు ఎనిమిదో వింత'



తెల్లటి కొండల నడుమ మలుపులు తిరుగుతూ పోతున్న 1300 కిలోమీటర్ల పొడవున్న కారకోరం రహదారి... కేవలం రవాణాకు మాత్రమే కాదు. సాహసాలు చేయాలనుకునే వారికి, ప్రకృతిలోకి పరుగులు తీయాలనుకునే వాళ్లకు స్వాగతం పలుకుతోంది.పర్వతాల మీదుగా వచ్చే చల్లటి గాలి కారు విండోలో నుంచి దూసుకొచ్చి మొహాన్ని తాకుతోంది.పర్వతాల సమూహం మధ్య నుంచి కారు వెళుతోంది. నడి వేసవిలోనూ భూమికి 7వేల మీటర్ల ఎత్తులో ఉన్న కొండ అంచుల మీద మంచు దట్టంగా అల్లుకుంది.హిమానీనదాల నుంచి వస్తున్న నీరు నదిలోని జలచరాలకు కొత్త శక్తిని అందిస్తోంది. పాకిస్తాన్‌లో అత్యంత ఎత్తైన హుంజా లోయకు షాంగ్రిలా అని బ్రిటిష్ నవలా రచయిత జేమ్స్ హిల్టన్ మంచి పేరే పెట్టారు.



నేను కారకోరం హైవే మీదుగా ప్రయాణిస్తున్నాను. ప్రపంచంలోని అద్భుతమైన రాతి ఫలకాల మధ్య నుంచి వెళుతుందీ రహదారి. దీన్ని ప్రపంచ ఎనిమిదో వింతగా భావిస్తుంటారు. ఈ రోడ్‌మీద ప్రయాణించాలనేది చాలా మంది కల.ఇది ఒకప్పుడు సిల్క్‌రోడ్డులో బాగం. ఈ మార్గానికి శతాబ్ధాల క్రితమే పూర్వీకులు పునాదులు వేశారు.అయితే 1978 వరకూ అంతగా అస్థిత్వంలో లేదు. 1978లో 24వేల మంది పాకిస్తానీ, చైనా కార్మికులు 20 ఏళ్ల పాటు ఈ మార్గాన్ని నిర్మించారు. అప్పటి నుంచి వాహనాల రాకపోకల కోసం అధికారికంగా ప్రారంభించారు. దీంతో ఈ మారుమూల ప్రాంతంలో వాణిజ్యం, పర్యటకం, ప్రయాణాలు పెరిగాయి.1300 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారి పాకిస్తాన్ రాజధాని ఇస్లామబాద్ సమీపంలో ఉన్న చిన్న పట్టణం హసన్ అబ్దల్ నుంచి కుంజేరబ్ మీదుగా చైనాలోని షిన్జియాంగ్ ప్రాంతంలో ఉన్న కష్గర్ వరకూ వెళుతుంది. ఒక దేశం నుంచి మరో దేశంలోకి అది కూడా సముద్ర మట్టానికి 4700 మీటర్ల ఎత్తులో నిర్మించిన అతి పెద్ద రహదారి ఇది. ఈ మార్గంలో 194వ కిలోమీటర్ వద్ద హంజా లోయలోకి వెళ్లేందుకు ఈ హైవే దిగి పక్కనున్న మరో రోడ్డులోకి వెళ్లాలి. లోయ చుట్టూ ఉన్న కొండలనే కారకోరం పర్వత శ్రేణిగా పిలుస్తారు. వీటి వల్లనే ఈ రహదారికి ఆ పేరు వచ్చింది. హిమానీ నదాల నుంచి వచ్చే స్వచ్ఛమైనజలాలు, ఆ నీటిని నింపుకున్న సరస్సులు, చుట్టూ మంచు అల్లుకున్న శిఖరాల మధ్య ఉన్న ఈ ప్రాంతం అసాధారణ ప్రకృతి రమణీయతతో మన ప్రయాణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. ప్రయాణం ముందుకు సాగే కొద్దీ లోయలోని ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు ఈ ప్రాంతాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి.

షిన్జియాంగ్- అఫ్ఘనిస్తాన్‌లోని వఖాన్ కారిడార్ మధ్య గిల్గిత్ బాల్టిస్తాన్ ప్రాంతంలో పొదలా అల్లుకుపోయినట్లు కనిపించే హంజావ్యాలీ భౌగోళిక కారణాల వల్ల 20వ శతాబ్ధం వరకూ ప్రపంచానికి దూరంగా ఉంది. మొదట్లో బురుషో, వాఖి తెగలకు ఆవాసంగా ఉన్న ఈ ప్రాంతానికే ప్రత్యేకమైన భాష, సంగీతం, సంస్కృతి, సంప్రదాయం ఉన్నాయి. అవి ఇక్కడే తప్ప పాకిస్తాన్ కానీ, ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ కనిపించవు.కారకోరం హైవే ప్రారంభించిన తర్వాత ఈ ప్రాంతం మీద ప్రతికూల ప్రభావం మొదలై, ఇక్కడి పర్యావరణాన్ని ధ్వంసం చేసింది. అంతే కాకుండా ఇక్కడున్న తెగల్లో నుంచి అనేకమంది తమ సంప్రదాయ జీవితాన్ని వదిలేసి కొత్తరకమైన వాటిని అలవాటు చేసుకున్నారు. వసంత కాలానికి స్వాగతం పలుకుతూ స్థానికులు కొన్ని రోజుల పాటు చేసుకునే గియానీ పండగలో బాగంగా సంప్రదాయబద్దమైన దుస్తులు ధరించడం తగ్గిపోయింది.

అయినప్పటికీ కొంతమంది మాత్రం హంజావ్యాలీ సంప్రదాయాన్ని కాపాడేందుకు గట్టిగా కృషి చేస్తున్నారు.విజయనగర సామ్రాజ్యం: దక్షిణ భారతంలో చిట్టచివరి హిందూ సామ్రాజ్యం ఎలా పతనమైంది? తళ్లికోట యుద్ధంలో నలుగురు సుల్తానులు ఏకమై ఎలా ఓడించారు

నా ప్రయాణంలో మొదటి మజిలీ అల్టిట్ గ్రామం. ఈ ఊరిలో 11 వందల ఏళ్ల పైబడిన చరిత్ర ఉన్న కోట నాటి సంస్కృతిని చాటి చెబుతూ సగర్వంగా నిలబడి ఉంది. ఇక్కడున్న ఓ కెఫేలో సంగీత కళాకారుడు ముజిబ్ రుజిక్‌ను కలిశాను. కారకోరం పర్వత శ్రేణిలో 7788 మీటర్ల ఎత్తున్న రకపోషి, 7266 మీటర్ల ఎత్తున్న డిరన్.. మంచు కప్పుకున్న ఈ శిఖరాల మధ్య కెఫే ఉంది. కెఫేకు కొంచెం దూరంలో లెయిఫ్ లార్సన్ మ్యూజిక్ సెంటర్ ఉంది. హంజా వ్యాలీలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయ సంగీతాన్ని తర్వాతి తరానికి నేర్పిస్తోంది.మేము సంగీతం మీద ఆధారపడ్డాం, ఎందుకంటే జీవితంలోని ప్రతీ అంశంలోనూ సంగీతం ముడిపడి ఉంది. మీరు వ్యవసాయం చేస్తున్నా లేక గోధుమ పంట కోస్తున్నా మేము సంప్రదాయ పాటలు పాడుతూ ఆ పని చేస్తామని రుజిక్ చెప్పారు. అయితే ఈ తరం వాళ్లకు వాటి గురించి తెలియడం లేదని సంగీతం నేర్పించడంమొదలు పెట్టిన తర్వాత వాళ్లిప్పుడు తమ సంస్కృతి ఎంత ముఖ్యమో తెలుసుకుంటున్నారని ఆయన నాతో అన్నారు.

ఈ మ్యూజిక్ సెంటర్‌ను 2016లో ప్రారంభించారు. అయితే జియా అల్ కరీమ్ పిల్లలకు సంగీతం నేర్పడం మొదలు పెట్టాకనే ఇది పని చేయడం మొదలైందని రుజిక్ వివరించారు. జానపద సంగీతాన్ని హాబీగా ఎంజాయ్ చేస్తున్న అల్టిట్ గ్రామంలో ఇక్కడే పుట్టి పెరిగిన ఉల్ కరీమ్ సంగీతంలో డిగ్రీ సాధించడంతో పాటు అనేక రకాల సంగీత వాద్య పరికరాలను వాయించడంలో నైపుణ్యం సంపాదించారు.

ఇక్కడ ఈ ఘనత సాధించింది ఆయనొక్కరే. 2022లో ఓ మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించే వరకు వందమందికిపైగా విద్యార్థులకు ఆయన సంగీతం నేర్పించారు.విద్యార్థులు సంగీతం నేర్చుకునే గదిలోకి రుజిక్ నన్ను తీసుకెళ్లారు. అదొక ఇల్లులాగే ఉంది. ఆ గదిలో నాలుగు గోడలకు దుషెక్ అని పిలిచే దిండు గలీబులు, దిరోస్ అని పిలిచే దిండ్లు వారగా వేసి ఉన్నాయి. అక్కడ దాదాపు 12 మంది విద్యార్థులు ఉన్నారు. పాకిస్తాన్ జాతీయ అతివాద దేశమైనా హంజా లోయలో ఉదారవాదం, స్వేచ్ఛ ఎక్కువ. ఇస్లాం ఆధిపత్యం ఎక్కువగా ఉన్నా.. ఇస్లాంలోని ఆధునిక తరం సహనం, మహిళల హక్కుల్ని ప్రోత్సహిస్తోంది. ఆడపిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవచ్చు, చదువుకోవచ్చు, మహిళలు చాలా మంది యూనివర్సిటీలకు వెళ్లి చదువుకుంటున్నారు. లింగ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో అందరికీ అవకాశాలు కల్పించడం అభినందించాల్సిన అంశం. సంగీతం నేర్చుకునేందుకు గదిలో కూర్చున్న వారిలో రుబాబ్ అని పిలిచే వీణ లాంటి వాయిద్యాన్ని పట్టుకున్న బాలికలు కూడా ఉన్నారు.



ముగ్గురు విద్యార్థులు "హరీప్" మ్యూజిక్ గురించి వివరించే క్రమంలో( హంజా ట్యూన్స్‌ని పిలిచే స్థానిక సంప్రదాయ పదం). పొడవాటి, సన్నటి వీణ లాంటి పరికరాన్ని వాయిస్తున్నారు. దానికి సపోర్టివ్‌గా ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో గీతలతో ఉండి డడాంగ్ అని పిలిచే పెద్ద డ్రమ్ము కూడా ఉంది. హంజా లోయలో ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న ఆ జానపద ధ్వనులు గాలినంతా ఆవరించి నన్ను మైమరిపించాయి. మరో లోకానికి తీసుకెళ్లాయి. మాటల్లో వివరించలేని అనుభూతిని మిగిల్చాయి.పాత అల్టిట్‌లో రాళ్లు పరిచి ఉన్న బాట మీదుగా మళ్లీ కారకోరం హైవే మీదకు వచ్చాను. అక్కడ నుంచి స్థానికంగా గొజాల్ అని పిలిచే అప్పర్ హంజాలోకి అడుగు పెట్టాను.సెంట్రల్ హంజాలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలే పాటిస్తున్నప్పటికీ గొజాలీలు వాఖి భాష ఎక్కువగా మాట్లాడుతున్నారు. వీరు వందల ఏళ్ల క్రితం పక్కనే ఉన్న వఖాన్ కారిడార్ నుంచి ఇక్కడకు వలస వచ్చి ఉండవచ్చు. రహదారి ప్రారంభించకముందు హంజాలోని ఈ రెండు ప్రాంతాల్లో ఒక దాని నుంచి మరొక దానికి చేరుకోవడానికి రోజులు పట్టేది. అయితే ఇప్పుడు గంటలోపే చేరుకోవచ్చు. ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టగానే దట్టమైన నీలి రంగులో ఉన్న అట్టాబాద్ సరస్సు నాకు స్వాగతం పలికింది.అట్టాబాద్ సరస్సు సహజంగా ఏర్పడింది కాదు. దాని వెనుక ఓ విషాదం ఉంది. ఈ సరస్సు ప్రకతి శోభతో కళకళలాడుతోంది. 2010 జనవరి 4న పెద్ద కొండ చరియ విరిగిపడటంతో కొన్ని రాళ్లు హంజా నది ప్రవాహానికి అడ్డుగా పడిపోయాయి. అది అట్టాబాద్ సరస్సుని సృష్టించింది. ఇప్పుడా సరస్సు చుట్టూ ఖరీదైన హెూటళ్లు ఏర్పడ్డాయి. కొండచరియలతో ధ్వంసమైన గ్రామం పేరే సరస్సుకు పెట్టారు. ఇప్పుడా గ్రామం హంజా లోయ ఆధునికతకు, మార్పుకు పోస్టర్ బాయ్‌లా కనిపిస్తోంది. కారకోరం హైవే చైనా- పాకిస్తాన్ ఫ్రెండ్‌షిప్ టన్నెల్స్ పేరుతో ఐదు సొరంగ మార్గాలను 2015లో నిర్మించారు. అవి ఈ మారుమూల ప్రాంతంలో కాకుండా... ఏదో ఒక అత్యాధునిక నగరంలో నిర్మించిన వాటిలా ఉన్నాయి. రోడ్డు విడిచి కొన్ని కిలోమీటర్లు వెళ్లిన తర్వాత నాకు బాజ్‌లాంజ్ కెఫే కనిపించింది. స్థానిక మహిళలే ప్రారంభించి, నిర్వహిస్తూ, స్థానిక వంటకాలు వడ్డిస్తున్న ఇలాంటి రెస్టాంట్ కోసమే నేను వెదుకుతున్నాను. పాకిస్తానీ వంటకాల్లో మసాలా ఘాటు ఎక్కువగా ఉంటుంది. అయితే హంజా వంటకాల్లో మాత్రం అది పుదీనా వాసనను దాటి బయటకు రాదు. పైగా చాలా రుచికరంగా ఉంటుంది. కొన్ని వంటల్లో ఆలివ్ నూనె జడల బర్రె మాంసం ఉంటాయి. నేను మూల్ ( పాలతో చేసిన చీజ్, చక్కెర, యాపిల్ వెనిగర్‌తో చేసిన వంటకం), గిల్మండి( పల్చటి రొట్టె ముక్కల మధ్య వెన్న, కొన్ని గింజలు పెట్టి చేసే శాండ్ విచ్ లాంటిది) కోసం ఆర్డర్ చేశాను.

"సంప్రదాయ వంటలు దాదాపు అంతరించే దశలో ఉన్నాయి. ఎందుకంటే మా పిల్లలు ఈ వంటలను ఇష్టపడటం లేదు. వాటినెవరూ చెయ్యడం లేదు. దాంతో మేము వాటిని వండటం మొదలు పెట్టాము. మాతో మరి కొంతమంది మహిళలు కలిశారు. సంప్రదాయ వంటకాలను రుచి చూడటానికి స్థానికులు బాగానే వస్తున్నారు" అని సుల్తానా నాతో చెప్పారు.

ఈ ప్రాంతంలో ప్రాచీనమైన అడవి పువ్వు బాజ్‌లంజ్ పేరు మీద స్థాపించిన ఈ రస్టాంట్‌లో ఇదే పేరుతో తయారు చేసిన టీ కూడా తాగాను.గొజల్‌లో ప్రత్యేకించి గుల్మిట్‌లో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎక్కువని నాకు అప్పుడే తెలిసింది. పాకిస్తాన్‌లో కార్మికశక్తిలో మహిళల వాటా 20 శాతం మాత్రమే. ఇది ప్రపంచంలనే అతి తక్కువ. అయితే హంజావ్యాలీలో మాత్రం మహిళలు రెస్టాంట్లు, షాపులు నిర్వహించడమే కాకుండా కార్పెంటర్లుగా కూడా పని చేస్తున్నారు. సుల్తానా, బేగం రెస్టాంట్‌కు కొంచెం దూరంలో చర్చ్ ముందు వైపున పైబాగంలో కనిపించే కోన్ లాంటి లాంటి నిర్మాణం మహిళా సాధికారతకు మరో ఉదాహరణ. 400 ఏళ్ల నాటి ఇంట్లో కోర్గాహ్ అనే కార్పెట్ ఫ్యాక్టరీని మహిళలే నడుపుతున్నారు.

నేను ఆ ఇంట్లోకి అడుగు పెట్టగానే ఐదుగురు మహిళలు విశాలమైన గదిలో కూర్చుని పని చేస్తున్నారు. వారి చుట్టూ అల్లిన రగ్గులు గోడకు వేలాడ దీసి ఉన్నాయి. వాళ్లు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న సమయంలో తీసిన ఫోటోలు కూడా గోడకు వేలాడుతున్నాయి."మేము 1998లో మొదలు పెట్టాం, అప్పట్లో కారకోరం ప్రాంత అభివృద్ధి సంస్థ 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిందని షమినా బానో నాతో చెప్పారు. ఈ గ్రామంలోనే పుట్టి పెరిగిన ఆమె కోర్గాహ్‌ను నడిపిస్తున్నారు. గుల్మిట్‌లో, మొత్తంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలోనే రగ్గుల తయారీలో శిక్షణ తీసుకున్న తొలి మహిళ ఆమె. వందల మందితో కలిసి పని చేశారు. కారకోరం హైవే మీద ప్రస్తుతం ఈ రగ్గుల ఫ్యాక్టరీ సుప్రసిద్ధ పర్యటక ప్రాంతం. అంటే దీనర్థం అంతరించిపోతున్న రగ్గులు, కార్పెట్ల అల్లకాన్ని కాపాడటంతో పాటు ఈ మహిళలు తమ కుటుంబాల పోషణ బాధ్యతంతా తమ భుజాల మీద మోస్తున్నారు.సంప్రదాయ రగ్గులను వాఖి భాషలో షర్మా లేదా ప్లాస్ అని పిలుస్తారు. వీటిని జడల బర్రె లేదా మేక వెంట్రుకలతో తయారు చేస్తారు. ఇవి వందల ఏళ్లుగా మా సంస్కృతిలో భాగం. మేము శిక్షణ తీసుకోవడానికి ముందే ఉన్నాయని బానో చెప్పారు. పర్వత ప్రాంతాల్లో పెరిగే ఐబెక్స్ అనే మేకను పోలిన డిజైన్‌తో ఆమె ఓ రగ్గును తయారు చేస్తున్నారు.ఒక గంట తర్వాత సెంట్రల్ హంజాకు వెళ్లేందుకు బయల్దేరాను. పస్సు కోన్స్ ఇల్లు క్రమేపీ నా కంటి చూపు నుంచి దూరమైంది. వంపులు తిరిగిన రోడ్డు పొడవునా ఆవులు, మేకలు కనిపిస్తూనే ఉన్నాయి. కొంతమంది పెద్దవాళ్లు తమ వీపుపై ఉన్న చెక్క అరల్లో గడ్డి మోపుల్ని మోసుకెళుతున్నారు. ఆధునికత సృష్టిస్తున్న అలజడికి దూరంగా హంజా వ్యాలీ ప్రజల సంప్రదాయ జీవితంలో మరో కోణం ఇది.నిర్మాణపరంగా అద్భుతంగా ఉండే కారకోరం హైవే హంజా వ్యాలీ ప్రజలు లేకపోతే కళా విహీనంగా కనిపిస్తుంది. అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాలలో నుంచి తిరిగి వెళుతున్నప్పుడు రుజిక్ చెప్పిన ఓ మాట గుర్తుకొచ్చింది. మేము మా సంస్కృతిని 60 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల నుంచి రక్షించుకుంటూ వస్తున్నాం.... అదే ఆ మాట.అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాల గుండా తిరిగి వెళుతున్నప్పుడు అనేక మంది సంస్కృతి పరిరక్షకుల గురించి ఆలోచించాను. హంజా వ్యాలీలో వాళ్లను నేను కలుసుకున్నాను. సంగీత కళాకారుల నుంచి స్థానిక వంటవాళ్లు, కళాకారులు ఇలా ఎంతో మంది. భవిష్యత్‌లో ఇక్కడికొచ్చే పర్యటకులు కూడా ఈ కారకోరం హైవేను ప్రత్యేకంగా మారుస్తున్న వాళ్లను కలిసి, వారి అనుభవాలను పంచుకుంటారనే ఆశతో ఉన్నాను.ఈ విశాలమైన రహదారి ప్రపంచంలోని అనేక హైవేలలో ప్రముఖమైనది. వాహనాల్లో వెళ్లే వారికి సాహసాలు చేసే ప్రయాణికులకు మంచి జ్ఞాపకాల్ని అందిస్తుంది.

# మనవడు చెప్పిన కిటుకు



'గృహప్రవేశానికి రేపు తాతగారింటికి వెళ్తున్నావు. మామయ్య సాయంత్రం వస్తానని చెప్పాడు. పాఠశాలలో రెండు రోజుల సెలవు అడుగు' తల్లి చెప్పగానే పన్నెండేళ్ళ ప్రశాంత్ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. గబగబా పాఠశాలకు బయలుదేరాడు. పాఠశాలకు చేరినప్పటి నుండి పల్లె ప్రయాణం గురించి మిత్రులతో చర్చించడం మొదలు పెట్టాడు. పల్లె అందాలు, పల్లె బంధుత్వాల గురించి వివరించాడు. మిత్రులు కూడా ఆసక్తిగా వినసాగారు. ప్రధానోపాధ్యాయుడితో సెలవు మంజూరు చేయించుకున్నాడు. ఇంటికి వెళ్ళటంతోనే మామయ్య కనిపించేసరికి ప్రశాంత్‌లో మరీ జోష్ పెరిగింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి మామయ్య చేతుల మధ్య ఒదిగిపోయాడు. భోజనాలు పూర్తయ్యాయి. మామయ్య పక్కన చేరిన ప్రశాంత్ కబుర్లు చెబుతూనే నిద్రలోకి జారుకున్నాడు. పక్షుల అరుపులతో మేల్కొన్నాడు ప్రశాంత్. అప్పటికే మామయ్య స్నానం చేసివచ్చాడు. ప్రశాంత్ మామయ్యతోపాటు ఫస్ట్ బస్సు ఎక్కేసాడు.

రెండు గంటల ప్రయాణం తరువాత ఇద్దరూ పల్లె చేరుకున్నారు. ప్రశాంత్‌కి అందరూ పలకరింపుల స్వాగతం పలికారు. తరువాత మేడపైకి వెళ్ళాడు. చుట్టూ పొలాలు, పచ్చని పైరు చూడముచ్చటగా కనిపించింది. మనస్సుకు తెలియని ఆనందం కలిగింది. పల్లె ఎంత బాగుంది! అనుకున్నాడు. ఇంతలో పాము, పాము అంటూ గోల వినిపించింది. ఆతృతతో కిందకు దిగిన ప్రశాంత్ అటువైపు వెళ్ళాడు. ఒకతను కర్రతో పామును చంపడానికి వచ్చాడు. ప్రశాంత్ తాతగారు అడ్డుకున్నారు. శుభమా అని గృహ ప్రవేశం చేస్తున్నాం. పాముని చంపొద్దు వారించాడు. అలాగైతే ఎలా? ఇది విషజంతువు. ఇప్పుడు దారి మళ్లించినా ఏదో ఒక రోజు ప్రమాదమే చెప్పాడు కర్ర తెచ్చిన వ్యక్తి. అవి మన నివాసాలపై పడితే మనం ఊరుకోవాలా? వెనుక నుంచి మరో మనిషి వకాల్తా పుచ్చుకుని మాట్లాడాడు. ప్రశాంత్ కల్పించుకుని అవి మన నివాసాల దగ్గరకు రాలేదు. మనమే వాటి నివాసాల దగ్గర ఇల్లు కట్టుకున్నాం. పొలాలన్నీ విషపూరితం చేశాం. అందుకే ఇలా వస్తున్నాయి చెప్పాడు ప్రశాంత్. ఇలా పాములు ఇళ్ళల్లోకి రాకుండా ఉండాలంటే నా దగ్గర ఓ కిటుకు ఉంది ఊరించినట్టు అన్నాడు ప్రశాంత్‌అందరూ ఏమిటి? అంటూ ముక్తకంఠంతో అడిగారు. సాయంత్రం చెబుతాను అన్నాడు ప్రశాంత్. గృహ ప్రవేశం పూజలు పూర్తయ్యాయి, మరో పక్క భోజనాలు పూర్తయ్యాయి. ఓ పట్నం పిల్లోడా! కిటుకంటూ ఊరించావు, చెప్పకుండా తిరుగుతున్నావు అని అక్కడకొచ్చిన పెద్దలు అడిగారు. మీరందరూ ఆచరిస్తానని మాట ఇస్తే చెబుతాను షరతు పెట్టాడు ప్రశాంత్. నువ్వు చెప్పేది ఆచరించాక ఫలితం రాకపోతే గడుసుగా అడిగాడు అందులో ఒకరు. మీరంతా రైతులు. అందరి ఆకలి తీర్చే నిస్వార్థ పరులు. సంకల్పబలంతో దేనినైనా సాధించగలరు అంటూ ఆచరించవలసిన విధానాన్ని చెప్పాడు ప్రశాంత్. ఇంతేనా... అంటూ తేలిగ్గా అనేశారు పెద్దలు. ఇది చిత్తశుద్ధితో ఆచరించండి. సంవత్సరం పోయాక నేను ఇక్కడకు వస్తాను. పాముల బెడద తగ్గిందని మీరే చెబుతారు. నమ్మకంగా చెప్పాడు ప్రశాంత్. అలాగే అన్నారు. ఆరు మాసాలు గడిచాక తాతగారి నుండి ఓ ఉత్తరం వచ్చింది. ప్రియమైన మనవడికి, ఆశీస్సులు. నువ్వు పాముల నిరోధానికి వేసిన మంత్రం ఫలించింది. ఇప్పుడు ఇళ్ళల్లోకి వచ్చే పాముల బెడద తగ్గింది. నీ రాక గురించి గ్రామ పెద్దలు ఎదురు చూస్తున్నారు.

# మతిమరపు తాబేలు

ఒక తాబేలు ఆయాసంతో నడుస్తోంది. దారిలో దానికి నక్క కనిపించింది. 'ఏంటి మిత్రమా! ఎక్కడికి వెళుతున్నావు ?' అని అడిగింది నక్క.
'నా పిల్లల్ని చూసుకోవడానికి వెళుతున్నాను' అంది తాబేలు. 'నీకు పిల్లలు ఎక్కడున్నారూ? మతిమరపుకానీ రాలేదు కదా?!' ఆశ్చర్యపోయింది నక్క.
'నిజమే! నాకు ఇంతవరకూ పిల్లలు లేరు. కానీ చెరువుగట్టు మీద ఇసుక లోపల నేను గుడ్లు పెట్టాను. దాదాపు రెండు నెలల పది రోజులు అయ్యింది. అవి ఇప్పుడు పిల్లలు అవుతాయి' అంది తాబేలు.
'అవునా! కానీ నేనెప్పుడూ చెరువు ఒడ్డున గుడ్లు చూడనేలేదే..! అయినా ఇప్పటివరకూ ఉంటాయా?' అని ఆశ్చర్యపోయింది నక్క.
ఆ మాటకు తాబేలు 'నేను గుడ్లు పెట్టి, వాటిపై ఇసుక కప్పాను' అని చెప్పింది.
'అలాగా! అయితే నేనూ వస్తాను. నీ పిల్లల్ని చూస్తాను!' అంది నక్క.
తాబేలు, నక్క అలా నడుచుకుంటూ, నడుచుకుంటూ.. పోతూ ఉండగా దార్లో వాటికి కోతి కనిపించింది.
'నక్కబావా! మీరిద్దరూ ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగింది కోతి.
విషయం చెప్పింది తాబేలు.
'ఎప్పుడో గుడ్లు పెట్టావు. ఇప్పటి దాకా పొదిగాయో లేదో చూడలేదు.. అసలు పట్టించుకోలేదు.. అవి ఎప్పుడో కుళ్ళిపోయుంటాయి. నీకు ఇంత మతిమరపు అయితే ఎలా?' అంటూ వాటి వెంట చూడటానికి వెళ్ళింది కోతి.
ఆ మూడూ నడుచుకుంటూ చెరువు వైపు పోసాగాయి. కొద్ది దూరం పోయేసరికి వాటికి కుందేలు కనిపించింది.
'ఎక్కడికి వెళుతున్నారు?' అని అడిగింది కుందేలు. విషయం చెప్పింది తాబేలు.
'నీకున్నంత బద్ధకం, మతిమరపు ఎవరికీ ఉండదు. ఇన్నిరోజులు గుడ్లని మరిచిపోయి ఎలా ఉన్నావు. పైగా ఈ రోజే గుడ్ల నుంచి పిల్లలు పుడతాయని జోశ్యం చెపుతున్నావు. నీ మతిమరపుకు గుడ్లు ఎప్పుడో మురిగిపోయి ఉంటాయి' అంది కుందేలు.
అవి నాలుగూ నడుచుకుంటూ చెరువుకు చేరాయి. 'నువ్వు గుడ్లు ఎక్కడ పెట్టావో అదైనా గుర్తుందా?' ఎగతాళిగా అంది నక్క.
'అదిగో ! ఆ ఉత్తరం వైపు ఉన్న బండరాయి పక్కనే ఇసుకలో గుడ్లు పెట్టాను' అంది తాబేలు. అవి నాలుగు వేగంగా బండరాయి వద్దకు చేరాయి. తన పదునైన గోర్లతో ఇసుకను తవ్వింది తాబేలు. అప్పుడే గుడ్ల నుంచి విచ్చుకున్న బుజ్జి బుజ్జి తాబేలు పిల్లలు ఇసుకలో నుంచి బయటికి వచ్చాయి. బుజ్జి తాబేళ్లని చూసి ముచ్చటపడింది తల్లి తాబేలు. వాటిని ముద్దాడింది. అవి తల్లిని చూసి ఆనందపడ్డాయి. ఇదంతా గమనిస్తున్న నక్క, కోతి, కుందేలు ఆశ్చర్యపోయాయి.



తాబేలును అనవసరంగా ఏదేదో అన్నామని పశ్చాత్తాపం చెందాయి. తాబేలుకు మతిమరుపు లేదని, గుడ్లు ఎక్కడ పెట్టిందో కచ్చితంగా గుర్తుంచుకుందని.. పైగా అవి పొదిగే కచ్చితమైన సమయం తాబేలుకు తెలుసుననీ.. మనకే తన గురించి తెలియదని సిగ్గుపడ్డాయి.
అప్పుడు తాబేలు 'గుడ్లు మేము పొదగము. పొదిగేందుకు కావలసిన వెచ్చదనం, రక్షణ కోసం వాటిని ఇసుక లోపల దాచిపెడతాం. ఇక అవి పక్వదశకు రావడం మాకు మానసికంగా తెలుస్తుంది. అప్పుడే అవి పిల్లలై, బయటికి వస్తాయి' అంది తాబేలు.
శాస్త్రానికి అందని విషయమేదో తెలుసుకున్నామన్న భావన కలిగింది నక్క, కోతి, కుందేలుకు.
వెంటనే 'మిత్రమా! నువ్వు సృష్టిలో ఓ ప్రత్యేక జీవివి. నీకు మతిమరపు లేదు. మంచి అవగాహనతోనే ఉన్నావు. నీ గురించి మేమే పొరపాటు పడ్డాం. ఏమీ అనుకోకు' అన్నాయి.
'ఫర్వాలేదు. తెలియకే కదా మీరన్నది. సరే.. ఉంటాను' అని వాటి దగ్గర సెలవు తీసుకుని తాబేలు తన బుజ్జి పిల్లలతో చెరువులోకి వెళ్ళిపోయింది.

# సముద్రంలో రహస్యమందిరం

**విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని, తల్లితో కలిసి వెళ్తూ దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. యశస్కరుడనే రాజు కొలువులో చేరాడు. చేయని నేరానికి ద్వీపాంతర వాస శిక్షకు గురయ్యాడు.**
**విజయభాస్కరుణ్ని బందీగా తీసుకెళ్తున్న ఓడ.. శోభావతికి సమీపంలోని ద్వీపం వైపుగా ప్రయాణిస్తున్నది. రెండురోజుల ప్రయాణం ముగిసేసరికి.. అకస్మాత్తుగా సముద్ర తుఫాను చెలరేగింది. ఓడ మునిగిపోతుందేమోననే భయంతో అందులో ఉన్నవారంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు.**
**ఆ సమయంలో.. దూరంగా సముద్రం మధ్యనుంచి ఒక ఇనుప స్తంభం గాల్లోకి లేచి నిలబడింది.**
**"ఆ స్తంభాన్ని చూశారా? అది నరబలి కోరుతున్నది. ఓడతోపాటు మనల్నందరినీ తనలోనికి లాగిపారేస్తుంది. అలా జరిగేలోపుగా దానికి మనలో ఎవరైనా స్వచ్ఛందంగా బలి కాగలిగితే.. మిగిలినవారందరూ ప్రాణాలతో బయటపడవచ్చు. ఎవరినీ బలవంతంగా ఒప్పించకూడదు. తోసేయకూడదు. ఈ విషయాన్ని ఓడలో ఉన్న అందరికీ చెప్పండి" అన్నాడు సరంగు.**



"నేను ఎలాగూ శిక్షపడ్డవాణ్ని. ద్వీపంలో ఒంటరిగా చనిపోయే బదులు ఇప్పుడే మరణిస్తాను. నావల్ల మీరందరూ బతికితే అంతేచాలు" అని ముందుకొచ్చాడు విజయభాస్కరుడు. అంటూనే ఒక్క ఉదుటన ఎగిరి, సముద్రంలో దూకాడు. ఓడకంటే ముందుగా ఈదుకుంటూ ఆ ఇనుపస్తంభం వద్దకు చేరుకున్నాడు. అతడు పట్టుకోగానే ఆ స్తంభం.. ఎలాగైతే పైకి లేచిందో, అలాగే సముద్రంలోకి దిగబడి పోయింది. విజయభాస్కరుడు తన ప్రాణాలు పోయాయనే అనుకున్నాడు. కళ్లు తెరిచి చూసేసరికి.. ఎటుచూసినా రత్నమాణిక్యాలు, బంగారు తాపడాలతో అక్కడంతా దేదీప్యమానంగా ఉంది.
'ఓహో! నేను చనిపోయి స్వర్గానికి వచ్చాను కాబోలు' అనుకున్నాడు విజయభాస్కరుడు. అంతలో పెద్దపెద్ద కోరలతో, వికృతమైన ముఖం, పెద్దగుహలాంటి నోటితో ఒక భయంకరమైన రాక్షసి తానున్న వైపే రాసాగింది. 'అయితే ఇది స్వర్గం కాదు.. నరకం కాబోలు' అనుకున్నాడు విజయభాస్కరుడు. దాని కంటబడకుండా ఓ మూలగా దాక్కున్నాడు. ఆ రాక్షసి అక్కడంతా వెతికి కొన్ని వంటకాలను పెద్దపెద్ద పళ్లేల్లో నింపుకొని అక్కడినుంచి బయల్దేరింది. విజయభాస్కరుడు ఆ రాక్షసిని అనుసరించాడు. అక్కడినుంచి ఆ రాక్షసి వేరొక మందిరంలో ప్రవేశించింది. అక్కడ కొండంత ఎత్తులో ఈమెకంటే భయంకరమైన ఆకారంతో మరో రాక్షసి కూర్చుని ఉంది.
"ఏమే అయోముఖీ! ఇంతాలస్యం చేశావేం?! భోజనం సిద్ధం చేశావా?" అని అడిగింది.
"ఇదిగోనమ్మా!" అంటూ పళ్లేలు రెండూ ఆమె ముందు పెట్టింది అయోముఖి.
ఆ పెద్దరాక్షసి.. పళ్లేల కేసి ఒకసారి ఆకలిగా చూసి..
"నరమాంసం ఏది?! ఈవేళ సముద్రంమీదికి లోహస్తంభాన్ని విడిచిపెట్టలేదా?" అని అడిగింది.
"విడిచిపెట్టానమ్మా! కానీ నరమాంసం రాలేదు. ఇదిగో ఇవే వచ్చాయి" అని సమాధానం ఇచ్చింది అయోముఖి.
పెద్దరాక్షసి గుండెలు బాదుకుంది.
"ఏదో చేటుకాలం దాపురించింది. ఈ జ్వాలాముఖి ఆయుర్దాయం తీరిపోయినట్లుంది. నిండా మూడువేల ఏళ్లు కూడా దాటకుండానే నేను చావాలి కాబోలు" అన్నది ఆందోళనగా.
"ఏమిటమ్మా! ఎందుకీ అర్థం లేని ఆందోళన. మీలాంటి అసహాయ శూరురాలిని ఎవరేం చేయగలరు?!" అన్నది అయోముఖి ధైర్యం చెప్పే ఉద్దేశంతో. అతి ప్రయత్నంమీద ఆమెను ఊరుకోబెట్టి.. "ఎవడైనా లోహస్తంభానికి తగులుకుని వస్తేనే కదా.. ఈవేళ ఎవరూ రానేలేదమ్మా!" అన్నది అయోముఖి. "నువ్వు సరిగా చూశావా?" ఆత్రుతగా అడిగింది జ్వాలాముఖి. "చూశానమ్మా! ఎవరూ రాలేదు. ఇప్పటివరకు చేపలైనా, మనుషులైనా ప్రాణం పోయిన తరువాతనే కదా మన కూరల తట్టలో పడేది. ఇదంతా జరిగేది కాదు.. పెట్టేది కాదు. అసంభవమైన జాతకాన్ని రాసి, నిన్ను మయబ్రహ్మ చిరంజీవిని చేశాడు. మరేమీ భయపడకు. హాయిగా భోజనం చేయి" అన్నది అయోముఖి. ఆ మాటలు విని కొంత ధైర్యం తెచ్చుకుని, భోజనానికి ఉపక్రమించింది జ్వాలాముఖి. తింటున్నంతసేపూ తానెంతమంది మానవులను ఎన్నెన్నిరకాలుగా విరుచుకు తిన్నదో కథలు కథలుగా చెప్పసాగింది. అదంతా వింటున్న విజయభాస్కరుడు.. 'ఇంత హింసకు పాల్పడిన రాక్షసి కూడా తన ప్రాణాల మీదికి వస్తున్నదంటే ఎంత చిత్రంగా ఏడ్చింది?!' అని మనసులో అనుకున్నాడు. "ఇంతకూ మా హేమప్రభ ఏం చేస్తున్నదే?!" అడిగింది.. బ్రేవ్ మంటూ తేన్చి, మూతి తుడుచుకుంటూ జ్వాలాముఖి.
"చెలికత్తెతో కలిసి బొమ్మల పెళ్లి చేస్తున్నది. పిల్లలు చక్కగా ఆడుకుంటున్నారు" చెప్పింది అయోముఖి. సంతోషం కొద్దీ జ్వాలాముఖి మందహాసం చేసింది. ఆ చప్పుడు భరించలేక విజయభాస్కరుడు చెవులు మూసుకున్నాడు. కొద్దిసేపటికి అయోముఖి అక్కడినుంచి వెళ్లిపోయింది. జ్వాలాముఖి నిద్రకు ఉపక్రమించింది. విజయభాస్కరుడు మెల్లిగా ఆమె మంచం వద్దకు వెళ్లి, ఒరనుంచి సర్రున కత్తిని లాగాడు. జ్వాలాముఖిని తట్టి లేపాడు. నిద్రమత్తులో కళ్లు సరిగ్గా తెరవకుండానే విజయభాస్కరుణ్ని గమనించి.. "ఎవడవురా నువ్వు?" అని హుంకరించింది రాక్షసి.
మరొక్క క్షణంకూడా ఆలస్యం చేయకుండా, దాని తలకాయను ఆనపకాయ తరిగినట్లు తరిగేశాడు భాస్కరుడు. కొండంత దేహం కలిగిన ఆ రాకాసి కించిత్తు శబ్దం చేయకుండా కన్ను మూసింది. ఆ తరువాత అయోముఖి వద్దకు వెళ్లి, ఆమె చేత కూడా పరలోకయాత్ర చేయించాడు.
లోకకంటకులైన రాక్షసులను చంపాననే తృప్తి కలిగింది కానీ, అక్కడినుంచి బయటికి ఎలా వెళ్లాలో తెలియలేదు. ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని ఆ మందిరంలోనే తిరగసాగాడు. సముద్రం మధ్యలోని ఆ రహస్యమందిరానికి అనుబంధంగా అనేక భవంతులు, ఉద్యానవనాలు ఉన్నాయి.
ఒకచోట బొమ్మల పెళ్లిళ్లు చేస్తున్న హేమప్రభ కనిపించింది. అతిలోక సౌందర్యవతి అయిన ఆమెను చాలాసేపు కన్నార్పకుండా చూడసాగాడు విజయభాస్కరుడు. "అమ్మా గౌరీదేవీ! ఈవేళ నీ పెళ్లి చేసినందుకు మా చెలికి త్వరలోనే మంచి పెళ్లికొడుకు దొరికేలా చూడు" అన్నది హేమప్రభ సఖురాలు. ఆ మాటలతో సిగ్గు ముంచుకువచ్చి, చిరుకోపంగా మారగా.. "పోవే పిచ్చిమాటలూ నువ్వూనూ!" అంటూ ఆమెను మెల్లగా తట్టింది హేమప్రభ.
ఉద్యానంలో విహరిస్తుండగా వారి చూపులు విజయభాస్కరునిపై పడ్డాయి. తొలిచూపులోనే అతణ్ని తన మనోహరునిగా ఎంచుకుంది హేమప్రభ. ఆమె చెలికత్తె చొరవ తీసుకుని రాయబారం నడిపింది. విజయభాస్కరుడు స్వయంగా విక్రమార్కుని మనుమడని తెలుసుకుని ఎంతో సంతోషించింది.
"రాకుమారా! ఈమె విద్యాధర చక్రవర్తి విశ్వావసుని మనుమరాలు. దేవవ్రతుని కూతురు. ఈమె తల్లి రాక్షసి అయినా, ఈమెలో ఆ లక్షణాలు లేవు. నీకు తగినది" అన్నది చెలికత్తె.
హేమప్రభకు విజయభాస్కరునికి అప్పుడే గాంధర్వ వివాహం జరిగింది. దంపతులిద్దరూ ఆ రాత్రి అమరసుఖాలలో తేలారు. తెల్లవారుతూనే హేమప్రభ సఖురాలు గది తలుపులు దబదబా బాదింది.
"మీ అమ్మమ్మను, అయోముఖిని ఎవరో చంపేశారు" అని దుర్వార్త వినిపించింది.
హేమప్రభ దుఃఖిస్తూ అమ్మమ్మను చూడబోయింది. విజయభాస్కరుడు ఆమెను అనుసరించాడు.
"ఈమె లోకకంటకురాలు. చెప్పలేనంత హింసకు పాల్పడింది. అందుకని నేనే చంపాను" అని చెప్పాడు విజయభాస్కరుడు.
హేమప్రభ కళ్లు తుడుచుకుని..
"దీనికి ఇలాంటి చావు రావడం సమంజసమే! కానీ ఎంతైనా అమ్మమ్మ కదా అందువల్ల వద్దనుకున్నా దుఃఖం ఆగడంలేదు" అన్నది. ఆ తరువాత రాక్షస స్త్రీలిద్దరినీ ఖననం చేశారు.
చెలికత్తె తప్ప మరో నరమానవుడు లేని ఏకాంత లోకంలో కొత్తదంపతులు కొంతకాలం హాయిగా సుఖించారు. ఒకనాడు విజయభాస్కరుడు తన తల్లిని కలుసుకుని, త్వరలోనే తిరిగి వస్తానని.. వెళ్లడానికి మార్గం చూపమని కోరాడు.

"నిన్ను చూడకుండా ఒక్కక్షణమైనా నిలువలేను" అంటూ చాలాసార్లు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది హేమప్రభ.
చివరికి.. "ఒక్కవారం రోజులు సమయం ఇస్తున్నాను. ఆలోపుగా తిరిగి రావాలి. ఇదిగో ఈ కంకణాన్ని చేతికి ధరించి, ఎదురుగా ఉన్న తటాకంలో మునిగావంటే.. నువ్వు కోరుకున్న చోటికి వెళ్లగలవు. మళ్లీ ఏదైనా తటాకంలో మునిగినప్పుడు నన్ను స్మరిస్తే ఇక్కడికే వచ్చేస్తావు" అని చెప్పింది.
ఆమె ఇచ్చిన కంకణం సహాయంతో విజయభాస్కరుడు శోభావతి పట్టణానికి వెళ్లాడు. తన తల్లిని గురించి ఆరా తీస్తే.. "కుమారుడు మరణించాడన్న వార్త విని, తీర్థయాత్రలు చేస్తూ ఈ దేశాన్ని విడిచిపెట్టి పోయింది" అని చెప్పారు.
రాజైన యశస్కరుడు ఎలా ఉన్నాడని అడిగితే.. "అమాయకుడైన విజయభాస్కరుడి చావుకు కారణం అయ్యాడన్న బాధ.. ఆయనకు వైరాగ్యం కలిగించింది. రాజ్యాన్ని మంత్రులకు విడిచిపెట్టి ఆయన కూడా తీర్థయాత్రలకు వెళ్లిపోయాడు" అంటూ చెప్పారెవరో.
విజయభాస్కరుడు తన తల్లిని వెతుక్కుంటూ అనేక క్షేత్రాలు సందర్శించసాగాడు. చివరికి ఒక శివరాత్రి రోజున శ్రీశైలానికి వెళ్లాడు. ఉపవాస, జాగరాలతో మల్లికార్జునుణ్ని సేవించాడు. మరునాడు తెల్లవారుజామున స్నానానికి వెళ్తుండగా.. కోటితీర్థమనే బావిలో ఎవరో పడ్డ చప్పుడు వినిపించింది.
వెంటనే విజయభాస్కరుడు కూడా బావిలో దూకాడు. అందులో పడ్డది ఎవరో కాదు.. చారుమతి. 'మరణము అకాలమున రాదు మహిని ఎవ్వనికిన్'.. అంటూ తాను చెప్పిన మాటలనే ఆమె కలవరిస్తున్నది. ఆమెకు ఉపచారాలు చేసి పూర్తిగా స్పృహ వచ్చేలా చేశాడు విజయభాస్కరుడు. అంతలో అక్కడికి యశస్కరుడు వచ్చాడు.
"నీ ఎడబాటుకు గురైన తల్లిని నేను స్వయంగా రక్షిస్తున్నాను" అని చెప్పాడు.
"నేను చేసిన తప్పునకు పరిహారంగా నా రాజ్యాన్ని నీకు అర్పిస్తున్నాను. స్వీకరించు" అన్నాడు.
అలాకాదని అతడికేదో సర్ది చెబుతుండగా.. ఓ అందమైన అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.
వేషం చూస్తే జోగినిలా ఉంది కానీ, లక్షణాలను బట్టి చూస్తే రాచకన్య. చారుమతి చేయి పట్టుకుని.. "అత్తా! చెప్పకుండా ఎందుకు వచ్చావు? నువ్వేమైపోయావో అని ఎంత కంగారు పడ్డానో తెలుసా?!" అన్నది.. తన ఆదుర్దాను మాటల్లో కనబరుస్తూ.
విజయభాస్కరుడు అయోమయంగా చూశాడు. చారుమతీదేవి నవ్వుతూ.. "ఆనాడు దొంగలబారినుంచి కాపాడావు కదా.. కలభాషిణి నువ్వే పతివి కావాలని పట్టుబట్టి కూర్చుందట. నువ్వు చనిపోయావని తెలిసి, తండ్రి వేరొక పెళ్లి చేయడానికి నిశ్చయిస్తే.. ఇంట్లోనుంచి పారిపోయి వచ్చింది. నన్ను కంటికి రెప్పలా కాపాడుతున్నది" అన్నది.
విజయభాస్కరుడు బతికే ఉన్నాడనే సంగతి తెలిసి అందరూ ఆనందించారు. అందరూ కలిసి చంద్రప్రస్థ నగరానికి ప్రయాణమయ్యారు. అక్కడికి వెళ్లేసరికి రాజ్యకాంక్షతో కీర్తికేతుడు చంద్రప్రస్థంపై దండెత్తి వచ్చాడని, యుద్ధంలో ఓడిపోయి.. చంద్రగుప్తునికి బందీగా చిక్కాడని తెలియవచ్చింది.
విజయభాస్కరుడు మామగారిని కలుసుకుని, తండ్రిని విడిపించాడు. తప్పు తెలుసుకున్న కీర్తికేతుడు తిరిగి భార్యను, కొడుకును చేరదీశాడు. ఉజ్జయినికి వెళ్లేదారిలో ఆనాడు కలభాషిణిని ఎత్తుకుపోయిన దొంగల స్థావరాన్ని ముట్టడించి.. ఆ దొంగలందర్నీ బంధించాడు విజయభాస్కరుడు. వారు కూడబెట్టిన అపార ధనరాశులను తనతోపాటు తీసుకువెళ్లాడు.
మరికొంతకాలానికి విజయభాస్కరునికి పట్టాభిషేకం జరిగింది. కలభాషిణి, హేమప్రభలతో చాలాకాలం అతడు చిరంజీవిగా వర్ధిల్లాడు.

# విడిపోయిన జంట

గురుదత్తునికి, పద్మినికి అటువంటి ఒక కోయపల్లెలో ఆతిథ్యం దొరికింది. అక్కడే ఒక పాకవేసుకుని వాళ్లిద్దరూ జీవించసాగారు. ఆ కోయవారికి కలిగిన నైపుణ్యాలలో.. అడవిలో దొరికే ఆకులతో చాపలు, బుట్టతట్టలు అల్లడం కూడా ఒకటి. పద్మిని, గురుదత్తుడు ఆ పనులు నేర్చుకున్నారు. వాటితోపాటు అడవిలో దొరికే నారలతో విచిత్రమైన తివాసీలను తయారుచేయడం మొదలుపెట్టారు. ఆ వస్తువులను సమీప గ్రామాలలో అమ్ముకుని రావడం వల్ల కోయవారికి ఎంతో ధనం లభించేది. ఆ డబ్బును పద్మిని, గురుదత్తుడు ఆశించేవారు కాదు. వారి సేవలను మాత్రమే అంగీకరించేవారు.

వాళ్లకు ఆ అరణ్యమే ఉద్యానంలా, కొండలే క్రీడాస్థలాలుగా అనిపించసాగాయి. అలా కాలం గడుస్తుండగా.. కొంతకాలానికి పద్మిని గర్భిణి అయింది. ఒకనాడు గురుదత్తుని ఒడిలో తలపెట్టుకుని.. "స్వామీ! నా వల్లనే కదా మీరిన్ని కష్టాలు పడాల్సి వచ్చింది" అని కన్నీరు కార్చసాగింది పద్మిని. అప్పుడు గురుదత్తుడు ఆమె తల నిమురుతూ.. "నీ కష్టంతో పోలిస్తే నా కష్టం ఏ పాటిది? అయినా కాలం ఎప్పుడూ ఒకే రీతిగా ఉండదు. హరిశ్చంద్రాదులు, ఇంద్రాది దేవతలు సహా కర్మసూత్రాన్ని దాటిన వారు ఎవరూ లేరు. దైవం ఎటు వంచితే అటు వంగి నడవాల్సిందే కానీ, ముక్కుసూటిగా పోవడానికి మనకేమీ స్వతంత్రం లేదు. మనకూ ఒకనాటికి మంచి రోజులు వస్తాయి" అని ఓదార్చాడు.

పద్మినికి క్రమంగా నెలలు నిండాయి. ఆమెకు రేపో మరునాడో ప్రసవం కావాల్సి ఉన్నది. అటువంటి సమయంలో గురుదత్తుడు ఒక వింతైన తివాసీ అల్లడానికి పూనుకున్నాడు. దానికోసం మృదువైన పిట్టరెక్కలు కావాల్సి వచ్చాయి. అందువల్ల వనచరులతో కలిసి గుట్టల మీదికి వెళ్లాడు గురుదత్తుడు. అక్కడ పిట్టరెక్కల కోసం వెతుకుతుండగా.. ఒక పాము గదాధరుణ్ని కరిచి పారిపోయింది. దాని విషశక్తి ఎంతటిదో కానీ, కాటువేసిన నిమిషంలోనే అతనికి తెలివి తప్పింది. అతని తోటివారు మందుచెక్కల కోసం గూడేనికి పరుగులు పెట్టారు.

వారిలో ఒకడు.. "అయ్యవారిని పురుగు కుట్టిందమ్మా! తెలివి తప్పింది" అంటూ పద్మినికి చెప్పేశాడు. అప్పుడు ఆమె గుండెలు బాదుకుంటూ వారి వెంట బయల్దేరింది. ఒకచోట చిన్న మెట్ట ఎక్కుతుండగా ఆమెకు ప్రసవ వేదన మొదలైంది. తోడుగా వచ్చినవారిలో ఒకడు పల్లె స్త్రీలను తీసుకురావడం కోసం వెళ్లగా, మిగిలినవారు గురుదత్తుని కోసం వెళ్లారు.

ఆ ఒంటరివేళలో ఆమెకు చక్కని కుమారుడు పుట్టాడు. కష్టమైన కానుపు కావడంతో ఆమెకు పూర్తిగా తెలివి తప్పింది. కొంతసేపటికి అక్కడికి వచ్చిన వాళ్లకు.. ఆమె ఒక్కతే కనిపించింది. పుట్టిన పిల్లవాడు లేడు. కిరాత స్త్రీలు పద్మినికి తగిన ఉపచారాలు చేసి, ఎత్తుకుని పల్లెకు మోసుకుపోయారు.

సాయంత్ర సమయానికి పద్మినికి స్పృహ వచ్చింది.

"నా కొడుకెక్కడ?" అని అడిగితే.. "నీకు కానుపు అయ్యింది కానీ, నీ కొడుకు ఏమయ్యాడో కనిపించలేదమ్మా!" అని సమాధానం చెప్పారు వాళ్లు.

పద్మిని పంటిబిగువున కన్నీరు కార్చింది.

"ఆయనకు ఎలా ఉంది?" అని అడిగింది. "అయ్యవారు కూడా కనిపించలేదమ్మా" అని బిక్కుబిక్కుమంటూ చెప్పారు వాళ్లు. "మేం వెళ్లేసరికి ఆయనక్కడ లేరు. అడవి ఏనుగు అడుగుల గుర్తులు కనిపించాయి. దానికోసం అడవంతా గాలించాం! ఎక్కడా అయ్యవారు లేరు కానీ, ఒక అడవి ఏనుగు చచ్చిపడి ఉంది" అని వివరించారు. పద్మినికి గుండె బద్దలైపోయింది. పుట్టిన వెంటనే కన్నకొడుకుని, అదే రోజున కట్టుకున్న మొగుణ్నీ కోల్పోవడంతో.. ఆమెకు ఒక్కసారిగా లోకం చీకటైపోయింది. భర్త తిరిగి వస్తాడన్న ఆశతో ఆమె ప్రాణాలు నిలబెట్టుకుంది. ఆమెపై అభిమానంతో పల్లెవాసులే ఆమెను పోషించసాగారు. కానీ, రోజులు గడిచేకొద్దీ పద్మిని వెర్రిదానిలా మారిపోయింది. ఆమె మంచిచీర ధరించి ఎరుగదు. ఎవరైనా ఇచ్చిన పండ్లు ఫలాలు తోచినప్పుడు తినడమే కానీ, స్వయంగా వండుకుని తిని ఎరుగదు. నాలుగైదేళ్ల కాలం గడిచేసరికి ఆమెను పూర్తిగా నిరాశ ఆవరించింది. కోయగూడెం వదిలి, అరణ్యమార్గంలో తోచిన దిక్కుకు నడుస్తూ పోయింది. చాలా కష్టాలు పడుతూ, ఒంటరిగా అలా ఎంతకాలం నడిచిందో కానీ, చివరికి ఒక పట్టణం చేరుకుంది. అక్కడో వీధిలో రత్నాంగి అనే భోగకాంత.. తన ఇంటిముందు నిలబడి నీళ్లు తెచ్చే పనికత్తె కోసం ఎదురు చూస్తున్నది. పద్మిని పిచ్చివాటాన్ని కనిపెట్టి, దగ్గరికి పిలిచింది. మలినమైన దుస్తులలో కూడా స్పష్టంగా ఉట్టిపడుతున్న ఆమె తేజస్సును చూసి అచ్చెరువొందుతూ.. "అమ్మీ! ఎవరు నువ్వు?! నాకో ఉపకారం చేసి పెడతావా? తప్పుగా అనుకోకు సుమా! ఈ కడవతో ఆ చెరువునుంచి నీళ్లు తెచ్చిపెట్టగలవా?" అన్నది.



పద్మిని మారుమాట్లాడకుండా కడవ పుచ్చుకుని చెరువుకు వెళ్లింది. శుభ్రంగా స్నానం చేసి నీళ్లు తెచ్చింది. ఆ లోపుగా రత్నాంగి కొన్ని బిందెలు ఖాళీ చేసి ఉంచింది. వరుసగా పది కడవల నీళ్లు తెచ్చి పోసింది పద్మిని.

ఆమెకు కొంత ఆహారం తెచ్చిపెట్టింది రత్నాంగి.

"అమ్మీ! నువ్వు నా దగ్గర ఉండిపో. నీకు నీచపు పనులు చెప్పను. రోజూ నీళు తెచ్చిపెడితే చాలు. అన్నం పెడతాను. చీరలిస్తాను" అన్నది.

పద్మిని మౌనంగా తలాడించింది. ఆనాటినుంచి ఆ ఇంటిలోనే ఉండిపోయింది. ఆ తరువాత ఏడెనిమిది సంవత్సరాలు కాలగతిలో కలిసిపోయాయి.

పద్మిని, గురుదత్తుడు నివసించిన కోయపల్లెకు నాలుగు క్రోసుల దూరంలో మరో కొండపల్లె ఉంది. ఆ పల్లెలో కోయలు, చెంచులు, బోయలు నివసిస్తుండేవారు. వాళ్లు కూడా చాపలు, తట్టబుట్టలు అల్లుతుండేవారు. కానీ, తాము అల్లిన వాటికంటే పద్మిని, గురుదత్తులు అల్లిన వింత చాపలకు, తివాసీలకు అధిక ధరలు పలుకుతుండటంతో.. వాటిని తెచ్చుకుని ఎదురుగా పెట్టుకుని, ఆ విద్య తామూ నేర్చుకోవాలని వాళ్లెంతగానో ప్రయత్నించారు. కానీ, ఎందుకో వారికి ఆ విద్య అబ్బలేదు. చివరికి ఆ పల్లెలోని చిరుతపులి అనే బాలునికి ఆ విద్య ఒంటపట్టింది. పదమూడేళ్ల వయసు వచ్చేసరికి.. పాతవాటికంటే ఇంకా అందమైన తివాసీలు అల్లడం మొదలుపెట్టాడు వాడు. వాటికి చుట్టుపక్కల గ్రామాల్లో అధిక ధరలు పలికేవి. కాలక్రమంలో వాడు ఆ విద్యలో రాటు తేలాడు. ఒకసారి వాడు.. పిట్టరెక్కలతోనూ, మేకబొచ్చుతోనూ, మృదువైన ఆకులతోనూ అందమైన కొన్ని తివాసీలు అల్లాడు. తండ్రి వద్దకు వెళ్లి.. "వీటిని పల్లెల్లో కాకుండా, పట్నానికి తీసుకుపోతే ఇంకా మంచి డబ్బొస్తుందయ్యా! ఈసారి మనవాళ్లతోపాటు నేను కూడా వెళ్తాను. నన్ను పంపించవూ" అని చెప్పి ఒప్పించాడు.

కొంతమంది స్నేహితులతో కలిసి, ఉదయార్కుడు అనే మహారాజు పాలిస్తున్న ఆర్యమపురం అనే నగరానికి వెళ్లాడు చిరుతపులి. ఏ వస్తువుకు ఎంత వెల చెప్పాలో తెలియక, తక్కువ ధరలే చెప్పడంతో తెచ్చిన వస్తువులన్నీ వెంటవెంటనే అమ్ముడుపోయాయి.

ఒక పెద్ద తివాసీ మాత్రం మిగిలింది. వింత తివాసీలు అమ్మకానికి వచ్చాయని తెలుసుకున్న రత్నాంగి, పరిచారికతో కబురు చేసింది.

చిరుతపులి ఆమె ఇంటికి వెళ్లాడు. రత్నాంగి నవ్వుతూ ఎదురొచ్చి, లోనికి తీసుకుపోయింది. తన ఇంటిలోని వింతలన్నీ చూపెట్టింది. వాడు బిత్తరపోయి చూస్తుండగా బుగ్గలమీద వేళ్లు విరిచి.. "అబ్బో! గట్టి మనసువాడివే! లేకపోతే నా వేళ్లు చప్పుడు కాకుండా ఉంటాయా?" అన్నది కళ్లు గిరగిరా తిప్పి, కిలకిలా నవ్వుతూ. చిరుతపులికి ఒళ్లు ఝల్లుమంది. పులకలు పుట్టాయి. అయోమయంగానే తివాసీ పరిచాడు. "బాలుడా! దీని వెల ఎంత చెప్పావ్?!" అని అడిగింది బుగ్గపై వేలు రాస్తూ.

"అందరికీ నూరుమాడలు చెప్పాను. నీకైతే.." అంటూ నీళ్లు నమిలాడు వాడు.

"నేను అంతకంటే ఎక్కువిస్తాను. నీకేం కావాలంటే అదే ఇచ్చేస్తాను" అన్నది రత్నాంగి తన కులవృత్తిని ప్రదర్శిస్తూ.

ఆ చేష్టలతో ఆ అమాయక బాలుడికి మతిపోయింది. చివరికి.. 'నాకు నువ్వే కావాలి' అని వాడిచేత అనిపించుకుని.. "చీకటి పడగానే వచ్చెయ్. నీకోసం సిద్ధంగా ఉంటాను!" అన్నది రత్నాంగి. తివాసీని అక్కడే వదిలేసి, మొలక మీసాలను దువ్వుకుంటూ వెళ్లిపోయాడు వాడు. చిరుతపులి వెళ్లిన క్షణం నుంచి రత్నాంగికి జ్వరం వచ్చినట్లు అనిపించసాగింది. సాయంత్రం కావస్తుండగా.. 'అయ్యయ్యో! ఆ పిల్లాణ్ని రాత్రికి రమ్మన్నాను. వాడి కోరిక తీర్చకపోతే, ఆ తివాసీ పట్టుకుపోయినా పోతాడు. ఏమిటి చేయడం!?' అని దీర్ఘంగా ఆలోచించింది. చివరికి ఒక నిశ్చయానికి వచ్చి పద్మిని వద్దకు వెళ్లింది.

"అమ్మీ! ఈవేళ ఒక కోయపిల్లవాడు చక్కటి తివాసీ ఒకటి అమ్మకానికి తెచ్చాడు. ఎంత గొప్పగా ఉందనుకున్నావు.. రా చూద్దాం" అని తీసుకుపోయింది.

ఆ తివాసీ చూడగానే పద్మినికి గతమంతా కండ్ల ముందు కదలాడింది.

'ఇటువంటి తివాసీని నేను, గురుదత్తుడు తప్ప మరెవ్వరూ అల్లలేరు. ఈ పిల్లవాడు ఎవరై ఉంటాడు?' అని ఆలోచించ సాగింది.

పద్మిని బుగ్గలు పుణుకుతూ.. "ఒసే అమ్మీ! దీన్ని అమ్మడానికి వచ్చిన పిల్లాడు రాత్రికి పడకకు వస్తానని చెప్పి పోయాడు. వాణ్ని సంతోషపెట్టకపోతే ఇంత చక్కని తివాసీ చెయ్యిజారి పోతుంది. ఇంతకాలం నుంచి నిన్ను సాకుతున్నా, ఇలాంటి పనులకు నిన్నెప్పుడూ నియోగించలేదు. ఈ ఒక్కసారికీ నీకు తప్పదు. అదుగో ఆ చీర కట్టుకో! ఆ నగలు పెట్టుకో! నీకు అట్టే కష్టం ఉండదు. ఉత్త చంటిపిల్లాడు వాడు. మాటలతో పొద్దుపుచ్చినా సరిపోతుంది" అన్నది బతిమాలుతూ.

మరో సందర్భంలో అయితే పద్మిని ఏమని సమాధానం చెప్పేదో కానీ, ఆ వచ్చిన పిల్లవాడు ఎవరో తెలుసుకోవాలనే ఉద్దేశంతో 'సరే!' అన్నది. కానీ, ఆమె చెప్పినట్లుగా చీర, నగలు మాత్రం ధరించలేదు.

మాసిన చీరతోనే గదిలో ఓ మూల కూర్చుని నిరీక్షించసాగింది. అనుకున్న సమయానికి చిరుతపులి రానేవచ్చాడు.

అతణ్ని చూడగానే పద్మినికి పాలు చేపునకు వచ్చాయి.

విద్యలకు సరస్వతి అయిన పద్మినిని.. విద్యాధికుడైన గురుదత్తుడు వివాహం చేసుకున్నాడు. అయితే దుర్గానగరం అధిపతి సురూపుడు అక్రమంగా పద్మినిని వాంఛించాడు. ఆమె కుటుంబాన్ని కష్టాలపాలు చేస్తానని బెదిరించాడు. దాంతో పద్మిని, ఆ రాజును వధించింది. పద్మిని, గురుదత్తుడు ఆ నగరం నుంచి పారిపోయారు. తెల్లవారేసరికి కూతురు, అల్లుడు కనిపించక పోయేసరికి.. కుముదాంగదుడు నెత్తిన పిడుగుపడ్డట్లు నిశ్చేష్టుడయ్యాడు. అటువైపు సురూపుడు కనిపించక రాచనగరులో అలజడి చెలరేగింది. రాజుకోసం భటులు నలుమూలలా గాలించారు. చివరికి కుముదాంగదుడి ఇంటి సమీపంలోని పెంటకుప్ప మీద సర్వాభరణ విభూషితుడైన సురూపుని శవం కనిపించింది. 'పీడ విరగడైంది'.. అనుకున్నవారే కానీ, 'అయ్యోపాపం!'.. అన్నవారు లేరు. సురూపునికి వారసులు లేకపోవడం వల్ల అతని మరణవార్త వెంటనే చక్రవర్తి అయిన గజేంద్రవాహనునికి తెలియజేశారు. మంత్రులనే అధికారులుగా నియమిస్తూ ఆజ్ఞలు వెలువరించాడు చక్రవర్తి. సురూపుణ్ని గురుదత్తుడు, పద్మినియే చంపి ఉంటారనే అనుమానంతో.. 'వాళ్లెక్కడకు వెళ్లారు?' అని.. కుముదాంగదుడిని వేధించసాగారు అధికారులు. 'నాకేం తెలియదు బాబోయ్!' అని ఎన్నిసార్లు చెప్పినా నిపించుకోకుండా.. అతనికి గృహనిర్బంధ శిక్ష విధించారు. పదిరోజుల తరువాత గదాధరుడు వచ్చాడు. కుముదాంగదుణ్ని ఓదార్చి, తనకోసం గురుదత్తుడువదిలివెళ్లిన ఉత్తరాన్ని చదువుకున్నాడు. అందులో ఇలా ఉంది.. 'నలుడు, రాముడు, పాండవులు కూడా అనేక కష్టాలపాలు కాలేదా?! వాటిని పోగొట్టుకోవడానికి వారు ఏ మార్గంలో నడిచారో, మేమూ ఆ మార్గాన్నే ఆశ్రయిస్తున్నాం'.. ఆ ఉత్తరాన్ని చదివిన గదాధరుడు.. "దీని ప్రకారం మనవాళ్లిద్దరూ అడవిబాట పట్టినట్లు అర్థమవుతున్నది. నేను వారిని వెతికి వస్తాను. మీరు జాగ్రత్తగా ఉండండి!" అని చెప్పి వెళ్లిపోయాడు. దుర్గానగరానికి ఉత్తరాన దుర్గమారణ్యాలు ఉన్నాయి. వలయాకారంలోని పర్వతాలే పెట్టని కోటలుగా.. ఆ అడవిలో అనేక కోయపల్లెలు ఉన్నాయి. ఆ అడవుల గురించి పూర్తిగా తెలిసినవారికే కానీ ఇతరులకు, అక్కడ పల్లెలు ఉంటాయని తెలియనే తెలియదు.

## చున్నీ దాచిపెట్టి అప్సరసను లగ్గం చేసుకుంటే.. నిజం తెలిసి మొగులు మీదికి ఎగిరిపోయింది!



ఎన్కట ఒక ఊర్లె ఒక పిలగాడు ఉండెటోడు. ఆని పేరు జగను. ఆనికి అయినోల్లంట ఎవ్వలు లేరు. పని దొరికితే శేసుకునుడు, దినుడు. దొరకన్నాడు శెర్ల నీళు దాగి పండుడు. గంతే! అప్పుడప్పుడు అంట జేసుకొని దింటుండె. ఒకపారి అంట జేసుకుందామని పొయ్యికాడికి వొయ్యేటాల్లకు పొయ్యిల కట్టెలు మాయమైనయి. కట్టెలు దెచ్చుకుందమని గొడ్డలి వట్టుకొని జంగల్‌కు వోయిండు. ఆ యాల్ల కొన్ని కట్టెలు ఎక్వ గొట్టుకున్నడు. జరంత ఆల్శమైంది. మోపెత్తుకొని వోతుంటె.. ఆగుకాడ నీళ్లల్ల ఆడుకుంటున్న అచ్చరసలు కనిపిచ్చిండ్లు. మెల్లగ వోయి అండ్ల ఒకామె ఓనిని తీసుకొని మోపుల దాశివెట్టిండు. అంతట్లకే పొద్దుగుంకె వరకు ఆల్లు జల్దిజల్ది ఆల్ల లోకంలకు వోయెతందుకు తయారు గావట్టిండ్లు. ఈడు ఒక ఓని దాశివెట్టె గదా! అందరు వోయిండ్లు గని.. ఆఖరామెకు ఓని లేకపోవుట్ల మొగులుమీదికి ఎగురరాలే! ఆమె అటీటు జూత్తుంటె.. ఈడు మందలిచ్చి, ముచ్చట అర్సుకొని ఇంటికి దోల్కవోయిండు. కొన్నొద్దులకు ఆల్లిద్దరు లగ్గం సుత జేసుకున్నరు. ఒకపారి సాయిమాను సదుర్తుంటె అచ్చరసకు ఆమె ఓని గనిపిచ్చింది. ముచ్చటంత ఎరికైంది. జగను రాంగనే.. ఇయ్యరమయ్యర తిట్టి, మొగులు మీదికి ఎగిరిపేయింది. ఏడ్శిఏడ్శి జగను పిసోడైండు. ఆని గోస సూడలేక.. "ఎయ్యి మంచి పనులు జేత్తె.. మా లోకంలకు దోల్కవోత!" అంట జెప్పింది అచ్చరస. ఆడు గట్లనే జేసిండు. ఈమె గూడ ఆన్ని ఆల్ల లోకంలకు దోల్కవోయింది. ఆల్ల లోకంల దోసకాయ దింటె అరదలత్తయి. అది దెల్వక మనోడు దూపై దోసకాయ దిన్నడు. ఎంబటే.. అరదలచ్చి అందరు నపరోదిక్కు కొట్టుకవోయిండ్లు. అట్ల ఈల్లిద్దరు శెరోదిక్కు వోయిండ్లు. మనకు మొగులు మీద గనిపిచ్చే 'ఛాయాపథం' సుక్కలు ఈల్లిద్దరేనుల్లా!

## కమెడియన్లు పట్టుకునే హార్మోనియం ఏంది నేర్చుకునేది..

# హీరోయిన్లు మీటే వీణ కదా నాక్కావల్సింది!



నాకు పాడటం నేర్పాలని ఆ సంగీతం మాస్టారు ఎంతో ఓపికగా ప్రయత్నించాడు. నా టోన్ ఒక రఫ్ స్టోన్ అని గ్రహించి.. గాత్ర సంగీతం కాకుండా, వాద్య సంగీతం నేర్చుకుంటే మంచిదని నిర్ణయించాడు. నాన్నతో చెప్పి హార్మోనియం కొనుక్కోమని సలహా ఇచ్చాడు. నాదైన పద్ధతిలో ఆ ప్రయత్నాలు మొదలుపెట్టాను. నాకెందుకో ఆ హార్మోనియమే నచ్చదు. సినిమాల్లో హార్మోనియం వాయించే వాళ్లు పాన్ నములుతూ, గిరజాల జుట్టుతో ఉండేవారు. ఎక్కువగా హాస్యనటులు పోషించిన పాత్ర అది! 'వీణ ఎంత అందంగా ఉంటది! వయోలిన్ ఇంకెంత అందంగా ఉంటది! హార్మోనియం ఏంది నేర్చుకునేది?' అని మనసులో అనుకున్నాను.

నా కళ్ల ముందు రాఘవేంద్రరావు సినిమాల్లోలా వెయ్యి బొబ్బిలి వీణలు, రెండువేల తంజావూరు వీణలు కదిలివెళ్తున్నాయి. అందమైన చీరలు కట్టుకుని, తమ నాజూకు చేతుల్తో వీణలు వాయిస్తున్న సినిమా హీరోయిన్లే కనిపించేవారు. కాకపోతే ఆయన.. "అన్ని సంగీత వాద్యాలకు మూలం హార్మోనియం. ముందు హార్మోనియం నేర్చుకుంటే.. తర్వాత అన్నీ వాటంతటవే ఈజీగా వస్తాయి" అని మా నాన్నను కన్విన్స్ చేశాడు. 'సరే! ఏదో ఒకటి ఏడుద్దాం!' అనుకొని.. హార్మోనియం కొనుగోలు కోసం ఖజానా నుంచి నిదులు విడుదల చేయాల్సిందిగా నాన్నను కోరాను. ఆయన దాటవేసే ధోరణిలో ఉండటంతో.. ఇక లాభం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలో అమ్మకు టెండర్ పెట్టాను. "నేను మొదలే చెప్పిన కదా! నువ్వు ఇప్పుడు ఈ సంగీతం నేర్చుకోవడం అవసరమా! అన్నీ పనిలేనివి నా నెత్తిమీదికి తెస్తవు. ఇప్పుడు ఆ హార్మోనియం అంటే ఉత్తగొస్తదా?! దానికి బొచ్చెడు పైసలు గావాలె! మన దగ్గర లేవు.. ఒద్దే అంటె ఇన్నవా! ఓ ఆఠాణో రూపాయో ఉంటె దాచుకోవాలె గానీ.. గిట్ల దండుగ జేసుకుంటరా?!" అంటూ అమ్మ తీవ్రంగా ప్రతిఘటించింది. కానీ, నేను అస్సలే వినలేదు. 'ఎలాగైనా సరే.. హార్మోనియం కొనాలి. ఆ సంగీతం అంతు చూడాలి!' అనుకున్నాను. "అమ్మా! కొనవా!?.. అమ్మా! కొనవా!?.. అమ్మా! కొనవా!?.." అంటూ వెంటబడ్డాను. మొత్తానికి అమ్మ ఎట్లా చేసిందో ఏం చేసిందో గానీ, అత్యవసర నిధిలోంచి డబ్బులు తీసి ఇచ్చింది. ఆ మర్నాడే.. ఆయన ఎక్కడిదో డొక్కు సెకండ్ హ్యాండ్ హార్మోనియం తీసుకొచ్చాడు. మళ్లీ పొద్దున్నే ఆయన రావడం.. ఓ చాప వేసుకుని కూర్చోవడం.. హార్మోనియం పెట్టె దాంట్లో పెట్టడం.. నేను తయారై వచ్చి ఆ హార్మోనియం వాయించడం మొదలైంది. నేను వాయిస్తూ ఉంటే ఆ హార్మోనియం మెట్లు ఊడి చేతులోకి రావడం.. ఆయన "అయ్యయ్యో! జాగ్రత్తగా చూసుకోవాలమ్మా!" అంటూ మళ్లీ అమర్చడం జరిగేది. "ఆ హార్మోనియం మీ సంగీత చక్రవర్తిదే ఉన్నట్టుంది. పైసలు అవుసరం ఒచ్చినయి గావొచ్చు.. మీ జాలి గుండె కనిపెట్టిండు. మన దగ్గర ఆరు వందలు తీసుకొని, ఆ డొక్కు హార్మోనియం అంటగట్టిండు" అని నాన్నతో అమ్మ నవ్వుతూ అంటుంటే.. ఏమీ అనలేక నాన్న కూడా నవ్వేవాడు. మొత్తానికి నేను కీర్తనల దాకా వచ్చాను. ఆ హార్మోనియం మీద నేను కొన్ని ప్రయోగాలు కూడా చేశాను. అందులో ఆయన చెప్పని పాటలు కూడా దాని మీద వాయించడం మొదలుపెట్టాను. "ఇదేమిటి? ఇంత బాగా వాయిస్తున్నావ్? ఈ పాట నేను నేర్పలేదే?" అనేవాడు కొంచెం హాశ్చర్యపోయి. "అవును మాష్టారూ! నేనే ట్రై చేసిన!" అనేదాన్ని. ఆయనకు కూడా అంతగా సంగీతం ఏమీ రాదని కొద్దిరోజుల్లోనే నాకర్థం అయింది. నేను.. 'మేష్టారూ!' అని పిలవాలని ఆయన కోరిక! తెలంగాణలో శాస్త్రీయ సంగీతాలే తక్కువ. జానపదాలు ఉగ్రూతలు ఊగుతుంటాయి. ఇక 'మేష్టారూ!'.. అనడం అస్సలు ఉండదు. నాకేమిటో కృత్రిమంగా అనిపించేది గానీ.. పోనీలే ఏదో సరదా పడుతున్నాడని 'మేస్టారూ!' అని పిలిచేదాన్ని.

అయితే ఈ మధ్యకాలంలో చాలా దిగ్భ్రాంతికరమైన నిజాలు తెలిశాయి. అసలు విషయం ఏమిటంటే.. ఈ సంగీత చక్రవర్తి గారు ఫుల్డోస్ మాస్టర్. కాఫీ, టీలు అస్సలు తాగడు. కానీ, వేరే ద్రవాలన్నీ సేవిస్తాడట. ఒక్క మా ఇంటికి వచ్చేటప్పుడు మాత్రం.. అదికూడా ఉదయం పూట తప్ప, ఆయన 24 గంటలు ఏక్ నిషాలోనే ఉంటాడని నాన్నకు తెలిసింది. అమ్మ వెంటనే.. "సంగీతం ఒద్దు, చట్టుబండలు ఒద్దు.. ఆ తాగుబోతు దగ్గర ఈ పిల్ల నేర్చుకోవడం అసలే ఒద్దు!" అని ఆ సంగీతం మానిపిద్దామని పట్టుపట్టింది. ఈలోగా కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టు.. ఆయనే రావడం మానేశాడు. ఊరినిండా అప్పులు చేసి ఎగ్గొట్టి.. ఎక్కడికో వెళ్లిపోయాడని అందరూ చెప్పుకొన్నారు. ఆ తరువాత కొన్నాళ్లకు మా ఊర్లోని శ్రీరామ భజన మండలివాళ్లు నాన్నకు మెల్లగా టెండర్ వేసి.. ఆ హార్మోనియం పట్టుకుపోయారు. అలా.. నా సంగీతం చెట్టెక్కింది. అక్క క్లాస్‌మేట్, మా కామన్ క్లోజ్ ఫ్రెండ్ అయిన ఇంద్రాణి (కొండపల్లి నీహారిణి అక్క), నేనూ చాలా జోకులు వేసుకునేవాళ్లం. తనకూ, అక్కకూ, నాకూ.. పాటలంటే చాలా ఇష్టం. కానీ, గాత్రశుద్ధి లేదు. అప్పట్లో 'చక్రవాకం' అనే ఓ సినిమాలో వాణిశ్రీ వీణ వాయిస్తూ .. 'వీణలోనా తీగలోనా ' అంటూ ఓ పాట పాడుతుంది. అందులో.. 'గత జన్మ శ్రుతి చేసుకున్నది.. అది ఈ జన్మ సంగీతమైనది' అని వస్తుంది. మేము ఆ పాటను గుర్తు చేసుకుంటూ.. "మనం గత జన్మలో శ్రుతి చేసుకోలేదు. అందుకే ఈ జన్మలో సంగీతం రాలేదు. అంతే!" అని నవ్వుకునేవాళ్లం.

# యురేకా.. ఇది పల్లె కేక!



ఆర్కిమిడీస్‌కు నీటి తొట్టెలో పుట్టింది. న్యూటన్‌కు యాపిల్ పడ్డప్పుడు తట్టింది. ఐడియా ఎప్పుడైనాపుట్టొచ్చు. ఆలోచన ఎవరికైనా రావొచ్చు. నగరంలోనే అంకురించాలన్న నియమేం లేదు. పట్టణానికే పరిమితం కావాలన్న పరిధీ లేదు. పల్లెలోనూ యురేకా... కేక వినిపించవచ్చు. ఇంటింటా ఇన్నొవేటర్ ఉండొచ్చు. టాలెంట్ ఎవరి సొత్తూ కాదు. ఆర్కిమిడీస్‌కు నీటి తొట్టెలో పుట్టింది. న్యూటన్‌కు యాపిల్ పడ్డప్పుడు తట్టింది. ఐడియా ఎప్పుడైనాపుట్టొచ్చు. ఆలోచన ఎవరికైనా రావొచ్చు. నగరంలోనే అంకురించాలన్న నియమేం లేదు. పట్టణానికే పరిమితం కావాలన్న పరిధీ లేదు. పల్లెలోనూ యురేకా%ొా% కేక వినిపించవచ్చు. ఇంటింటా ఇన్నొవేటర్ ఉండొచ్చు. టాలెంట్ ఎవరి సొత్తూ కాదు. తెలంగాణ ప్రభుత్వం ఇదే మాట నమ్మింది. పల్లె ప్రజలను ఇన్నొవేటర్లుగా దిద్దే పండుగ చేస్తున్నది. 'టీ- ఇన్నొవేషన్ మహోత్సవం'%ొా% ప్రపంచ ఆవిష్కరణ దినోత్సవాన్ని పల్లెబాట పట్టిస్తున్నది. ఆ వేడుకల ఉద్దేశాలు, లక్ష్యాలను తెలంగాణ స్టేట్ ఇన్నొవేషన్ సెల్(టీఎస్ఐసీ) చీఫ్ ఇన్నొవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత తౌటం వివరించారిలా

తెలంగాణ అంటే ఇప్పుడు ఎన్నో రాష్ట్రాలకు రోల్ మాడల్. అభివృద్ధిలోనే కాదు%ొా% ఆలోచనల్లో, సంపద సృష్టిలో, ఆవిష్కరణల్లో కూడా! ఐక్యరాజ్యసమితి ఏప్రిల్ 21వ తేదీని ప్రపంచ సృజనాత్మకత-ఆవిష్కరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా ఈ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో సమస్యల పరిష్కారానికి సరికొత్త ఆవిష్కరణలకు ఊతమిచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. 'టీ-ఇన్నొవేషన్ మహోత్సవం' పేరుతో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 21న 'అవర్ ఫర్ ఇన్నొవేషన్' కార్యక్రమాన్ని చేపడుతున్నది. గ్రామీణ స్థాయిలో ఆవిష్కరణల మీద అవగాహన కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ ఇన్నొవేషన్ సెల్ (టీఎస్ఐసీ), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాయి. ప్రతిగ్రామం ఒక ఆవిష్కరణకు వేదిక కావడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి.

**ఊరూరికీ..** గతేడాది ఏప్రిల్ 21న రాష్ట్రంలో మొదటిసారి 'వరల్డ్ క్రియేటివ్ డే'ని 'ఇన్నొవేషన్ డే' పేరిట నిర్వహించింది టీఎస్ఐసీ. దీనికి విద్యార్థుల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. 'తెలంగాణ యువతలో ఫైర్ ఉంది. సాధించాలన్న కసి ఉంది. వారికి కావాల్సిందల్లా ఒక అవకాశం.. ఒక ప్లాట్‌ఫామ్ మాత్రమే. అది ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉంది' అంటారు మంత్రి కేటీఆర్. యువత ఆలోచనలను సమస్యల వైపు నుంచి ఆవిష్కరణల దిశగా మళ్లించాలన్న ప్రయత్నమే 'టీ-ఇన్నొవేషన్ మహోత్సవం' లక్ష్యం. గతేడాది కేవలం విద్యార్థులు, యువతకే పరిమితమైన ఈ బృహత్ కార్యాన్ని.. ఈ ఏడాది పల్లె తెలంగాణకూ విస్తరింపజేస్తున్నది ప్రభుత్వం. స్థానికంగా ఉన్న సమస్యలకు అక్కడి ప్రజలే పరిష్కార మార్గాలు వెతకాలి. వారి ఆలోచనలే ఆవిష్కరణలై కొత్త ఒరవడికి శ్రీకారం చుడతాయి. అందుకే గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సైతం ఇందులో భాగమయ్యేలా కార్యాచరణ రూపొందించింది టీఎస్ఐసీ.




**పరిష్కారం దిశగా..** టీ-ఇన్నొవేషన్ మహోత్సవంలో భాగంగా తెలంగాణ అభివృద్ధిలో భాగమైన ఆవిష్కర్తల కథనాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కృతమైన అద్భుతాలను పల్లెల్లో ప్రదర్శించనున్నారు. స్థానిక సమస్యలకు స్థానికంగానే పరిష్కారం చూపే ఆవిష్కరణల గురించి అధికారులు అవగాహన కల్పిస్తారు. సమస్యను గుర్తించడం, దానికి పరిష్కారం చూపే ఆవిష్కరణను కనుగొనేలా గ్రామ పౌరులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ఉద్దేశం అంటారు శాంత తౌటం. ప్రభుత్వం తరపున గ్రామాల స్థాయిలో ఆవిష్కరణలకు ఊతమిచ్చేందుకు టీఎస్ఐసీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆమె చెబుతారు. ఈ ఏడాది మొత్తం 15వేల గ్రామాల్లో టీ-ఇన్నొవేషన్ మహోత్సవం నిర్వహించనున్నారు. 'ఇంటింటా ఇన్నొవేటర్' అన్న మంత్రి కేటీఆర్ మాటను నిజం చేసే దిశగా టీఎస్ఐసీ కార్యాచరణ అమలుచేస్తున్నది.

**నడిపించే శక్తి..** ఏదైనా కార్యక్రమం ఫలవంతం కావాలంటే.. దాన్ని విజయవంతంగా నడిపే వ్యక్తి, శక్తి కావాలి. టీ హబ్, టీ వర్క్స్, టీఎస్ఐసీని నడిపించే శక్తి తెలంగాణ ప్రభుత్వం అయితే, దాన్ని ముందుకు తీసుకుపోతున్న వ్యక్తి డాక్టర్ శాంత తౌటం. వరంగల్‌లో పుట్టి పెరిగిన శాంత కిట్స్‌లో ఇంజినీరింగ్ చేశారు. తర్వాత అమెరికాలో మాస్టర్స్ చదివి ఐదేండ్లపాటు అక్కడే ఉద్యోగం చేశారు. ఒకవైపు పీహెచ్‌డీ చేస్తూనే ఆంత్రప్రెన్యూర్ రియల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉద్యోగిగా సేవలందించారు. ఆమె న్యూయార్క్‌లో పనిచేస్తున్న రోజుల్లో టీ-హబ్ గురించి మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలు విని స్ఫూర్తి పొందారు. టీ హబ్‌లో పనిచేసేందుకు అమెరికాలో ఉద్యోగం వదిలేసి హైదరాబాద్ వచ్చారు. తనకు అవకాశమిస్తే సంస్థ బలోపేతానికి ఏం చేయగలరో వివరించారు. అలా టీ-హబ్‌లో ఉద్యోగిగా చేరిన శాంత అనతికాలంలోనే తానేంటో నిరూపించు కున్నారు. సుమారు మూడున్నరేండ్లు అక్కడ సేవలు అందించారు. తన పనితనంతో అందరి మన్ననలు అందుకు న్నారు. 2021లో టీఎస్ఐసీ చీఫ్ ఇన్నొవేషన్ అధికారిగా పదోన్నతి పొందారు. ఇప్పటివరకు శాంత సారథ్యంలో టీఎస్ఐసీలో వెయ్యికి పైగా ఇన్నొవేటర్లను రిక్రూట్ చేసుకున్నారు. వందలాది మంది ఉపాధ్యాయులకు, వేలాది మంది విద్యార్థులకు ఇన్నొవేషన్ మీద అవగాహన కల్పించేలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. 'స్కూల్ ఇన్నొవేషన్ ఛాలెంజ్' పేరుతో ప్రతి పాఠశాలలో విద్యార్థుల్లో ఇన్నొవేటివ్ ఆలోచనలు రేకెత్తించారు. యాభై మంది ఇన్నొవేటర్లు చేసిన ఆవిష్కరణలను మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. ప్రభుత్వ నోడల్ ఏజెన్సీగా ఇప్పటివరకు రూ.4 కోట్ల విలువైన ప్రోత్సాహకాలను ఇన్నొవేటర్లకు అందించారు.

**ఇలా పంపొచ్చు..** గ్రామంలో ఎవరికైనా ఒక సమస్యను పరిష్కరించే ఇన్నొవేటివ్ ఐడియా వస్తే దాన్ని పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లాస్థాయిలో డీఎస్‌వో, డీఈవో, కలెక్టర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్‌లకు చెప్పొచ్చు. లేదంటే 9100678543 నెంబర్‌కి ఫోన్‌గానీ, వాట్సాప్ గానీ చేయొచ్చు. tsic@telangana.gov.in ఐడీకి మెయిల్ చేయొచ్చు. ఎవరైనా, ఎక్కడివారైనా టీ-ఇన్నొవేషన్ మహోత్సవంలో పాల్గొనవచ్చు.

## రామ్మా చిలుకమ్మా..





చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. అంతేకాదు, చిటారుకొమ్మన గుసగుసలాడే గువ్వల జంటలు, చిగురుటాకుల మీద సందడి చేసే చిట్టిపిట్టలు.. ఇప్పుడు సొమ్ముల్లో అమరిపోతున్నాయి. 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' రామచిలుకంత రమ్యంగా అగుపిస్తున్నాయి. చిలుక జోస్యం.. రేపటిని తెలిపే ఓ నమ్మిక. చిలుక కొరికిన జాంపండు.. ఇష్టమైన వారికి తియ్యని కానుక. ఇక, చిలుకమ్మ నగలు కలికి చిలుకల కొలికికి అందమైన జోడీ. అతివ ముస్తాబులో ఇన్నాళ్లూ అగ్రతాంబూలం అందుకున్న నెమలి సొగసుల్ని తోసిరాజని, చిలుకలూ, గువ్వలూ ఆమె కంఠసీమలో కువకువలాడు తున్నాయి. నాజూకు వేళ్లమీద నాట్యమాడుతున్నాయి. కర్ణాభరణాలుగా కనువిందు చేస్తున్నాయి. రంగురంగుల పక్షిరాజ్యానికి ఇప్పుడామె రారాణి. పంచవన్నెల చిలుకలన్నీ ఆమె చెలికత్తెలు. వాటి చిన్నెలన్నీ చిత్రికబట్టి ఆమెను అలంకరించే పనిలో డిజైనర్లు మునిగిపోయారు.'ప్యారట్ జువెలరీ', 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' పేరిట వస్తున్న ఆభరణాలన్నీ అలా ఆమె కోసం ఆవిష్కరించినవే. ఈ తరహా నగల్లో నెక్లెస్‌లు, గొలుసులు మొదలు చెవిదుద్దులు, లాకెట్లు, ఉంగరాలు, బ్రూచ్‌లు.. ఇలా ఎన్నో రకాలు ఉంటున్నాయి. బంగారంతో చేసినవీ, వజ్రాలు పొదిగిన వాటితో పాటు రంగురంగుల ఎనామిల్‌తో రూపొందించిన ఫ్యాన్సీ నగలూ, స్వరోవ్‌స్కీలాంటి విల ౹వైన రాళ్లతో చేసిన ముచ్చటైన సొమ్ములూ తయారవుతున్నాయి. నల్లపూసల్లోనూ విహంగాల సోకు విందుచేస్తున్నది. మొత్తానికి చిటారు కొమ్మన చిలుకమ్మా అమ్మాయి నగలో కులుకమ్మా అన్న చందంగా అందాల నగలు ముస్తాబవుతున్నాయి.



## సాహసమే ఆమె పంథా..

%మహిళలు సైన్యంలో తమను తాము నిరూపించుకునే అవకాశాలను దాదాపు పదేళ్ల న్యాయపోరాటం తర్వాత దక్కించుకున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు మహిళలకు పర్మినెంట్ కమిషన్ పొందే అవకాశం కల్పించాలని చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. మహిళా అధికారులకు అనుకూలంగా ఈ తీర్పు రావడం వెనుక ఒక ప్రతిభావంతురాలి కృషి ఉంది. ఆమే ఐశ్వర్యా భాటి. న్యాయవిద్యలో బంగారు పతక గ్రహీత కూడా.. న్యాయస్థానంలో మరో లాయర్ మీనాక్షి లేఖితో కలిసి ఆమె ఈ కేసును వాదించారు. తాజాగా వచ్చిన తీర్పుతో మహిళలు ఆయా విభాగాల్లో కమాండ్ హోదా పొందేందుకు పోటీపడే అవకాశం కూడా లభించింది. దాదాపు 2003 నుంచి మొదలైన ఈ న్యాయపోరాటంలో మహిళలు ఎక్కడా తగ్గలేదు. ఫలితంగా వారు సైన్యంలో శాశ్వత ఉద్యోగాలు పొందేందుకు అవకాశం లభించింది. ఒకప్పుడు షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా 14 సంవత్సరాలు ఉద్యోగం చేసి సైన్యం నుంచి బయటకు వచ్చాక మరో ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ తాజాగా వచ్చిన తీరు అమలైతే పర్మినెంట్ కమిషన్ మానసికంగా, శారీరకంగా సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకుని శాశ్వత ఉద్యోగం పొందవచ్చు. మహిళా అధికారుల తరఫున ఆమె వాదనలో దిట్ట..సంప్రదాయ రాజ్‌పుత్ కుటుంబానికి చెందిన ఐశ్వర్యకు వివాహం తర్వాత కూడా అత్తింటి నుంచి ప్రోత్సాహం లభించింది. దీంతో ఆమె ఇద్దరు పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూనే ప్రాక్టీస్ కొనసాగిస్తోంది. ఇరవై సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ఆమె 'ఆధార్ చట్టబద్ధత', వాయుసేనలో మహిళలకు సమానహక్కులు వంటి ప్రతిష్టాత్మక కేసులను వాదించింది. లక్ష్యశుద్ధి ఉంటేనే.. గమ్యాన్ని చేరుకోగలం.. ఎగరడానికి రెక్కలు ఒక్కటే సరిపోవు.. తగిన సాహసం కూడా ఉండాలి.. అని ప్రముఖ న్యాయవాది ఐశ్వర్యా భాటి సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చెప్పిన మాటలు. ఆమె పేరు సుప్రీం కోర్టులో తరచూ మార్మోగిపోతుంటుంది.



న్యాయవాద వృత్తిలో మహిళలు పెద్దగా రాణించలేరని ఎవరైనా అనుకుంటే గనుక ఈమె వాదించేటప్పుడు చూస్తే ఆ అపోహలు పటాపంచలైపోతాయి.

భాటి మాటల్లోనే ఆత్మవిశ్వాసం తొణికసలాడుతుంది. నిర్మాణాత్మకంగా ఆమె వాదనలకు ఎవరైనా ఫిదా అయిపోతారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో కులభూషణ్ జాదవ్ కేసు వాదించే ప్యానల్‌లో కూడా భాటి సభ్యురాలు. సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టంపై అభ్యంతరం చెబుతూ దాఖలైన కేసులోనూ దళాల తరపున ఆమే వాదించారు. తాజాగా మహిళా ఎస్ఎస్‌సీ అధికారులకు పర్మినెంట్ కమిషన్ ఇవ్వాలంటే ఢిల్లీ హైకోర్టు 2010లో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌పై మహిళా అధికారులకు అనుకూలంగా వాదించారు. ఈ కేసులో మహిళా అధికారులకు అనుకూలంగా సుప్రీం తీర్పు వెలువరించింది. దీంతో సైనిక దళాల్లో నిర్దేశించిన విభాగాల్లో 'కమాండ్ హోదా' పోస్టుల్లో నియామకానికి వీలు కల్పించడం వల్ల పురుష అధికారుల తరహాలో మహిళా అధికారులూ కంపెనీ, బెటాలియన్ వంటి విభాగాలకు నాయకత్వం వహించడానికి వీలవుతుంది.

ఐశ్వర్య చిన్న వయస్సుల్లోనే మంచి పేరు తెచ్చుకున్నారు. జోథ్‌పూర్‌లో ఓ న్యాయవాదుల కుటుంబంలో జన్మించింది ఐశ్వర్య. తండ్రి సుప్రీంకోర్టులో న్యాయవాది. ఆమె సోదరుడు పుష్పేందర్ సింగ్ రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. దీంతో ఐశ్వర్య కూడా న్యాయవిద్య వైపే మళ్లారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ లా సెంటర్ నిర్వహించిన 'ఆల్ ఇండియా మూట్ కోర్ట్' పోటీలో 'బెస్ట్ స్టూడెంట్ అడ్వకేట్'గా నిలిచింది ఐశ్వర్య. జై నారాని వ్యాస్ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యలో బంగారు పతకం సాధించింది. 1999లో ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించింది. గతేడాది మార్చిలో సుప్రీంకోర్టు ఈమెను సీనియర్ అడ్వకేట్‌గా ప్రమోట్ చేసింది. రాజస్థాన్ నుంచి ఈ ఘనత సాధించిన తొలి మహిళ ఈమే కావడం విశేషం. అప్పటికే 2017 నుంచి ఉత్తరప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా రెండు పర్యాయాలు పనిచేసింది. 'న్యాయవాద వృత్తిలో విజయాన్ని ఎప్పుడూ డబ్బుతో కొలవకూడదు. ప్రజల జీవితాల్లో వారు తెచ్చిన మార్పుతో కొలవాలి' అని చెబుతోంది ఐశ్వర్య.

## పోలీస్ టైలర్స్!




రండి.. వచ్చి చూడండి. చూసి నేర్చుకోండి. కత్తిరించడం కష్టం కాదు. నేర్చుకుంటే రానిది లేదు. కుట్టు మెషీన్ మీద కాలు పెట్టండి. మీ కాళ్ల మీద మీరు నిలబడండి. పైసలు సంపాదించండి. పదింతలు సంతోషంగా జీవించండి.. అంటూ పేదింటి ఆడబిడ్డల్ని ఆహ్వానిస్తున్నారు రాచకొండ పోలీసులు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కుట్టుపని నేర్పుతున్నారు. చదువు లేదు. పని నైపుణ్యం తెలియదు. ఇంట్లో ప్రోత్సాహం అంతంతమాత్రమే. స్థానికంగా అవకాశాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు గోడల మధ్య బతుకీడ్చే మహిళల జీవితాల్ని అధ్యయనం చేయడానికి రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌కే) సభ్యులు పహాడీషరీఫ్, బాలాపూర్‌లో ఇల్లిల్లూ తిరిగారు. సర్వే చేశారు. సలీమా (షీ టీమ్స్ డీసీపీ), లతా రామసుబ్రహ్మణ్యం (ఇన్ఫోసిస్), పోలీసు అధికారులు నిఖత్, సావిత్రి, వలంటీర్లు జయప్రకాశ్ రాజు, నందిత, కమల్, అమిత్ మరికొందరు ఆ గణాంకాలను విశ్లేషించారు. ఫలితాలు హృదయాలను కదిలించేలా ఉన్నాయి. దాదాపు 1200 కుటుంబాల్లో దారిద్ర్యం తాండవిస్తున్నది. ఏ ఇంటికి వెళ్లినా నలుగురు, అయిదుగురు పిల్లలు. సంపాదించేది మాత్రం ఒక్కరే. చిన్న గదిలో గంపెడు కుటుంబం. ఆ పేదింటిలో మగ్గే తల్లులకు ఉపాధి చూపిస్తామని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భరోసా ఇచ్చింది.

**సంకల్పానికి పరీక్ష**

ఒక అడుగు ముందుకుపడింది. మరో అడుగు ముందుకేస్తే వాళ్ల జీవితాలూ వేగంగా మారిపోతాయని (అప్పటి) రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ భావించారు. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించారు. అమలు బాధ్యత సలీమా (డీసీపీ, షీటీమ్స్), కరుణాకర్ రెడ్డి (షీ టీమ్స్, ఎస్ఐ)కి అప్పగించారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రేకుల షెడ్డు వెలిసింది. అందులో పది కుట్టు మెషీన్లు, కుర్చీలు, లైట్లు, ఫ్యాన్లతో 'ఉమెన్ ఎంపవరింగ్ రూరల్ యాస్పిరెంట్స్ (షీఎరా)' కుట్టుపని శిక్షణ కేంద్రం సిద్ధమైంది. 4 అక్టోబరు 2022న శిక్షణ మొదలైంది. కుట్టుపని నేర్చుకునేందుకు 36 మంది వచ్చారు. కానీ ఎవరు బోధిస్తారు? శిక్షణ కోసం ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. 'నాలుగు రోజుల్లోనే ఒక రకం దుస్తులు కుట్టడం నేర్పిస్తాం' అని చెబుతారు ఇన్‌స్ట్రక్టర్ అమీనా బేగం. 'మొదటి రెండు రోజులు మార్కింగ్ నేర్పిస్తాం. తర్వాత కత్తిరించడం ప్రాక్టీస్ చేయిస్తాం. ఇక కుట్టడం అనేది మెషీన్ తొక్కినంత సులభం! చక్రం ఎంత స్పీడ్‌గా తిరిగితే డ్రెస్ అంత తొందరగా రెడీ అయిపోతుంది! ఆ తర్వాత మరో డ్రెస్ కోసం మార్కింగ్ నేర్పిస్తాం. ఇలా కుర్తా, పైజమా, పటియాలా, అంబ్రెల్లా టాప్, జాకెట్లు, పరికిణీలు, గౌన్లు, ఫ్రాక్‌లు కుట్టడం అలవాటు చేస్తాం. చివర్లో డీఆర్‌డీఏ అధికారులు టైలరింగ్ టెస్ట్ పెట్టారు. అందరూ పాసయ్యారు!' అని మొదటి బ్యాచ్ ముచ్చట్లు చెప్పారు అమీనా బేగం. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్‌తోపాటు ప్రభుత్వమే ఉచితంగా కుట్టు మెషీన్లు ఇచ్చింది! వాళ్లంతా ఇప్పుడు ఇంటి దగ్గరే నాలుగు రూపాయలు వెనకేసుకుంటున్నారు.

**చిన్న కుటుంబం..**

కుట్టుపని శిక్షణ కోసం వచ్చే యువతుల కుటుంబాల్లో.. ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, పెయింటర్లుగా పనిచేస్తున్నవారే ఎక్కువ. కొంతమంది వీధి వ్యాపారులూ ఉన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 16 మందిలో అఫ్రీన్ బేగం ఒకరు. ఆమె పహాడీ షరీఫ్‌లో ఉంటున్నది. పదో తరగతి పాసైంది. పెళ్లి తర్వాత చదువు ఆగిపోయింది. భర్త సంపాదన కుటుంబ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులకే సరిపోతుంది. ఇరుకిరుకు గదిలో ఉంటున్నారు. ఇంటి దగ్గరే టైలరింగ్ పని చేసుకోవడానికి వాళ్లాయన ఒప్పుకొన్నాడు. క్లాసులకూ పంపిస్తున్నాడు. ఇప్పుడామె సంతోషానికి హద్దుల్లేవ్! 'మా బంధువుల్లో ఆడవాళ్లెవరూ సంపాదనా పరులు కాదు. నాతోనే మొదలు. నేను కూడా సంపాదిస్తాను కాబట్టి పిల్లల్ని బాగా చదివించు కుంటా. మంచి ఇల్లు కట్టుకుంటా. నన్ను చూసి మా ఆడబిడ్డ కూడా నేర్చుకోవాలనుకుంటున్నది.

వచ్చే బ్యాచ్‌లో చేరతానని చెప్పింది. మా పిల్లకు టైలర్ పని వచ్చని మా అమ్మ అందరితో సంతోషంగా చెప్పుకొంటున్నది. రేపు నా పిల్లలు కూడా అంతే సంతోషంగా ఉంటారు' అంటూ అఫ్రీన్ బేగం మురిసిపోతున్నది! ఆడవాళ్లూ పని చేస్తే వేడినీళ్లకు చన్నీళ్లు తోడైనట్టు పేదింటి కష్టాలు తీరిపోతాయని మగవాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. కారు చీకట్లలో కాంతి రేఖలాంటి 'షీ ఎరా' ప్రభావం మొదలైంది! వేయి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతో మొదలవుతుందన్నట్టు.. నస్రీన్ బేగం గడప దాటి కుట్టు మెషీన్ మీద కాలుపెట్టింది. 'కుట్టు పని నేర్చుకున్న తర్వాత.. మళ్లీ కాలేజీకి వెళ్తాను. బాగా చదువుకుని డాక్టర్ అవుతా' అంటున్నది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ జీవితంలో ఎదగాలనిపించిందట. పది పాస్ అయింది. ఆమె అన్నయ్య ఈ మధ్యే దుబాయ్ నుంచి వచ్చాడు. తన సాయంతో కాలేజీకి వెళ్లి చదువుకుంటానని నస్రీన్ చెప్పింది. తొలి బ్యాచ్ కొన్ని జీవితాలను మార్చింది, రెండో బ్యాచ్ కూడా అనేక జీవితాల్లో వెలుగులు నింపింది. ఇక మూడో బ్యాచ్ వంతు. కుట్టుపని, పట్టుదల.. రెండూ ఉంటే ఇక తిరుగేముంది. ఆర్థిక విజయం దిశగా తొలి అడుగే.